శ్రీరస్తు.

శ్రీకృష్ణార్జున సంవాదంబ

భగవద్గీతాయోగశాస్త్రము.

పద్యకావ్యము.

ఇది

మ-రా-రా- శ్రీ, బ్రహ్మశ్రీ,

మన్నవ - బుచ్చయ్యా పంతులు గారిచేత

సరిచూడఁబడి ముద్రింపించి ప్రచురింపఁబడెను.

First Edition 500 Copies

PRINTED AT

SREE RA AH RAM MOHON ROY PRESS,

No. 48, Vellalar Street, Porasapakam, Madras.

May 1891.

ప్రతి ౧-కి-అ౮ లు.

శ్రీరస్తు.

శ్రీకృష్ణార్జునసంవాదంబను

భగవద్గీతాయోగశాస్త్రము.

క॥ శ్రీకర యనసూయాత్మక । లోకాధిప వాసుదేవ లోకస్తుత్యా । నాకేశార్చిత శ్రుతిచయ । పాకారప్రసిద్ధకాయ సాత్యవతేయా ॥ వ॥ ధృతరాష్ట్రమహారాజువాక్యము ॥ సీ॥ సంజయ వినవయ్య సకలసౌఖ్యములచే భూమికినాభిమైపుణ్యమొంది। విలసిల్లుచున్న యావిపులకురుక్షేత్ర మునను మదీయులునవఘులైన। పాండవేయులుఁగూడి బద్ధవిద్వేషులై సమరంబునకు వారు సమతనొంది। యెద్దిచేసిరి యుద్ధమెట్లొట్లు మఱిచెల్లెనుత్సాహము న వార్థియుచుబలంబు। లెట్లువర్తిల్లె వానిని నేర్పటించి। తెలియఁబలుకుము నాతోడధీవరేణ్య। వినఁగవేడుకయయ్యె సవిస్తరముగఁ। బ్రవిమలంబగు బుద్ధిచేఁబ్రబలమొంది ॥ వ ॥ అనినవినిసంజయుండిట్లనియె॥గీ॥ పాండవేయుల నిమ్ములఁబాఱఁజూచి। నీకుమారాగ్రజుఁడు రాజనీరజాప్తుఁ। డడరియాచార్యుఁగనుఁగొని యధిగమించి। పలికెనొకమాట యతనితో భక్తిమీఱ॥ గీ ॥ చూడుమాచార్య వర్యయోశుద్ధహృదయ। పాండవేయులమహనీయభద్రసేన। ద్రుపదసుతుఁడైన నీశిష్యుదోర్బలంబు। చేతశ్రేష్ఠతవర్తిల్లి చెలఁగుదాని ॥ గీ ॥ పాండవేయుల సేనలోభద్రకీర్తు। లనికిభీమార్జునులసములైనవారు ।. విరటుఁడును సాత్యకియు మహావిఖ్య

లయశులు । ద్రుపదుఁడును యుధామన్యుఁడు నృపవరేణ్యు ॥
వ॥ మఱియుధృష్టకేతుఁడును, చేకితానుండును, వీర్యవంతుండగు
కాశిరాజును, పురజిత్తుండును, కుంతిభోజుండును, నరపుంగవుం
డగు శైబ్యుండును ॥ గీ ॥ ఉరుబలుండగుయుయుధానుఁడుర్వినా
థుఁ। డుత్తమౌజుండు క్షాత్రకర్మోత్తముండు । ద్రౌపదీనందనులు
సుభద్రాసుతుండు । విపులయశులు మహారథవీరులనఘ॥ గీ॥ నా
మహాసేనయందలినాయకులను । నీవుగనుఁగొనుదువు గాదె నిర్మ
లాత్మ । లైనవారల సంజ్ఞలునన్వయించి। చెప్పెదనువినుసుజ్ఞాన
సిద్ధచరిత॥ గీ ॥ నీవుభీష్ముఁడుఁగర్ణుండునిపుణులనఘ। కృపుఁడుసమి
తిం జయుండును విపులమతులు । నీదుసుతుఁడువికర్ణుండు నీతియు
తులు । సౌమదత్తిమహాయుద్ధశాలివినుము॥ గీ॥ వీరుగాకయనే
కులువిపులయశులు । నాకుఁగా త్యక్తజీవితుల్ నయవిధిజ్ఞ । స
ర్వశస్త్రాస్త్రవేదులుశౌర్యయుతులు । యుద్ధరంగ విశారదులిద్ధ
మతులు॥ గీ॥ అపరిమితమైన నా సేన నధికుఁడైన। భీష్ముచేఁబా
లితంబయి పెంపుదనరుఁ । బరిమితంబైనవారలభద్రసేన । భీము
చేరక్షితంబయిపేరువడయు॥ గీ॥ వీరలందునుమీరలువిపులబలులు
మనమురణభూమివిడువకమసలుచుండి। భీష్మరక్షించుటయునాకుఁ
బ్రీతిదాన । సర్వసేనలనాతఁడు సమతఁబ్రోచు॥ గీ॥ అంతహ
ర్షంబువారలకంకురింపఁ । బంబిభీష్ముండు సింహనాదంబుచేసి।
చిందమద్భుతరావంబు చెలఁగనూఁదెఁ । బోరుసూచనసేయుచుఁ
బొలుపుమీఱ॥ వ॥ మఱియుభీష్మశంఖరావంబుతోడభేరుల, పణ
వంబుల, ఆనకంబుల, గోముఖంబుల, మహారావంబులుచెలంగి స
మరఘోషంబుతుములంబయ్యె॥ గీ॥ అంతశ్వేతాశ్వములచేత నల
రుచుండు । రథముపైఁగృష్ణపార్థులు ప్రథితయశులు । దివ్యకాం

ప్రథమాధ్యాయము.

షులచేతనుద్దీప్తులగుచు। శంఖములనూఁదిరత్యంత సంభ్రమమున ॥
గీ॥ పాంచజన్యంబు దేవకీపట్టియూదె। దేవదత్తంబునర్జున దేవుఁ
డూదెఁ। బౌండ్రమనియెడి మహాభీయభద్రశంఖ। మనఘువరభీముఁ
డుద్భుతమలరనూదె॥ వ। మఱియునవంతవిజయంబను దాని ధర్మ
పుత్రుండును, నకులసహదేవులు సుఘోషమణిపుష్పకంబులను
రావంబు చెలంగించిరి. తదనంతరంబ కాశీరాజును శిఖండియు
ధృష్టద్యుమ్నుండును సాత్యకియును శంఖంబులు పూరించిరంత ॥
గీ॥ ద్రుపదుండును ద్రౌపదేయులున్నృపవరేణ్య। హరికిమేనల్లుఁ
డైన యాయనుపముండు। భద్రశంఖంబులూదిరిబంధురముగ।
వేఱువేఱపరాక్రమ విపులులగుచు॥ గీ॥ అంతనారావమద్భుతంబ
గుటంజేసి। ధార్తరాష్ట్రులగుండెలు తల్లడిల్లె। భూమియాకా
శతలమును ఘోరుకలంగి। చెలఁగిపరమేష్ఠి చెవులకుఁజిందరొదవె॥
వ॥ అట్టియెడనర్జునుండు॥ గీ॥ అచ్యుతునితోడనొకవాక్యమొనరఁ
బలికె। నిలుపుమోదేవ యిచ్చోటనిమిషమాత్ర। ముభయసేనల
నడుమ నీయుత్తమరంపు। స్యందనంబాత్మసైనికానందనంబు ॥
గీ॥ వారలందఱ నేఁజూడవలయువాఁడ। యుద్ధసన్నద్ధులైనట్టియు
ద్ధతబలుల। నాలమెవ్వరితోడఁజేయంగవలెనొ। యిమ్మహారణ
భూమిలోనిద్ధచరిత॥ గీ॥ ధార్తరాష్ట్రులబుద్ధిచేఁదగిలిమిగుల। న
తనిసంప్రీతికై వచ్చునట్టివారి। యుద్ధసన్నద్ధులైనట్టియోధవరులఁ।
జూచెదను నన్నుఁదోడరెదుశూరతతుల॥ వ॥ ఇట్లుకృష్ణార్జునుల
సంవాదంబుచెల్లెనని ధృతరాష్ట్రుతో సంజయుండు మఱియునిట్ల
నియె ॥ గీ॥ అనఘుఁడర్జునువచనంబులాదరించి। వాసుదేవుండు
పాండవవత్సలాత్ముఁ। డుభయసేనలనడుమఁదానొప్పమీఱ। నిలిపి
రథరాజమపుడు దానిట్టులనియె॥ గీ॥ భీష్మకుంభజముఖ్యులఁబెంపు

మీఱ । సర్వరాజన్యవర్యులసమరవిదులఁ। గౌరవులసైనికులనెల్లఁ గలయఁజూడు। పార్థ రిపురాజ సంహర్త పాపహర్త॥వ॥ అనినఁ బార్థుండు కౌరవబలంబులం గలుగు తండ్రులఁ దాతల నాచార్యుల మేనమామలఁ దోఁబుట్టువులఁ బుత్రుల సఖులను గాంచె నంత ॥ గీ॥ మామలను సుహృజ్జనముల మఱియు మించి। యుభయసేనలలోపల నుండునట్టి। సర్వబంధుజనంబుల సకలసేన । నప్పుడంతంతఁ జూచెనయర్జునుండు ॥వ॥ ఇట్లు చూచి॥గీ॥ కృపమనంబున జనియింపఁ గృష్ణుతోడ । దుఃఖమున్నబలేఁ మాటలు తొట్రుపడఁగ । యోధజనముల నావారినోనరఁ గంటిఁ । గానఁ జిత్తంబు సంతాపకలితమయ్యె॥ గీ॥ అంగనిచయంబు డస్సెనో యప్రమేయ । ముఖము వాడెను జ్ఞానంబు మోసమయ్యె । దేహమునఁ గంప మొదవెను దేవదేవ। పులకతతులంకురించెను బూర్ణముగను॥ గీ ॥ చేతిగాండీవమును జాలఁ జెదరఁ జొచ్చె। దేహమునఁ దాపమును జాలఁ దేజరిల్లె। నిలువనోప నురథముపై నిర్వహించి। భ్రాంతిఁ జెందెను మాటలు భ్రమసెమనము॥ గీ॥ ఘననిమిత్తచయంబులు గానఁబడియె । ఁజెనుక విపరీతములు గాఁగఁ జెంపుదప్పి । కావునను లాభమేమియుఁ గానఁబడదు । సమరముఖమున బాంధవసంహృతమున॥ గీ॥ కౌరవొల్లను విజయంబు కోరికలర। రాజ్యకాంక్షను బాసితి రాగమెడలె। రాజ్యమొల్లను మిక్కిలి రమ్యమైన । భాగ్యమొల్లను బ్రతుకువైభవములొల్ల॥గీ॥ ఏమహాత్ములకొఱకునై యీరణంబుఁ జేసి రాష్ట్రంబుఁ గూర్పఁగఁ జెలఁగినాఁడ । వారలే ప్రాణధనములవాంఛలుడిగి । యుద్ధసన్నద్ధులై ప్రోలనున్నవారు॥ వ॥ వారెవ్వరంటేని, ఆచార్యులును, పితృజనంబులును, పుత్రవర్గంబులును, పితామహులును, మాతుల సమూహంబులును, పౌత్రులును, నితరులగు సం

బంధులును॥ గీ॥ వీరుమమ్ములఁజంపెదు విమతులైరి। వీరిఁజంపంగఁ ద్రైలోక్య విభవమొప్పె। నేని నేనొల్ల నీరాజ్యమేలు టెంత। వేదు రైనను నాచేత వెలయఁగాదు॥ గీ॥ ధార్తరాష్ట్రులఁజంపుటతగి నదైన। దీననాకును సంప్రీతి తెలియలేదు। దీనివల్లను బాపంబు గాదె వారు। ధర్మవిద్వేషులై యాతతాయులైన॥ గీ॥ కులమునాశ ముఁబొందించుకుతలభరము। బంధుజనములఁజంపెదు పాతకం బు। లోభనిహత చేతస్కులైరి లోలుఁడైన। హీనమతి కౌరవేశ్వ రుఁడెఱుఁగఁడేని॥ గీ॥ కులజబాంధవ హననంబు ఘోరమనుచు। నెఱుఁగవలవదె మనకైననసిద్ధచరిత। యెఱిఁగియెఱిఁగియు దీని నేనె ట్లొనర్తు। ఁబాపవర్తనమర్హంబె ప్రాజ్ఞులకును॥ గీ॥ శాశ్వతంబ గు కులధర్మసంచయంబు। చెడుఁగులక్షయ మొనరింపశేషతల్ప। ధర్మమెడలినయప్పు డధర్మమొదవి। కులమునాశంబు నొందించుఁగు వలయాక్ష॥ గీ॥ వినుమధర్మంబులే కడువి స్తరిల్ల। ధర్మవర్తులనడక లుతప్పఁజేయు। ధర్మవర్తుల నడకలుతప్పినపుడె। వర్ణసాంకర్య మొదవును వరుసతోడ॥ గీ॥ వర్ణసాంకర్యకారులు వనజనాభ। వంశహంతలు కల్మషవర్తనముల। వారిపెద్దలు నరకనివాసులగు దు। రోలిఁబిండోదక క్రియాలోపమునను॥ గీ॥ వర్ణసాంకర్యమొ నరించు వర్తనములఁ। బాతకంబులచేత నోపద్మనాభ। శాశ్వత స్థితులే ప్రొద్దుఁజెందకుండ। జాతికులధర్మచయములు జాఱిపో వు॥ గీ॥ జాతికులధర్మములుమున్ను సమయనరులు। నరుగుదురు నరకంబున కనుచునిటుల। ననఁగ నేవిందుమున్నార్యజనముచేతఁ। గృష్ణవిజ్ఞానమహిత నివృత్తతృష్ణ॥ గీ॥ ఇది మహాపాతకంబనిమది నెఱింగి। యెట్లుగావింతునీకృత్య మేలసౌఖ్య। మనఘరాజ్యమ హాలోభమనుసరించి। బంధుజనములఁ బొలియింపఁబాడియగు

నె॥గీ॥ ధార్తరాష్ట్రులు రణమునధూర్తులైన। శస్త్రధారులలో శస్త్రసమితిఁబాసి। యుండుటే నాకు సేమంబు నొదవఁజేయుఁ। జేరి వారేమిచేసినఁజేయనిమ్ము॥ వ॥ అనిమఱియు ధృతరాష్ట్రునితో సంజయుం డిట్లనియె॥ గీ॥ పార్థుఁడిబ్బంగిహరితోడఁబలికిఁబలికి। శరముచాపంబు రథముపైజాఱవిడిచి। దుఃఖసంతప్తచిత్తుఁడై దుర్బలతను। స్యందనోపాంతముననుండెజడునిభంగి॥

గద్య.

ఇది, శ్రీసకలసుకవిజన సేవాపరాయణ,శ్రీమద్వ్యాసదేవద్వాదశాక్షరీ మంత్రరాజ సిద్ధయోగ విద్యావిశారద, శ్రీనారదాదిగురుపరంపరావాప్త శ్రీవిష్ణుస్వామిసాంప్రదాయక ప్రతిష్ఠాపనాచార్యగురుకులతిలక యోగీంద్రచూడామణి, శ్రీనృసింహదేవ గురువరేణ్యా శ్రీపాదపద్మారాధక, వేముగంటిపురనివాస,ఆపస్తంబసూత్ర, హరితసగోత్ర, గాయమాంబా గర్భసంజాత, నాగోజీపండితపుత్ర, దత్తోజీపండిత ప్రణీతంబైన శ్రీకృష్ణార్జున సంవాదంబను భగవద్గీతాశాస్త్రంబునందర్జున విషాదయోగంబనునది ప్రథమాధ్యాయము.

శ్రీరస్తు.

ద్వితీయాధ్యాయము.

వ॥ అనిమఱియు ధృతరాష్ట్రునకు సంజయుండిట్లనియె॥ ఇట్లుగావున సత్కృపయనుగమింప। నేత్రముల నశ్రుధారలు వెల్లఁ। జివుకుచుండెడునర్జునుఁజేరవచ్చి। పలికెనొకమాట దేవకిపట్టియపుడు॥ గీ॥ కశ్మలంబైన యీ దుఃఖకల్మషంబు। విషమసిద్ధమనార్యంబువిగతకీర్తి। స్వర్గదూరంబు నిన్నెట్లు సంశ్రయిం

చేఁ। పార్థసగధీరసంగర భయవిదూర॥గీ॥ పిఱికితనమింతనీమేనఁ బెనఁగనీకు। తగదునీశౌర్యమునకిది ధైర్యశీల। హృదయదౌర్బల్యమొదవించుహీనవృత్తి। విడచియుద్ధమ్మునకు లెమ్మువిమలచరిత॥ వ॥ అనినవినియర్జునుండిట్లనియె॥ గీ॥ భీష్ముఁడును ద్రోణుఁడును జాలఁబెద్దలనఘ। బాణజాలంబులను వీరిభండనమునఁ। బొదువఁగా నాకనుచితమే పుణ్యచరిత। పూజనీయులఁగేవలభూరియశుల॥ సీ॥ తగునయ్యవీరలఁదలఁకక తెగటార్చి యర్థకామమ్ములననుభవింప। వీరుమహాత్ములు విశ్రుతకీర్తులు బ్రహ్మవిద్యాతత్త్వపారగులును। మహనీయతేజులమడియించి వీరల రక్తసిక్తంబైన రాజ్యసుఖము। కుడుచుట యిదిమహా క్రూరకర్మముఁ గంటెఁదక్కువె క్షత్రియధర్మ మెడలి। లోకములనెల్ల నావారు లోనుగాను। భిక్షమెత్తిభుజించుట ప్రీతినాకు। దీనికంటెను శ్రేయంబు దేవతార్థ్య। కలుగనేరదు చూడిఁ కెఁగమలనాభ॥ సీ॥ కాదనవీరలు ఘనులొక్కొ నాకంటె వీరికంటెను నేను విదితబలినొ। వీరలగెల్తునో వీరలేనన్నునుగెలిచెడి వారలో కేవలముఁగ। వీరలు నాచేత వెలయంగఁజత్తురో వీరిచేఁజత్తునో విధినియుక్తి। నీయుద్ధములలోన నెయ్యది శ్రేష్ఠమో హితమెయ్యదియొనాకు నెఱుఁగఁబడదు। చంపరానట్టి ధృతరాష్ట్రజనవరేణ్య। పుత్రవర్గంబునాచెంతఁబోరిలోన। యుద్ధసన్నద్ధులై నిల్చియున్నవారు। బంధుజనులకుఁగాని సంపదలుగలవె॥ గీ॥ కృపణతను దోషముల బుద్ధిఁగెలుకొలుప। ధర్మమార్గంబు తెలియదేతత్త్వములను। శిష్యుఁడనునాకుఁదెలుపవేసిద్ధముగను। నడుగుచున్నాఁడనిన్నునే నంబుజాక్ష॥ వ॥ వినుము దేవదేవోత్తమా! ప్రధానపురుషా! రుక్మిణీవల్లభా! యిప్పుడు సంప్రాప్తంబైన మదీయశోకంబును దీనిచేతనైనయింద్రి

యదోషంబును మాన్పుకొనఁజికిత్స గాననేరను. నిష్కంటకంబునుసకలసౌఖ్యోత్కర్షంబునునైన రాజ్యసుఖావాప్తియునత్యంత సుఖకరంబగు దేవతాధిపత్యంబును గల్గిననైన నీదుఃఖ నివృత్తికాదనిపలికెనని నరనారాయణుల సంవాదంబు సంజయుండు ధృతరాష్ట్రునితోడంజెప్పి మఱియునిట్లనియె॥ గీ॥ ఇట్లు హరితోడనర్జునుండెలమిఁబలికె। దేవదేవేశ శ్రీకృష్ణ దివ్యపురుష। యుద్ధమొల్లనుదీనికై యుత్సహింప। ననినిరుత్తరుండైయుండెననికిఁబాసి॥ గీ॥ అతనిఁజూచిమురాంతకుండచ్యుతుండు। పలికెఁజిఱునవ్వు మోమునఁజెలువుమీఱ। నుభయసేనలలోపలనూరకున్న। యర్జునునిపై గిరాజన్యభర్జనుననిని॥ వ॥ శ్రీభగవంతుండగు కృష్ణుండిట్లనియె॥ గీ॥ దుఃఖపడరానిపనికేల దుఃఖపడెదు। ప్రజ్ఞలెన్నైనఁబలికెదు ప్రాజ్ఞుఁబోలి। పోలిసిపోయెడు నట్టియుఁబోలియునట్టి। బాంధవులఁగూర్చిపండితుల్ భ్రాంతిపడరు॥ గీ॥ నాకుజన్మంబుమరణంబు నరుఁడలేదు। నీకురాజన్య వరులకు నెఱయలేదు। ఇందులకుఁగాను మదిఁజింతఁబొందనేల। చలనమొందుచు మదిలోనఁగలఁగనేల॥ గీ॥ దేహికివరుసమానవ దేహమునకు। బాల్యయావనకౌమార ఫలితమెట్లొ। యట్టులగుమాఱు దేహంబులందఁజూచి। ధీరులగు వారు మోహంపుఁడెరువుచనరు॥ గీ॥ ఇంద్రియంబుల భోగంబులెన్నియేని। దలఁపశీతోష్ణ సుఖదుఃఖములనుజెఱుచు। నాగమాపాయులెయ్యవి యవియుఁదాల్చు। వానియందును మోక్షంబు వరుసతోడ॥ గీ॥ చెడనిదదియని యెఱుఁగుముచిత్తమునను। సర్వసాక్షిత్వమునకెద్దిసమ్మతంబొ। యనఘసుఖదుఃఖరహిత బ్రహ్మంబునకును। జేటులేశంబు నెయ్యది సేయలేదు॥ గీ॥ అంతవంతముల్ దేహమ్ములనఘచరిత। జీవులెప్పుడునిత్యులై చెలఁగువార। లిది

యుసిద్ధంబులనుకొను మిద్ధశౌర్య । మునను శస్త్రాస్త్రములు దాల్చి
యనికిలెమ్ము॥ వ॥ వినుము జీవుండొకనిచేతఁ జచ్చు ననుటయుఁ
దానొకనిఁ జంపు ననుటయు రెండును మిథ్యగా నెఱుంగుము ॥
సీ॥ ఆత్మయు నిత్యుఁడై యమరు నే వేళను జావఁడు దేహంబు చనెడి
వేళ । సర్వరూపంబుల జనియించు నొకవేళఁ బుట్టి తాఁ గ్రమ్మఱఁ బు
ట్టుచుండు । నిత్యుఁడై యాత్మ దా నిలిచియుండి యఖండ శాశ్వత
మూర్తినై జరగుచుండు । సుఖదుఃఖముల చేతఁ జొప్పడకుండును
కర్మంబులందును జడను పడఁడు । నాశరహితుఁడు నిత్యుఁడు నా
కుఁ జూడ । నజుఁడు నవ్యయుఁడును నైన యమలపురుషు । నెఱింగి
యీ జీవుఁ డెట్లొకో వేఁచి చంపఁ దలఁచుచుండెడి మనుజుఁడు తత్త్వ
మెడలి॥ ఉ॥ కోకలు జీర్ణమై చనఁగఁ గొబ్బున వానిఁ బరిత్యజించి దా।
శ్రీకర వస్త్రజాలములు చెల్వుగఁ దాల్చిన భంగి దేహిసు । శ్లోకుఁడు
జీర్ణ దేహముల శోభకు రోసిన జీవమూర్తియై । లోకవుఁ గోమ
లాంగములలోలఁ దాల్చును భద్రమూర్తియై॥ గీ॥ జీవుఁ డస్త్రం
బు చేతనచ్ఛేద్యుఁడనఘ । యగ్నిదేవుని చేఁ గాల్పనను వుపడఁడు । ఉద
కములు వీని నాన్పంగ నోపలేవు । వాయువులు శోషమొందింపవశ
ము గావు॥ ఉ॥ ఛేదము నెందుఁ జెందఁడును జేడ్పడి పావకునందుఁ
గాలఁడుఁ దా । ఖేదము నొందకుండు మఱి కేవలశోషము వాఁడు గాఁడు
స । మ్మోదియు సత్యవస్తువ నమోఘతర స్థితి సర్వగుండునై । యా
దియునైన యాతఁడును నై యచల స్థితినుండు నార్యుఁడై ॥ వ॥ మఱి
యునవ్యక్తుండును నచింత్యుండును నై దేహంబు బాల్యయౌవనవృ
ద్ధత్వంబులను వికారంబులం బొందు చందంబున వికారంబులం
బొందని వాఁడు జీవుండట్టి జీవుని శరీరంబున ప్రవర్తింపఁజేయుచే
తనలిబున కేకాని కర్మఫలానుభవంబునకుఁ గర్తగాఁడని యెఱింగితే

ని నీచేతఁజంపంబడు దేహంబులతోడఁజావఁడని శోకింపకుండుదు
వు॥ గీ॥పుట్టువాఁడును జీవుఁడేపొలియువాఁడు। జీవుఁడేయనిమది
లోనఁజేర్చితేని । చావుపుట్టువుగలిగిన జంతుతతికి। దుఃఖమొదవం
గ నీకేలతొట్రుపడఁగ॥ గీ॥ పుట్టినప్పుడె మృత్యువుపొందియుండుఁ।
జచ్చినప్పుడెజన్మంబు సంభవించు। దీనివాన్పంగ బ్రహ్మాదిదేవతల
కు। వశముగాకుండు దీనికైవగవనేల॥ వ॥ వినుముశరీరంబులు జ
న్మాదికారణ స్వరూపంబులు మరణకాలంబున వెండియుఁగారణ
స్వరూపంబులగుటంజేసి వానియందు దుఃఖంబుదలంపవలదు॥
గీ॥ ఆత్మఁగొందఱువీక్షింతురద్భుతముగఁ। బలుకుదురు కొందఱ
ద్భుతంబులరుచుండఁ। గొందఱద్భుతమందంగవిందురనఘ। యెవ్వ
రును నిశ్చయంబుగానెఱుఁగలేరు॥ గీ॥ జీవుఁడెప్పుడునిత్యుఁడై చె
డనివాఁడు।సర్వదేహాదికంబులసమతఁదగిలి। గానజీవాత్ములనుగూ
ర్చి కష్టపడఁగ। దుఃఖమందఁగనేటికిదోర్బలాఢ్య॥ గీ॥ యుద్ధధర్మం
బునియతిగాయుక్తినెఱిఁగి। కంపమందఁగ నేటికిఁగలుషమనుచు ।
ధర్మయుద్ధముకంటెనుదగినశ్రేయ। మనఘక్షత్రియవరునకునరయ
లేదు॥ గీ॥ కోరకెంతయుఁదనుఁదానెకోరివచ్చెఁ। జెడనిస్వర్గసు
ఖోన్నతిచేరినట్లు।ధర్మయుద్ధంబుక్షత్రియతతికిఁగలుగ। సౌఖ్యమొం
దుదురనఘాత్మసకలనృపులు॥ గీ॥ కాననీధర్మసంగ్రామకాంక్షఁ
బూని। యుద్ధమిప్పుడుసేయకయుండితేని। నీదుధర్మంబుఁగీర్తియు
నీచమగును। పాపసంఘంబునీయందుఁబ్రాప్తమగును॥ గీ॥ అఖిల
భూతంబులునుభవదపయశంబుఁ। జాటునీలోకములయందుఁశౌర్య
ధుర్య। దుష్టకీర్తియొకించుకదొడరెనేని। చావుకంటెను ఘనమగు
సజ్జనులకు॥ గీ॥ రణముఁజందును భీతుఁగారథికులెల్ల। నినుఁదలం
తురురాజన్యనివహమంతు । వారిలోపల సమ్మానవృత్తిఁదనరి। లా

షువమునొందుటివి రాజలక్షణంబె॥ గీ॥ నీమశాత్రవులిప్పుడునిన్నుఁ బూచి। పరిహసింతురు పెక్కైన ప్రల్లదముల। నిందఁజేయుదు రెప్పుడు నిపుణులగుచు। నింతకంటెను మఱిదుఃఖమేమిపార్థ॥ గీ॥ చచ్చితేనియుస్వర్గంబు సంభవించు। బ్రతికితేనియురాజ్యంబు పరగఁగ లుగుఁ। గానయుద్ధంబునందలి కలఁకమాని। లెమ్ముశస్త్రాస్త్రము లఁబూని సమ్మదమున॥ గీ॥ సౌఖ్యమును దుఃఖమును రెండుసమముచేసి। లాభనష్టంబులందును లక్ష్యమిడక। జయమపజయము సమముగాజరపినీవు। రణముసేయుముపాపంబురాదుదీన॥ గీ॥ సాంఖ్యముత్తమమదినీకు జరగదేని। పూనియోగంబునందైనబుద్ధినిలుపు। బుద్ధియోగంబుతోడుతఁబొదివితేని। కర్మబంధంబువిడుచుటగాంతువనఘ॥ గీ॥ అట్టిధర్మంబునకు మఱిహానిలేదు। ప్రత్యవాయంబుదీనిలోఁబడయకుండు। స్వల్పతరధర్మమనియెడు చండకరుఁడు। పరగుసంసారతిమిరంబుపాయఁజేయు॥ గీ॥ కర్మమీశ్వరసంతృప్తి గానొనర్చి। నతనిసద్బుద్ధియేకమైయలరుచుండుఁ। గామియైయోగమెఱుఁగనికష్టజనుని। కనఘబుద్ధులు పెక్కులై యలరుచుండు॥ వ॥ మఱియు యోగరహితులై వేదంబులందుఁగర్మ ప్రధానంబుగా వాదించువారు కర్మంబుకంటెనన్యంబులేదని పుష్పితంబులై ఫలరహితంబులైనరీతి రంజకవాక్యంబులు పలుకుచుందురు॥ గీ॥ స్వర్గపరుఁడైన కామిదాసంతతంబు। జన్మకర్మఫలంబులుజరగనిచ్చు। నతులితంబైనమైశ్వర్యగతిగుఱించి। కర్మచయములు బహుళంబుగానొనర్చు॥ గీ॥ భోగసంపన్నతాకాంక్షఁబొరయునట్టి। పుష్పితాటోపనిర్గతబుద్ధులకును। నిశ్చలాత్మకమగుచు సంధిల్లుతెలివి। పుట్టనేరదుధ్యానవిస్ఫూర్తియందు॥ సీ॥ సత్వరజస్తమస్సంజ్ఞలఁదనరారుత్రిగుణంబులను సమర్థించిచూడఁ। ద్రైగుణ్యవిషయమైతనరు

వేదంబులు కర్మంబులే యెందుఁగలిగియుండు। గానని స్త్రైగుణ్య
కత్వంబునను జెందు వేదోక్తములచేత వెలయకుండు। సంసృతిద్వం
ద్వముల్ సమయించి మెలఁగుము కర్మఫలంబుల కాంక్షమాను। ని
త్యమును సత్వసంపదనిలిచియుండు। పొందరానివిగోరకుపొందఁ
బడిన । యర్థములయందు సంతోషమందనీకు । మప్రమత్తుఁడవై
యుండుమనుదినంబు॥వ॥ వినుము సకలనదులనువాపీకూపతటాకం
బులనుగలుగునఖిల స్నానానుష్ఠాన ఫలంబులు నొక్క సముద్రంబు
నంగలుగు చందంబున వేదంబులయందుఁగలుగు సర్వకర్మఫలంబు
లును హృదయంబున బ్రహ్మావలోకనంబు సేయుయోగీశ్వరునకు
సంభవించు ॥ గీ ॥ కర్మములుసేయనోపెడుఘనుఁడవేని । కర్మఫ
లములపైవాంఛగలుగనీకు। ఫలములొనరించుకర్మంబుపట్టువదలు।
కర్మమొనరించు తత్ఫలకాంక్షవిడిచి ॥ గీ ॥ యోగముననుండి
కర్మంబులొప్పఁజేయు । కర్మసంగంబువిడనాడి ఘనతమీఱి ।
కర్మసిద్ధులు లేకున్నఁ గలిగియున్న । సమతవర్తిల్లుపురుషుండు
సామ్యయోగి ॥ గీ ॥ బుద్ధియోగంబుచేతను బొలుపుమీఱి । దూ
రములుగాఁగఁగర్మముల్ ద్రోచిపుచ్చి । ఫలముకాంక్షించువా
రలు బహుళముగను । దైన్యమును బొందుచుందురు మాన్యచ
రిత ॥ గీ ॥ బుద్ధియోగంబుచేతనుబొలియఁజేయు । సుకృతము
నుదుష్కృతము రెంటి శుద్ధహృదయ । కర్మములకౌశలంబె యో
గంబనంగ। గానయోగంబు మదిలోనఁగాంచుమనఘ॥గీ॥ కర్మఫల
మును దేగఁగోసికాంక్షవాసి । బుద్ధియోగంబు చేతను బొదలువా
రు। జన్మబంధంబులందునుజడతపడక। చెడని వైష్ణవపదవిని జెందు
వారు ॥ గీ ॥ ఇప్పుడైనను నీబుద్ధితప్పఁబడక । మోహకలితంబు
దాటుసమ్మోదమహిమ। యపుడువిడుతువు పార్థ వేదార్థతతుల।

విన్నఁగఁదగియున్నవానినివిన్నవాని ॥ గీ ॥ తఱుచులౌకికవైదికార్థ
ములచేత । నధికవికలతఁబొందినయట్టినీదు । విపులబుద్ధి సమాధి
యాందెపుడునిలుచు । నప్పుడేయోగసంప్రాప్తినందఁగలవు॥ వ॥ అ
నినవినియర్జునుండిట్లనియె ॥ గీ ॥ ప్రాజ్ఞుఁడనియెందుచేతను బలుకఁ
బడును । నాతఁడెట్లుసమాధియందలరుచుండుఁ । బలుకునెయ్యది
బుద్ధిసంపన్నుఁడగుచు । నెచటఁగూర్చుండు నెచ్చటికేఁగుచుండు ॥
వ ॥ అనినవిని భగవంతుండిట్లనియె ॥ గీ ॥ మనసులోపలికోర్కె
లుమగుడఁబెట్టి । యాత్మచేతనుబ్రహ్మంబునలరఁజూచి । సంతసం
బందునెవ్వఁడుసంతతంబు । ప్రజ్ఞ వానిలోఁగలదనిపలుకఁబడును ॥
గీ ॥ అనఘవినుకూర్మమంగంబునడఁచినట్ల । యింద్రియంబులవిష
యేచ్ఛనెగరనీక । మనముమథియింపనేర్చినమహితయశులు । ప్ర
జ్ఞవారనితెలియుముపార్థనీవు ॥ వ ॥ వినుము నిరాహారునకు విష
యానుభవ సామర్థ్యంబులేకయుండియు నభిలాషంబుమానదు :
చందనాది భోగరహితుండయిన దేహికి నింద్రియనిగ్రహంబు వ
లనభోగంబులేనివర్తించుఁగాని కాంక్షనివర్తింపదు ; బ్రహ్మావలోక
నంబు గలిగినయోగికి నకాంక్షంబుగ విషయనివర్తనంబగుంగాని ॥
గీ ॥ మనము యోగంబుతోఁగూడమసలఁజేసి । యింద్రియంబుల ని
యమింపనెఱుఁగకున్న । మనము నాయింద్రియంబులె మగుడఁబ
ట్టు । నింద్రియంబులు దుష్టంబు లింద్రపుత్ర ॥ గీ ॥ దుఃఖమొదవిన
వేళలఁదొట్రుపడక । సుఖముఁజెందినవేళలసొక్కిపడక । పర
గసుఖదుఃఖములరెంటభవ్యమతిని । బలుకకుండెడువాఁడె ప్రా
జ్ఞుఁడనఘ ॥ గీ ॥ కాననింద్రియచయములఁగట్టువఱచి । మనము
నామూర్తియందునమఱుఁగుచేసి । యింద్రియంబులతోఁగూర్పనె
ఱుఁగువానిఁ । బలుకుదురులోకులెల్లను బ్రాజ్ఞుఁడనుచు ॥ గీ ॥ విష

యములయందుసంప్రీతివిడువఁడేని । వానియందును సంగంబువరు
సఁబుట్టు । సంగమునఁజేసికామంబు సంభవించుఁ । గామమునఁ
గ్రోధమప్పుడే కలుగుననఘ ॥ గీ ॥ క్రోధమునఁబుట్టు మోహంబు
కొలఁదిలేక । మోహమునఁబుట్టువిస్మృతిముందుగాను । స్మరణ
వికృతిని బుద్ధికిఁబరగుహాని । బుద్ధినాశంబు వలననే పొలిసిపోవు॥
గీ ॥ రాగవైరంబులందును రాగిగాక । విషయములనింద్రియముల
తోవేఱుచేసి। బ్రహ్మమందునజీవునిఁబాదుకొలిపి। బ్రహ్మకృపనుము
ముక్షుండు పడయుఁబార్థ ॥గీ॥ అమ్మహాత్మునికరుణఁజే నఖిలదుఃఖ।
హానిగావునదుఃఖంబులడఁచుపార్థ । మనముమఱిసుప్రసన్నతమ
సలేనేని । బుద్ధియాతనిలోపలఁబాదలుచుండు॥ గీ॥ యుక్తచిత్తుఁ
డుగాకున్ననుడుగుబుద్ధి । బుద్ధిలేకున్న భావనపొలిసిపోవు । భా
వనాశూన్యునకుశాంతిపరగలేదు । శాంతిలేకున్న సౌఖ్యంబుజర
గకుండు ॥ ఉ ॥ కావుననింద్రియార్థములుగైకొని చిత్తమువాని
తోడనే । పోవఁగయోగమార్గమును బొందఁగనొల్లనివాని ప్రజ్ఞ
యుక్। నావపయోధి మధ్యమునసాటఁగవాయు వశంబునన్వడిం।
బోవుచుఁదాను గీడ్వడెడుపోల్కి యశోధనకీడ్వడుంజుమీ॥శీ॥ కా
వుననునింద్రియంబుల కాంక్షలందుఁ । బొందనీయక కుదియించి
భూరితేజుఁ। డెల్లలోకంబులందుఁదా నెన్నఁబడును । ప్రాజ్ఞ జన
ములలోపలఁబ్రాజ్ఞుఁడనుచు ॥వ ॥ మఱియు యోగీశ్వరునకు సం
సారులగు మూఢులువర్తించుదివంబు నంధకారంబైనరాత్రియై
తోచు; సంసారిజనంబులు సకలంబు నివర్తించినిద్రించునారాత్రి
యోగివరేణ్యునకుదివంబైయుండు॥ మత్తకోకిల॥ సర్వమైనసరిచ్ఛ
యంబునుసంశ్రయించి వసింపఁగా । నిర్వహించిచలించకుండెడ
నీరధింబలె యోగియుక్।సర్వకామచయంబుఁదన్నును సంశ్రయిం

చిన దానిచే । దుర్వికారుఁడు కాఁడు కామికి దూరమీస్థితియర్జునా॥ గీ॥ కామచయమును దెగఁగోసి కలఁకఁబాసి। నిత్యుఁడగువిష్ణుమూర్తిని నిలిపిమదిని । మమతఁబాసి యహంకారమహిమఁరోసి। చెలఁగుపురుషుఁడు కాలునిఁజెందుఁబార్థ॥గీ॥ఇట్లుబ్రహ్మానుభవము చేనేపుమీఱి। మగుడిసంసార మోహంబుమరగ కెపుడు। దీనిమర్మంబు నెంతైనఁదెలిసెనేని । బ్రహ్మనిర్వాణ మొందునుబాండవేయ॥

ఇది సాంఖ్యయోగంబను ద్వితీయాధ్యాయము.

తృతీయాధ్యాయము.

వ ॥ అనినవిని యర్జునుండిట్లనియె॥ గీ ॥ కర్మములకంటెమిక్కిలి కమలనాభ । శ్రేష్ఠమగుబుద్ధి యంచును జెప్పితీవు । అయిన హింసానిమిత్తకమైనయట్టి । యుద్ధకర్మంబు నియమింపయుక్తమగునె ॥ గీ ॥ సందియంబైన మాటలుచాలఁజెప్పి । బుద్ధిచలనంబుఁగావింపఁబోలునయ్య । కర్మబుద్ధులలోపల ఘనతరంపు । శ్రేయమెయ్యది నాతోడఁ జెప్పుమయ్య ॥ వ ॥ అనినవిని శ్రీభగవంతుండిట్లనియె ॥ గీ ॥ జ్ఞానయోగంబుచేతనుసాంఖ్య పరులుఁ। గర్మయోగంబు చేతను గర్మపరులు । సిద్ధిఁబొందుట నేమున్న చెప్పినాఁడ । లోకమున రెండునిష్ఠలు ప్రాకటముగ ॥ గీ ॥ కర్మములుమానినంతనె గలుగునెట్లు । జ్ఞానసంపత్తి నరునకుమాననీయ । యాత్మసంశుద్ధి లేని సన్యాసమెట్లు । మోక్షమియ్యంగ నేర్చును మోహదూర ॥ వ ॥ వినుముప్రకృతి జాతంబులగుగుణంబులచేతంబ్రవర్తించు పురుషుండు క్షణంబును గర్మంబు సేయకుండుటకు సమర్థుండు గాఁడు; కావునగుణవశుండై కర్మంబులుసేయుచుండు ॥గీ ॥ కడఁగికర్మేంద్రియంబులఁ గట్టుపఱిచి। మనము

బ్రహ్మంబునందు నమర్చికట్టి । విషయములయందుఁ బరగించి
వెలయువాని । దాంభికాచారుఁగా మదిఁదలఁపుమయ్య॥ గీ॥ ఎవ్వఁ
డేనియు నెవ్వుడుజ్ఞానేంద్రియముల । మనముచేతనుమిక్కిలి మట్టు
పఱిచి। యాశనొందక కర్మేంద్రియములచేత । సంచరింపుచునుం
డునాజనుఁడుయోగి ॥ గీ ॥ సహజకర్మంబువిడువక సకలమయిన।
కర్మలొనరించుటే మేలుకర్మరహితుఁ । డైప్రవర్తించుకంటెదే
హంబునడుపఁ । గర్మహీనునకువశంబుగాదుగాన ॥ గీ ॥ విష్ణుఁ
గూర్చి కర్మంబులు వెలయఁబార్థ। యితరకర్మంబు బాధకహేతు
వగుట। విష్ణుఁగూర్చి సుకర్మంబు విమలమతిని । ముక్తసంగుఁడవై
చేయు ముడుఁగుపడక॥ గీ॥ యజ్ఞములచేతఁబ్రజలఁదానలరఁజేసి।
బ్రహ్మదేవుఁడువారితోఁబలికెననఘ । యజ్ఞములుసేయుఁడీ మీరల
తులమైన। ఫలములిచ్చును గామధుక్ప్రీతిమనదియు॥గీ॥ దీనివలన
ను దేవతల్ తృప్తినొంది। దేవతావలిమీకును దృప్తిఁజేయు। నటు
లనన్యోన్యతృప్తులై యహరహంబు। పరగశ్రేయస్సుఖావాప్తిఁబడ
యఁగలరు॥ గీ॥ దేవతలుయజ్ఞములచేతఁదృప్తినొంది । వృష్టిముఖ
మునఁదృప్తిఁగావింతురనఘ। సౌఖ్యములఁబొందివారికిష్టంబులీడక।
కుడుచువారలు దొంగలు కువలయమున॥ గీ॥ యజ్ఞశేషంబు భుజి
యింపయజ్ఞపరుఁడు। దోషములవల్లగూరుఁడై తొలఁగియుండు।
యజ్ఞశేషంబులేని యాహారభోక్త । దుష్టతమకిల్బిషంబులఁదొడరి
కుడుచు॥ గీ॥ అన్నములచేతనే ప్రాణులైనవార । లన్నములవల్ల
నే తృప్తియంకురించు । యజ్ఞములవల్ల వర్షంబులడరికురియు ।
యజ్ఞములు వర్షములవల్లనలరఁబుట్టు॥ గీ॥ కర్మములుబ్రహ్మవల్లను
గలిగెనట్టి। బ్రహ్మయక్షరునందును బ్రభవమయ్యె । నక్షరబ్రహ్మము
న్నిటనధిగతంబు। గానబ్రహ్మైక్యజీవతఁగాంచవలయు॥ గీ॥ బ్రహ్మ

సంతృప్తిచేతనుబరగునెవ్వఁ। డాత్మలోబ్రహ్మాసంతృప్తినలరునెవ్వఁ।
డట్టివానికిసాధ్యంబులరయలేవు । బ్రహ్మపదమందుటతనికిఁ బ్రి
స్ఫురితము ॥ గీ ॥ అతఁడుధర్మంబుఁజేసినసర్థమొందఁ । డతఁడు
సేయకయుండినసఘముఁజెందఁ । డతనికాశ్రయణీయులు నర
యలేరు । దేవదానవవరులాది తెల్లముగను ॥ గీ ॥ కానసక్త
స్వభావంబుఁబూనకీవు । కామ్యకర్మంబు సేయుము కలఁకఁబాసి।
సక్తమతిగాకకర్మముల్సలుపుపురుషుఁ । డనఘమోక్షపదప్రాప్తి
నలరుచుండు॥ వ ॥ వినుముకర్మంబుఁజేసియకాదె జనకాదులుజ్ఞా
నసిద్ధింబొందుట; నీవునులోక సంగ్రహణార్థంబుకర్మంబు సేయు
ము॥ గీ॥ శ్రేష్ఠులఘువారలెయ్యది సేయుచుందు। రనఘయితరులు
నాకర్మమాచరింతు। రదిప్రమాణంబుగాలోకమనుసరించుఁ। గా
ననీవునుగర్మంబుకడఁగిచేయు॥ గీ॥ నాకుఁగర్తవ్యలేశమెన్నఁడును
లేదు । పొందఁబడి నదియైమీఁదఁబొందఁగలవు । మూఁడులోకం
బులందునుముఖ్యచరిత। యట్టిదైయుండికర్మమే నాచరింతు॥ గీ॥క
ర్మములునేనుజేయకకడపితేని। కర్మచయములు సేయమిగలుగుఁబ్రి
జకు। ననఘనామార్గమంతయునసుసరించి। యఖిలజనములునడు
తురియ్యవనిలోన॥ గీ॥ నేనుగర్మంబు సేయక నెగడుచున్నఁ। గడఁ
గిలోకంబువర్ణసంకరమునొందు । వర్ణసంకరమొనరించువాఁడనే
నె। యగుదుదాననెలోకంబుహానిఁజెందు॥ గీ॥ సక్తుఁడైకర్మములఁ
జేయుజడునిభంగి। యోగయుక్తుఁడుకర్మంబులొనరఁజేయు। లో
కసంగ్రహణార్థమైలోకమునను । దానసక్తతనొందియుఁదలఁచు
గాను॥ గీ॥ జ్ఞానసంపన్నుఁడజ్ఞానసహితులకును। బుద్ధిభేదంబుమ
నమునఁబొందనీక। వారితోఁగూడఁగర్మముల్ వరుసఁజేసి। వారివి
జ్ఞానులనుజేయువరుసతోడ॥ వ॥వినుముప్రకృతిగుణంబులైనసత్త్వ

రజస్తమంబులచేతఁజేయఁబడినకర్మంబులకునహంకారవిమూఢా
త్ముండు తానకర్తఁగాఁదలంచు మఱియును॥గీ॥కడఁగిగుణకర్మము
లకుఁదాఁగర్తగామిఁ।దత్త్వసంవేదియెప్పుడుఁదలఁచుచుండు। నన
ఘుయింద్రియములు విషయంబులందు। నహరహంబునువర్తించున
నితలంచు॥ గీ॥ ప్రకృతిగుణములచేతనుబద్ధులగుచుఁ। గర్మములుసే.
యనేప్రౌద్ధుఁగడఁగువారి। యోగసంపన్నుఁడైనట్టియోగిజనుఁడు।
నిందసేయఁడుకర్మంబునీచమనుచు ॥ వ॥ కావున ॥ గీ ॥ బ్రహ్మసం
ధానపరుఁడవైభావమునను। గర్మమునునాకునర్పణగానొసర్చి ।
యాశమమకారమునుబాసియనఘచరిత। యుద్ధమొనరింపుసంతా
పముడుగుదీన॥ గీ॥ ఇదియెనామతమిందునెవ్వరేని। చేయకుందు
రుశ్రద్ధానసూయలొదవ। నట్టిపురుషులుకర్మంబులడలఁజేసి । ము
క్తిగాంతురుసంసారమోహముడిగి॥ గీ॥ శ్రద్ధలేకయసూయచేజడ
తనొంది।యెవ్వఁడేనియునిమ్మతమెఱుఁగకుండు।నతఁడ విజ్ఞానమూ
ఢుఁడైయహరహంబు।యోగమునఁగష్టుఁడగుననియొనరఁదెలియు॥
వ॥ వినుముపూర్వకర్మస్వభావంబు ననుసరించి జ్ఞానవంతుఁడు
ప్రవర్తించునికనజ్ఞుండన నెంతసకలభూతంబులు పూర్వజన్మకర్మ
స్వభావానుసారులుగావుననింద్రియనిగ్రహంబువారలనేమిసేయు
నదియునుంగాక॥గీ॥ ఇంద్రియార్థంబులవలననింద్రియముల। కనఘ
రాగంబుద్వేషంబునంకురించు । రాగవిద్వేషములయందురతిమగు
డ్పు।వలయు నవిమోక్షకాంక్షికివైరులరయ ॥వ॥ వినుముతెల్లంబు
గాఁజేయంబడిన యహింసారూపంబైన స్వధర్మంబుకొంచెమయి
నను శ్రేష్ఠతరంబదియెల్లనినస్వకీయంబైనక్షత్రధర్మంబునమృతుండ
వైనను స్వర్గంబునందఁగల విదిమానవధర్మంబు. అహింసనవలం
బించితేనినరకంబుఁబొందఁగలవనినవిని యర్జునుండిట్లనియె॥గీ॥పా

పఘుల్లకవరియించు బ్రహ్మవిమండు। నొకట-యెడఁ బాపమొనరిం చునుర్వీలోన। నిట్టిదుష్కర్మమునకును హేతువెద్ది। వృష్ణికులవర్య చెప్పుమువివరముగను॥వ॥అనిన భగవంతుండిట్లనియె॥గీ॥ ఎద్దికామంబుఁగ్రోధంబు నెన్నఁగాను। నదియు రాజసగుణమునసంకురించుఁ। బరగబహ్వాశి కేవలపాపరాశి। దీనిశత్రువుగా మదిఁదెలియుమలయు॥ గీ॥ అధికతరధూమ సమితిచేనగ్నిఁబోలెఁ। దఱుచు మలినతచేత నద్దంబుఁబోలెఁ। బ్రబలమగు మావిచేతగర్భమును బోలె। ననఘ కామంబుచే జ్ఞానమావృతంబు॥ గీ॥ పరతరజ్ఞానమునకునావరణమైన। కామ మెప్పుడు జ్ఞానికిఁగఠినవైరి। యాని నేమిటఁ బూరింపఁదరముగాదు।వినుము శోషంబునొందించు ననలమాడ్కి॥ వ॥ మఱియుఁగామంబు తనకధిష్ఠానంబయిన మనోబుద్ధీంద్రియంబులచేత జ్ఞానసంపన్నువిజ్ఞానంబునకు నావృతంబై మోహంబునొందించు॥ గీ॥ కానదుర్మోహసంప్రాప్తికాకమున్నె। యింద్రియంబులనియమింపుమీవుపార్థ। జ్ఞానవిజ్ఞాననాశకమైనయట్టి। కలుషతర కామశాత్రవు గెలువఁగలవు॥ గీ॥ ఇంద్రియంబులుతనువునకెక్కు-డనఘ। యింద్రియంబులకంటెను హెచ్చుమనము। మనముకంటెను సద్బుద్ధిమాన్యతరయ। బుద్ధికంటెను జీవుండుభూరితముఁడు॥ గీ॥ ఆత్మబుద్ధికిఁగడునెక్కు-డనియెఱింగి। మనమునింద్రియములతోడనుగుడఁబట్టి। కామమనెడుదురాసదకష్టరిపుని। గెలువుమర్జున బుద్ధిచేఁగేవలముగ॥

ఇది కర్మబ్రహ్మయోగంబను తృతీయాధ్యాయము.

చతుర్థాధ్యాయము.

వ॥ అనిమఱియుభగవంతుండిట్లనియె॥ క॥ ఈయోగమునేసూర్యున। కాయతమతిఁజెప్పినాఁడనాతఁడుమనువక । ధీయుతునకుఁజెప్పెనుమను। వాయిక్ష్వాకునకుఁజెప్పెనాశ్చర్యముగ౯॥ వ॥పరంపరాప్రాప్తంబైనయిమ్మహాయోగంబునిమిప్రభృతులయినరాజర్షులెఱుంగుదురిప్పుడిదిబహుకాలంబయ్యెంగావుననిగూఢంబైయున్నయది॥క॥సారసహితునకుమునునే। నారూఢిగఁజెప్పినట్టియాయోగంబే। పోరానిసఖుఁడవగుటను। జేరిరహస్యోత్తమంబుఁజెప్పితిఁజుమ్మీ॥వ॥అననర్జునుండు॥క॥హరినీజన్మముకంటెను। నరయంగాసూర్యజన్మమంతకుమున్నే। పరికింపయోగమెటువలెఁ। దిరముగఁజెప్పితివినాకుఁదెలుపుముకృష్ణా॥వ॥అనినవినిభగవంతుఁడిట్లనియె॥గీ॥జన్మములుపెక్కు-నాకునుజనియెవెనుక।జన్మములుపెక్కు-నీకునుజనియెవెనుక। నెన్నిజన్మంబులన్నియు నెఱుఁగుదేను । నీవెఱుంగవుమాయచేనిక్క-ముగను ॥ గీ ॥ అజుఁడనయ్యునుమఱియునవ్యయుఁడనయ్యు। సర్వభూతమ్ములకునేనె స్వామినయ్యు । నాత్మ యైనట్టిప్రకృతినేనాశ్రయించి। మహిఁజనింపుదునాదగుమాయచేత ॥ గీ ॥ ఎప్పుడెప్పుడుధర్మంబులేపుదప్పు। నెప్పుడెప్పుడు ధర్మంబుహెచ్చిచెలఁగు। నప్పుడప్పుడునన్ను నేనవనిమీఁద। సంభవింపంగఁజేయుదుసాధువర్య॥ గీ॥ సాధుజనములరక్షింతుసత్యయుక్తి।దుర్జనాదులఁదునుముదుదోర్బలమున। ధర్మనిర్వాహకత్వంబుఁదగిలినేను । సంభవింపుదుఁబ్రతియుగసమయమునను ॥ వ ॥ వినుమువీతరాగభయక్రోధులును మదేక చిత్తులును మదుపాశ్రితులును జ్ఞానతపంబులచేతఁ బవిత్రులునై మద్భావంబునొందినవారలు పెక్కండ్రుగలరు. ॥ గీ ॥ ఎవ్వఁడెటువలెనన్నుఁదానెఱిఁగికొలుచు । న

ట్టిపురుషుని నేనట్లు లనుసరింతు । సర్వదేవాత్ముఁడఁ గాన సకలదే
వ । పూజనంబుననువచ్చి పొందుఁ బార్థ ॥ వ ॥ ఈలోకంబునఁ గర్మ
సిద్ధి వేగంబ యగుటం జేసి సకలజనంబులును దానిన పేక్షించి కర్మ
సిద్ధిప్రదులయిన దేవతల నారాధింతురు గావున ॥ గీ ॥ నాదు జన్మం
బుఁ గర్మంబు నైష్ఠికతయు । నెవ్వఁ డేనియు నిజముగా నెఱుఁగు నతఁడు ।
దేహనిర్గతుఁడై మఱి దేహములను । బొందకుండును మఱి నన్నుఁ బొం
దియుండు ॥ వ ॥ మోక్షప్రదుండ నగు నన్ను సాక్షాత్కారంబుగా సే
వింపనోపరు మోక్షంబు చిరకాల సాధ్యంబు గావున ॥ గీ ॥ వర్ణము
ల నేనయుత్పత్తి వరుసఁ జేసి । కర్మగణములు విభజించి కలిపినాఁడ ।
వానికేఁ గర్తనయ్యు నవ్వరుసతోడ । నవ్యయస్థితిఁ గర్తఁ గాకలరుచుం
దు ॥ గీ ॥ కర్మములయందు రిక్తుఁడఁ గాన నేను । గర్మఫలముల నాకు
ను గాంక్షపుట్ట । దిట్లుగా నన్నెఱింగెడు సిద్ధజనులు । కర్మములచేత
బద్ధులు గారు పార్థ ॥ గీ ॥ మొగి నహంకార రాహిత్యమున నొనర్చు ।
కర్మములు బంధహేతువుల్ గావు గానఁ । బురుషులైన ముముక్షులు
పూనునట్టి । పూర్వతరకర్మములు నీవు పూనఁగఁ జేయు ॥ గీ ॥ కర్మమె
య్యది కర్మము గానిదెద్ది । యనుచు సుజ్ఞానులును మోహమునఁ జరిం
తు । రెద్ది చేసిన నశుభంబు లెల్లఁ బాయు । నట్టి కర్మంబుఁ దెలిపెద నన
ఘచరిత ॥ వ ॥ వినుము కర్మంబులఁ జేసినఁ జేయకుండినఁ బాపంబగు
బ్రహ్మచారి గృహస్థ వానప్రస్థులకు యాహ్నికోక్తంబులైన స్నా
నాద్యనుష్ఠానంబు లనుకర్మంబులు చేసిన ఫలరాహిత్యంబును జే
యకుండిన నఘంబును నగు యజ్ఞాన్నదానాదికర్మంబుల స్ఖలితత్వంబు
న మోక్షంబును స్ఖాలిత్యంబున నప్రత్యవాయంబును నగు సన్న్యాసా
దుల నున్నట్టివియు బ్రాహ్మణులకు లెస్స తెలియందగినవి గావునఁ గ
ర్మగతి గహనంబు ॥ సీ ॥ వేదోక్తములచేత వెలసెడివారల కర్మ

ముల్ దనకవిగాదటంచు । వేదోక్తములచేత వెలయంగనొల్లని యజగర జడభరతాదియోగ । పరులకర్మంబులవరుసబాలోన్మత్తపైశాచకంబులఁబరగునవియు । దనకుఁగర్మములుగాధరియించిమదిలోన వైష్ణవధ్యానంబు వదలకున్న । యతఁడుసద్బుద్ధియుతులయందధికతముఁడు । నతఁడుసత్కర్మచయముల నవనియందుఁ। జేయకయుఁజేసియుల రెడుశిష్టతముఁడు । నతఁడెపో యోగివర్యుఁడునవనిలోన ॥గీ॥ కర్మములలోన నెప్పుడుఁగలిగియుండు । కామసంకల్పములఁ జాలఁగడకుఁద్రోచి । జ్ఞాననిర్దగ్ధకర్ముఁడైన వాఁడు । పండితుండనిబుధులచేఁబలుకఁబడును॥ గీ॥ కర్మఫలముల సంగతికడకుఁద్రోచి। యీశ్వరధ్యానసంగతి నెసఁగఁజెంది । యహరహంబుని రాశియునగుజనుండు । కర్మములుచేసియైనను గర్మిగాఁడు॥ గీ ॥ ఆశలుడిగినఁగర్మయోగీశుఁడనఘ । విగతసర్వపరిగ్రహుండగుచునుండి । దేహకృతకర్మములచేతఁ దిరిగనేని । కర్మకిల్బిషలిప్తుఁడుగాఁడుపార్థ ॥వ॥ కావునయదృచ్ఛాలాభసంతుష్టుండును, సుఖదుఃఖకృత్యంబువలన నగుపారుష్యశోకంబులనొందనివాఁడును, విగతమత్సరుండును, గోరికలుసిద్ధించనియెడసమవర్తియునగు మహాత్ముండు కర్మంబులఁజేసిననేమిబద్ధుఁడుగాఁడు॥ క ॥ గతసంగుండును ముక్తుఁడు । మతిసుజ్ఞానస్థితుండు మానితయజ్ఞా । న్వితకర్ముఁడునిర్వాణో । న్నతియుక్తుఁడుఁగర్మిగాఁడు నవ్యవిచారా॥వ॥ఇట్టిమహాయోగీశ్వరుఁడు తర్పణంబందు బ్రహ్మంబును నగ్నియందు బ్రహ్మంబును హోమంబులందు బ్రహ్మంబునుంగా నిరీక్షించి తనయుందుఁగలుగుబ్రహ్మంబు సర్వగతంబుగాఁ దెలిసి యాకర్మంబునబ్రహ్మనిర్వాణంబునొందు॥ గీ ॥ కర్మయజ్ఞంబు దేవతాకలితమగుచు । బ్రహ్మభావన శూన్యమైపరగుచుండు ।

యోగయజ్ఞంబు బ్రహ్మసంయుక్తమగుచు । బ్రహ్మభావనపూర్ణ మైపరగుచుండు ॥ వ ॥ మఱియునుంగొందఱు యోగసిద్ధిగల బ్రహ్మచర్యాను సంపన్నులింద్రియ నిగ్రహంబను నగ్నియందు జ్ఞానేంద్రియకర్మేంద్రియంబులు నంతరంగ చతుష్టయంబును వేల్తురు. మఱియుఁగొందఱు యోగసంపన్నులయిన గృహస్థులింద్రియంబులను నగ్నులందునవాసక్తులయి ధర్మపరంబులగు విషయంబుల వేల్తురుగాన నవియును యజ్ఞంబులండ్రు॥గీ॥ గణుతికెక్కిన యింద్రియకర్మములను । బ్రాణకర్మంబులను స్వేచ్ఛఁజాఱనీక । యీశ్వరధ్యానమనువహ్ని నెసఁగవెల్చి । యోగివరులక్షరస్థితినొందువారు॥ వ॥ మఱియుఁగొందఱుకర్మయోగపరులు ద్రవ్యదానంబుసేయుట ద్రవ్యయజ్ఞంబనియును, కృచ్ఛ్రచాంద్రాయణోపవాసంబులు తపోయజ్ఞంబనియును, చిత్తనిరోధంబు సేయుట యోగయజ్ఞంబనియును, వేదంబుచదువుటయు శిష్యులకుఁజెప్పుటయుస్వాధ్యాయయజ్ఞంబనియును, వేదార్థంబులశాస్త్రంబులనిరంతరపరిశీలనంబుసేయుట జ్ఞానయజ్ఞంబనియును, వివేకించిప్రయత్నంబునఁదీక్ష వ్రతులయి వర్తింతురు॥గీ॥ నలి నపానంబునందుఁ బ్రాణంబుచేర్చి।పంబిప్రాణంబునందపానంబుచేర్చి।యుభయగతులనిరోధించియుందురెపుడు।ధరణియందుఁ బ్రాణాయామపరులు పార్థ॥ వ॥ మఱియుఁగొందఱునిరాహారులగు యోగీశ్వరులు జఠరగోళంబుచతుర్భాగంబుచేసి యందు రెండవభాగంబుచేత నొకభాగంబుజలంబుపూరించి యొకభాగంబు వాయుసంచారంబునకు రిత్తరిత్తగానిలిపి, రేచకపూరకంబులఁబ్రాణాయామంబుల జేపించుటయును,కుంభకంబులనింద్రియంబులం బ్రాణగతంబుగావేల్చి రేచకపూరకగతులనిరోధించుటయు,యజ్ఞంబులయ్యె నీద్వాదశకర్త

లువిగతకల్మషులు ॥గీ॥ చెలఁగియిట్లుయజ్ఞ శేషసుధాంబోధి| బ్రహ్మ
పదమునందుఁబరగుచుండు| నిట్టిసుఖముతెలుఁగ రేనియైహికముల|
నెవ్వరికినిసుఖములెట్లుగలుగు॥ వ॥ అదియునుంగాకబహువిధంబుల
గుకర్మయజ్ఞంబులు వేదంబులచేతంజెప్పఁబడియె. వీనిబంధకంబులు
గానెఱింగిరేని సంసారంబువలన ముక్తులై జ్ఞానసంపన్నులగుదు
రు॥ గీ॥ ద్రవ్యమయమైన యజ్ఞతంత్రంబుకంటె | జ్ఞానయజ్ఞతశ్రే
ష్ఠతఁజాలనొప్పు| సర్వకర్మంబులును ఫలసంయుతముగ| ననఘజ్ఞా
నంబునందసామ్యంబునయ్యె॥ గీ ॥ జ్ఞానసంపన్నహృదయులుజ్ఞా
నవిద్య | వందనప్రశ్నమొనరించువలనుదనర | నీకునుపదేశమిత్తు
నునిజముగాను | దానినెఱుఁగుము మిగులఁదాత్పర్యముగను ॥
వ ॥ కావున నిట్లు జ్ఞానసంపన్నుండవయితివేని క్రమ్మఱమోహం
బునంజెందకుందువు. మఱియు నీభూతజాలంబులు నాయం
దునెట్లుగలుగఁజూతువు నీయందును నట్లగలుగఁజూతువు. అది
యెట్లన్నను, దన్మహావిజ్ఞానంబునకు నేను సంతుష్టాంతరంగుం
డనై నిన్నునాయంతటి వానింజేయుదు. ॥ గీ ॥ పారమింతలేని
పాపకర్మునికంటెఁ | బాపివైననేమిపార్థనీవు | పాపమునెడి
జలధిపారంబుగాంతువు| తెలిసిజ్ఞానమనెడితెప్పచేత॥ గీ॥ మహి
తమగునింధనముల భస్మంబుసేయు| నగ్నిహోత్రునిమాడ్కినిన
లఘుచరిత| జ్ఞానవైశ్వానరుండును సంచితంపుఁ| గర్మరాసులభ
స్మంబుగానొనర్చు॥ వ ॥ మున్నుచెప్పినద్వాదశయజ్ఞంబులందును
జ్ఞానయజ్ఞంబునకు సదృశంబైనయజ్ఞంబులేదు. తద్జ్ఞానంబు
కర్మయోగసిద్ధుండగువాఁడు దెలియుఁగానికర్మయోగవిరహితుం
డుదెలియలేఁడు॥ గీ॥ శ్రద్ధచేజ్ఞానసిద్ధియుసంభవించు|నవుడెయిం
ద్రియసంచారమడఁగిపోవు|జ్ఞానసంప్రాప్తివల్లను శాంతిఁబొందు|

శ్రమకాలంబునందు నేచిరయశోర్థి ॥ గీ ॥ అర్జునకు శ్రద్ధలేనట్టి యధమునకును । సంశయాత్మకునకు హానిసంభవించు । వీరిలోపల మిక్కిలి మూరమగును । సంశయాత్మునకిహాపర సౌఖ్యమనసు ॥ గీ॥ యోగసన్న్యస్తకర్ముండై యొప్పువాని। జ్ఞానసంఛిన్న సంశయుండైనవాని। నాత్మవంతునిఁగర్మంబులనఘచరిత । కట్టుపఱుపంగనేరవు కర్మిగామి॥ క॥ కావుననజ్ఞానజమై । భావంబుననొందినట్టిపటు సంశయముర్ । కేవలవిజ్ఞానంబునఁ। బోవంగానడఁచియుద్ధమునకుర్ లెమ్మా॥

ఇది జ్ఞానయోగంబను చతుర్థాధ్యాయము.

పంచమాధ్యాయము.

వ॥ అనినవినియర్జునుండిట్లనియె॥ క ॥ సన్న్యాసమతముఁజెప్పితి। వన్యంబగుకర్మయోగమదియునువింటిర్ । ధన్యాత్మ రెంటియందును। మాన్యతనియమంబుఁజెప్పుమా తెలియంగర్ ॥ వ ॥ అనినభగవంతుండిట్లనియె. వినుమర్జునా! కర్మసన్న్యాసత్వంబును గృహస్థకృత్యంబగుకర్మయోగంబును నీరెండును మోక్షకర్మంబులిందులోపలఁగర్మసన్న్యాసంబుకంటెఁగర్మయోగంబధిష్ఠితంబు। సీ॥ ద్వేషంబు తెగటార్చి తెలివొందునాయోగ నిత్యసన్న్యాసి గానీవెలుంగు। సంసృతిద్వంద్వముల్ సమయించునాయోగ నిత్యసన్న్యాసిగానీవెలుంగు। కాంక్షయించకయైనఁగలుగని యాయోగనిత్య సన్న్యాసిగానీ వెలుంగు। నాయందుఁజిత్తంబు నాటించు నాయోగనిత్యసన్న్యాసిగానీవెలుంగు। సుఖతరుండని యాయోగిఁజొనుపుమదిని। బంధముక్తతనాయోగిపరగుననుము । యోగితతిలోన నాయోగియుత్తముండు। కర్మయోగంబుగలిగిన ఘనుఁడుగాన॥ గీ॥ అనఘసాంఖ్యంబుఁ

గర్మంబు నైక్యమనక । భిన్నమని మూఢబాలకులెన్న నేమి । యెందు
లోపలనొకటి యెఱిఁగెనేని । యుభయయోగఫలంబులనొందవ
చ్చు॥ గీ॥ సాంఖ్యయుక్తుఁడు పొందు నే స్థానమదియు । యోగయు
క్తుఁడు పొందును యుక్తముగను । సాంఖ్యమును గర్మయోగంబును స
మతనొకటి । యనుమహాత్ముఁడు చూచిన యదియ చూచు॥ క॥ కావు
నసన్న్యాసముస । ద్భావము యోగంబు లేక పటుదుఃఖంబౌ । పావ
నచరిత్ర యోగపుఁ । జేవను సన్న్యాసి మిగులఁ జిత్సుఖమొందున్॥ వ॥
మఱియు యోగయుక్తుండును శుద్ధాత్ముండును నై శరీరంబు స్వాధీ
నంబుగఁ గలవాఁడును జితేంద్రియుండును భూతంబులు దనకునా
త్మగాఁగల పరమపురుషుండు దనకాత్మగాఁ జూచువాఁడును నైన
యోగి వేదోక్తంబులైన యజ్ఞదానాదికర్మంబులు చేసినను దత్క
ర్మఫలబద్ధుండు గాఁడు॥ క॥ మహనీయ యోగసిద్ధుఁడు । విహితంబ
గుకర్మచయము వెసఁ జేయు తఱిన్ । సహజంబులనుచు నవియహ ।
మహమికలం జేయువాఁడె యతఁడు కిరీటీ॥ వ॥ అది యెట్లన్నఁ జూచు
తఱి వినునప్పుడు స్పృశించునెడ నాఘ్రాణించు సమయంబునఁ గు
డుచు పట్టున నడుచు వేళ నిద్రించు కాలంబున నిట్టూర్పులు వుచ్చుతఱిఁ
బలుకుచో విడుపట్ల గ్రహించు సమయంబున ఱెప్ప వేయుచోటఁ
గనుమూయునంతరంబున నింద్రియంబులు స్వభావంబుగ విషయం
బులందుఁ బ్రవర్తించుఁ గావునఁ దాఁ గర్తఁ గానని యోగీశ్వరుండు
దలంచు॥ గీ॥ బ్రహ్మమునఁ గర్మచయములు పరగనిల్పి । సంగమింత
యునొల్లని సరసుఁడనఘ । పుణ్యపాపంబులందు లిప్తుండు గాఁడు । ప
ద్మపత్రంబు జలమునఁ బరగనట్లు॥ గీ॥ కాయమున బుద్ధి మతమునఁ గ
ర్మసమితిఁ । గేవలంబగు నింద్రియక్రియలచేత । యోగపురుషులు సే
యుదురుత్తమముగ । సంగమొల్లక చేతఃప్రసక్తికొఱకు॥ క॥ యు

క్తుండుఁగర్మఫలసం । త్యక్తుండై శాంతిఁబొందుఁదాత్పర్యము
నన్। యుక్తేతరుఁడు కామా । సక్తతఫలబద్ధుఁడగును సంగముకతనన్॥ ఉ॥ సల్లలితంపుఁగర్మములుసాంద్రయశోనిధిసద్విరక్తిచే ।
నొల్లకసన్యసించి పటుయోగసుఖంబునఁజెందుచుండుఁడా। నెల్లెడజీవుఁబోలికడు హేయపుఁదొమ్మిదితూంట్లమేనిలోఁ। ద్రుళ్లుచుఁజేయనొల్లఁడుప్రతోషముతోనియమింపఁడన్యులన్॥ వ॥ వినుమీశ్వరుండు జీవలోకంబునకుఁ గర్తృత్వంబును గర్మఫలంబులు సృజియించినవాఁడుకాఁడు. కర్మవశంబునఁబ్రవృత్తిస్వభావంబుగలిగిన దేహధారిని గర్మంబులందు నియోగింపుచుండు॥గీ॥ ఒకనిపాపంబు భరియింపనొల్లఁడీశుఁ । డొకనిపుణ్యంబు భరియింపనొల్లఁడట్లు । పరమసుజ్ఞానమజ్ఞానబద్ధమైన । మోహమందుచు రెఱుఁగని మూఢజనులు॥ గీ॥ ఆత్మతత్త్వపరిజ్ఞానమడరహృదయ। మాచరించినయజ్ఞానమడఁగఁజేసి । బంధమెడలించి శ్రీహరిఁబరగఁజూపు । తమముఁబాపివస్తువుఁజూపుతరణిమాడ్కి॥వ॥ అట్టిబ్రహ్మతత్త్వంబునందు నిశ్చయాత్మబుద్ధియు దానియందుఁ బ్రయత్నంబందలి తాత్పర్యంబు నదియయాశ్రయంబుగాఁగలుగుటయును గలిగిన మహాత్ములును దత్ప్రసాదసిద్ధివలనఁ బాపరహితులై మోక్షంబు నొందుదురు॥ గీ ॥ వినయవిద్యలుగలిగిన విప్రునందు । విమతగోహంతలందుఁదద్విషయమైన । శునకచండాలురందును జూతురెవ్వరు। పండితులు సమబుద్ధిగాబ్రహ్మమనఘ॥ క॥ కావునసమతను బ్రహ్మస । మావిర్భావంబునొందమనట్టి ధరిత్రీ। దేవుఁడుజితసంగుండై । యావాసముచేసి విష్ణు నందువసించున్॥ క॥ పరమోదఖేదములు మఱి । బొరయక ప్రియమప్రియంబుఁ బొందకయచల। స్థిరబుద్ధి విశతదేహుఁడు । పరమాత్మవిదుండు బ్రహ్మపదమందుఁ

జుమీ॥ గీ॥ వెలిసుఖంబులందు విగతేచ్ఛఁడైమతి। యాత్మసౌఖ్య మహిమఁ నలరునెవ్వఁ। డతఁడు బ్రహ్మవేది యతినయతరయోగి। యక్షయంపుసుఖముఁననుభవించు॥ గీ॥ ఎవ్వి యింద్రియములచేత నెసఁగఁబుట్టు। నెవ్విదుఃఖాస్పదంబుగా నెసఁగుచుండు। నవి యనాద్యంతవంతంబులట్లుగాన। బుధుఁడు విషయానుభవములఁ బొరయఁడనఘ॥ క॥ కామక్రోధోద్భవమగు। పామరతరయోగమెల్ల బ్రతికినతఱిఁదా। నేమఱక విడుచుపురుషుం। డామనిగా మోక్షసౌఖ్యమందుఁగిరీటీ॥ సీ॥ ఎవ్వఁడు గృహములోనెసఁగుదీపముమాడ్కి దేహంబులోపలఁ దేజరిల్లు। హృదయపంకజవర్తి సిద్ధతేజస్ఫూర్తినారాయణాహ్వయనవ్యమూర్తి। సుఖసంజ్ఞచేతను శోభిల్లులక్ష్మికునతిశోభనాకారునద్రిధీరు। బ్రహ్మాదివంద్యుని బరమాత్ము మోక్షదు నానందమయుని సితాబ్జనయనుఁ। బూచితానెందు మిక్కిలి సుఖమునొందు। నతనియందఁ సదానందమలరఁజెందు। నట్టిభక్తుఁడె బ్రహ్మంబునధిగమించి। పొందు నవ్యయపదమును బురుషవృషభ॥ వ॥ మఱియునక్షీణయోగులగు ఋషీశ్వరులు శ్రీవాసుదేవునికంటె ద్వితీయవస్తువు లేదని ఛిన్నసంశయులై సర్వభూతజాలంబులందును సములై నియతచిత్తులై బ్రహ్మనిర్వాణపదంబునొందుదురు॥ క॥ కామక్రోధవిహీనులు। నేమము చిత్తమునఁగల్గు నిర్మలయోగుల్। ధీమంతులు విదితాత్మకు। లామనిగాముక్తిఁగాంతు రందుననిమక॥ వ॥ మఱియు మోక్షపరుండగు మునీశ్వరుండు బాహ్యేంద్రియ భోగంబులం బహిష్కరించి భ్రూమిమధ్యగతంబగు దృష్టిచేత బ్రహ్మావలోకనంబు సేయుచుఁ బ్రాణాపానగతులఁగుంభకరూపంబున నిరోధించిపరమపదంబునొందు॥ క॥ ఇచ్ఛాక్రోధభయంబు

ఱు । స్వేచ్ఛాగతినసడువనీక యింద్రియసుఖముల్ । తుచ్ఛముగ
మెలఁగుధీరుం । డచ్ఛిన్నత ముక్తిఁగాంచునాద్యంతములన్ ॥ సీ ॥
యజ్ఞంబులకుభోక్తయగు దేవుఁడెవ్వఁడు తపములకెవ్వఁడు దైవ
వమంత్రు । సారిదిజీవులకెల్ల సుహృదుఁడేదేవుఁడు సర్వలోక
ములకు స్వామియెవ్వఁ । డెవ్వఁడు సర్వజ్ఞుఁడిందిరానాయకుం
డెవ్వనియంశాంశ మీజగంబు । బ్రహ్మాదివందిత పదపద్ముఁడెవ్వఁ
డు భువన జాలములందుఁబూర్ణుఁడెవ్వఁ। డెవ్వఁడీలోకముల కెల్లవి
ద్ధచరితుఁ। డెవ్వఁడాచ్ఛాదనంబగునింతటికిని। నట్టిమహనీయుతరుఁ
దనయాత్మలోన । నెఱిఁగి మోక్షంబునొందు యోగీశ్వరుండు॥
ఇది సన్న్యాసయోగంబను పంచమాధ్యాయము.

షష్ఠాధ్యాయము.

వ॥ శ్రీభగవంతుండిట్లనియె॥మ॥ అనఘాత్మా! గతసర్వకర్మ
ఫలుఁడై యచ్ఛిన్న యోగంబుతో । ననయంబున్ గరణీయ కర్మ
నిచయంబర్హంబుగాఁజేయువా । వినుతాచారుఁడు కర్మియైనఁబ
రగున్ విఖ్యాత సన్న్యాసియై । వినుమాయోగము దానమున్
విడుచునవ్విప్రుండు సన్న్యాసియే ॥ గీ ॥ ఎద్ది సన్న్యాసమన
భూమి నెన్నఁబడియె। నదియెయోగంబుగాఁజూడు మార్యవర్య ।
సకలసంకల్ప సన్న్యాసశాలిగాక । యోగిగానేరఁ డాతఁడు
యోగివృషభ ॥ వ ॥ హృదయంబునందు ధ్యానంబుచేత శ్రీవాసు
దేవుసాక్షాత్కారం బపేక్షించు మునీశ్వరునకు వేదోక్తకర్మం
బుఁజేయవలయు. హృదయంబునందునతని సాక్షాత్కారంబు గ
లిగిన యోగీంద్రునకుఁగర్మోపశాంతి గావలయు॥ గీ॥ ఎప్పుడెప్పు
డువిషయ భోగేచ్ఛమాను। నెప్పుడెప్పుడు కర్మంబులెడలఁజేయు।

నపుడె యోగాధిరూఢుఁడై యలరుచుండు । సర్వసంకల్పముల తోడ జాగుమాని॥ వ॥ మఱియుఁబురుషుండు వివేకయుక్తంబగు చిత్తంబుచేత జీవునినుద్ధరింపందగుంగాని యధోగతిం బడఁద్రోయఁదగదది యెట్లన్నఁజిత్తంబు దుర్విషయంబులందుఁ బ్రవర్తించి జీవుని ముకుఁద్రాటఁ బసరంబునీడ్చిన చందంబున నీడ్చికొనిపోయి నరకంబునొందించు. సత్కర్మకర్తయైన జీవునికి మోక్షంబు సంపాదించుంగావున జీవునకుఁ జిత్తంబు శత్రుండునయ్యె నది యెట్లన్న దుష్కర్మకర్తయై పుణ్యలోకంబునకు జీవునిదూరస్థుని జేయుంగావున॥ క॥ జీవునికి మనము బంధుఁడు । జీవునిచే మానసంబు జితమైనతఱిన్ । జీవునికి మనము శత్రుఁడు । జీవునిచే మానసం బజితమైనతఱిన్॥ గీ॥ జ్ఞానవిజ్ఞాన సంపూర్ణమానసుండు । స్వర్ణమృత్పిండ పాషాణసదృశబుద్ధి । నలరు జీవుండువిజితేంద్రియత్వశాలి । యోగియంచును బుధులెన్నఁనొప్పుచుండు॥ గీ॥ బంధుమిత్రులయందును బాపపుణ్యు । లందుదాసీనసద్వస్తులందునరిసు । హృత్తులందునుసమత వర్తించువాఁడు । యోగులందు విశిష్టుఁడైయొప్పుచుండు॥ వ॥ యోగీశ్వరుండు నిరంతర సమాధియుక్తుండై యేకాంతవాసియై సంగశూన్యుండై నియమింపఁబడిన మనోదేహంబులు గలవాఁడై కాంక్షారహితుండై ప్రతిగ్రహశూన్యుండై ప్రవర్తింపుచుండు॥ గీ॥ శుద్ధమగు దేశమునఁగుశస్తోమమునిచి । దానిపై మంచియజినంబుదానిమీఁద । వస్త్రమిడియాసనము సేయవలయు మిగులఁ । బొడవునీచంబుఁగాకుండఁబురుషవృషభ॥ గీ॥ అట్టియాసనంబునందుఁ బ్రవేశించి । మనము నింద్రియములుమట్టుపఱిచి । యిష్టసిద్ధికొఱకు నేకాగ్రచిత్తుఁడై । యోగ మభ్యసింపుచుండవలయు॥ వ॥

మఱియుఁగాయశిరో గ్రీవంబులు మూలాధారంబు మొదలుకొని
శిరః పర్యంతంబుగా సమత్వంబున నిలుపుచు స్థిరచిత్తుండై
చలింపక బ్రహ్మధ్యానపరుండై నాసికాగ్రంబర్థ నిమీలితనేత్రంబు
లంజూచుచు దిక్కు లంజూడకుండవలయు॥ సీ ॥ ఘనశాంతమాత్మ
లోఁగలిగి బ్రహ్మమునందు యుక్తుఁడై యోగి తానుండవలయు
మనము చాంచల్యంబుమాన్పి బ్రహ్మమునందు యుక్తుఁడై యోగి
తానుండవలయు । బ్రహ్మచర్య వ్రతపరత బ్రహ్మమునందు యు
క్తుఁడై యోగి తానుండవలయు । భయమించుకయు లేక బ్రహ్మం
బునందున యుక్తుఁడై యోగి తానుండవలయు। యోగి నాయం
దు మదినిల్పియుండవలయు । యోగి తత్పరబుద్ధితోనుండవలయు।
యోగియోగంబు నేమఱకుండవలయు।విజయ సంగ్రామ సంభృత
విత్తవిజయ॥ గీ॥ఎపుడుఁజిత్తంబుఁబరమాత్మ నెసఁగఁగూర్చి। నియత
మానసవృత్తి చేనిలిచియుండి। నేఁబ్రవర్తించు నిర్వాణనియమము
లను। యోగివర్తించు సంసృతిత్యాగియగుచు॥ క ॥ కేవలబహ్వాశి
ని మఱి। కేవలనీచాశనునిని గేవలనిద్రుఁ। గేవలజాగరశీలుని। భా
వింపఁగయోగమేల ప్రాపించుభువిఁ॥ గీ॥ తగినయాహారవిహారణ
తత్పరతను। దగినజాగరనిద్రలఁదగినయట్టి। కర్మచేష్టలవర్తింపఁగ
డఁగువాని। యోగమెందుల దుఃఖంబునొందకుండు॥ గీ ॥ ఎపుడుని
యమితమానసంబీశునందు । నుపగతంబైనవిస్ఫూర్తినొందుచుం
డు। నెపుడుకామంబులందెల్లనిచ్ఛమాను । నపుడెయుక్తతముండ
యియలరుచుండు॥ గీ॥ వాతరహితమగుచు వర్తిల్లుగేహంబు। నం
దువెలుఁగుదీపమట్టులెపుడు। నియతచిత్తుఁడగుచు నిర్మలాత్మకుఁడై
న। యోగయుక్తపురుషుఁడొప్పుచుండు॥ గీ॥ ఎవనిచిత్తంబుస్వాధీ
నమైనయుచుండు। యోగసేవనుబ్రహ్మసంయుక్తమగుచు। నెవఁడు

చిత్తంబుచే బ్రహ్మనెసఁగఁజూచు । నధిక సంతుష్టుఁడై పరమాత్మ
యందు॥గీ॥ బుద్ధిచేతగ్రహింపఁగాఁబోలునట్టి । యింద్రియాతీతమ
గుసుఖంబెఱుఁగుచుండు। నందుయోగియుఁజలనంబునొందకుండు।
నాత్మతత్త్వపరిజ్ఞానమలవరించి॥ గీ ॥ అరయనేలాభ ముందిననం
తకంటె। లాభమధికంబు లేమి దలంపఁబడును। జిత్తమందును మ
గ్నతఁజేసినపుడు। శీతవాతాదిదుఃఖముల్ చెందకుండు ॥ గీ ॥ ఎం
దుదుఃఖపరిప్రాప్తియెసఁగకుండు। నదియెయోగంబుగానీవు మది
నెఱుంగు। మట్టియోగంబు నిశ్చలితాత్మ చేత। నభ్యసింపుమునియత
ప్రయత్నమునను॥ గీ॥ ఆత్మసంకల్పములవల్లనంకురించు । సర్వకా
మంబులనుద్రోచిసంతతంబు। మనముచేనింద్రియమ్ములమగుడఁబట్టి।
యోగమభ్యాసమొనరింపుచుండవలయు॥ గీ ॥ బుద్ధిచేతను ధైర్యం
బుపొసఁగఁబట్టి। మెల్ల మెల్ల నెయోగంబు మెలఁగఁజేసి। యాత్మసం
స్థంబుగామనమలవరించి। చింతమదిలోన నొకింత చేర్పవలదు ॥
గీ॥ చంచలస్ఫూర్తివర్తిల్లుచపలచిత్త। మెప్పుడెప్పుడుచలితమై యె
ప్పుడప్పు। నప్పుడప్పుడపోసికనడఁగఁబట్టి । యాత్మవశముగఁజేయు
చున్నతఁడుయోగి॥ గీ॥ శాంతచిత్తునివీతరజస్కుమిగుల।బ్రహ్మభా
వనపరుఁడైన ప్రాజ్ఞతముని।విగతకల్మష నత్యంతవిమలచరితు।ను
త్తమంబగుపరసౌఖ్యమొందుఁబార్థ॥వ॥నిరంతరంబు పరమాత్మునం
దుమనంబుఁజేర్చి విగతకల్మషుఁడయి వర్తించు యోగీశ్వరుండుస
త్కర్మంబులయందు నాయాసంబులేక బ్రహ్మసాక్షాత్కారజన్యం
బగుసుఖంబుననుభవించు॥ గీ॥సర్వభూతస్థుఁగానన్నుఁజర్చ సేయు।
సర్వమెప్పుడునాయందు జరగఁజూచు।యోగయుక్తాత్ముఁడయినట్టి
యుత్తముండు। సర్వభూతంబులందును సమదృశుండు॥ గీ ॥ సర్వ
విశ్వంబునాయందుసమతఁగాంచు । సర్వవిశ్వంబునను నన్ను సమ

తఁజూచు। నతనికెప్పుడునేను దృశ్యతవహించి। నతనినాలోనఁగృ
పచేతనలరఁజూతు॥ వ॥ మఱియు సర్వభూతస్థితుండనగు నన్ను
నన్యదేవతాభజనంబువర్జించి పరబ్రహ్మంబుగా నేకబుద్ధిభజియిం
చుయోగీశ్వరుండు సత్కర్మంబులయందు వర్తించెనేమి వర్తింపక
యుండెనేమి నాయందువర్తించు ॥ గీ ॥ తోడరిసట్టి సౌఖ్యదుఃఖ
ముల్ తనకెట్టు। లట్లకాదెపరులకనుచుఁదలఁచి। సకలజంతుదేహ
చయమును దనదేహ। మెట్టులట్లుచూచుసిద్ధయోగి॥ వ॥ అనినవిని
యర్జునుండిట్లనియె. మధుసూదనా! నీచేతఁజెప్పంబడిన యోగంబు
నమనంబునుస్థిరంబుసేయశక్యంబుగాదదియెట్లన్నఁ జిత్తంబుచంచ
లస్వభావంబుగావున॥ గీ॥ అంగసంక్షోభబలవంతమధికదృఢము ।
చంచలంబుగదా మానసంబు కృష్ణ! । దీని నిగ్రహకర్మంబు మాన
రాదు। గాలియనుమూటగట్టఁగాఁగానికరణి॥వ॥ అనినశ్రీభగవం
తుండిట్లనియె॥ గీ॥ సంశయములేదుపార్థనీశంకయేల। దుర్లభంబ
గు చలనంబుఁద్రోచిపుచ్చు। ప్రబలవైరాగ్యమహిమనభ్యాసమున
ను। మనముఁగుదిరించవచ్చుసాధనముఁజేసి॥ గీ॥ నియతచిత్తుఁడు
గాలేని నీచమతికిఁ। బొందరాకుండుయోగంబుపుడమిలోన। నియ
తచిత్తుఁడు యోగంబునిర్వహింప । శక్తుఁడగునిర్మలోపాయసా
ధ్యమున॥ వ॥ అనినవినియర్జునుండిట్లనియె ॥ గీ ॥ శ్రద్ధతోఁగూడ
యోగంబుసంగ్రహించి। మనము యోగంబువల్లను మగుడఁజేసి ।
విగళితాభ్యాసుఁడగుచును వెలయుయోగి। సిద్ధిలేకయేగతియెట్లు
చెందుఁగృష్ణ॥ వ॥ మఱియు సామాన్యపురుషుండు కొంతకాలంబు
కర్మంబులుచేసి వాసుదేవార్పితంబు సేయనికతంబున స్వర్గదూ
రుండును మఱియుఁగర్మములుసేయక సన్న్యాసియై యభ్యాసవై
రాగ్యశూన్యుండునునై యోగభ్రష్టుండయినకతంబున మోక్షదూ

రుండునైయుభయమార్గంబులఁబ్రతిష్ఠలేక మూఢుండై ఛిన్నంబై
నమేఘంబుమేఘాంతరంబునొందక నడుమ నాశంబునొందిన చం
దంబున నెట్లు నాశంబు నొందకుండు॥గీ॥ ఈమహాసంశయమునా
కు నేర్పరించి। తెలుపుటకు నీవెకానియో దేవదేవ। నీకు మిక్కిలి
యగువారినే నెఱుంగ। జరతరాశేషసంశయచ్ఛేదివీవు॥వ॥ అనినవి
ని శ్రీభగవంతుండిట్లనియె॥వ॥అర్జునా! నీవుచెప్పిన సామాన్యయో
గికీలోకంబునను బరలోకంబునను భ్రష్టత్వంబులేదు. పుణ్యకర్మం
బులుచేసినవాఁడొకానొకండును నరకంబునొందఁడు॥ గీ॥ పుణ్య
కర్ములలోకముల్పొంది సుఖము। శాశ్వతంబగువర్షముల్ సలిపి పి
దప। యోగమున భ్రష్టుఁడైనట్టి యోగవరుఁడు। శుద్ధసంపన్నగృ
హముల నొరిదిఁబుట్టు ॥ గీ ॥ ఇట్లుగాదేనివిధియుక్తినెసఁగునట్టి।
యోగివర్యులకులములనుద్భవించు। నిట్టిజన్మంబు దుర్లభంబెవరికై
న। యోగులకుఁగాకభువిలోనయోధవర్య ॥ గీ ॥ భద్రయోగకిమా
ఱటభవమునందుఁ। పౌర్వదైహికయోగంబు ప్రబలమగును। మ
హితవరయోగసిద్ధికిమరలి మరలి। మాఱుదేహంబులందునుమరలు
చుండు॥ గీ॥ పౌర్వికాభ్యాసమున సిద్ధిఁబడయ లేక। యతిశయంబు
గనవశనందెనేని। బ్రహ్మజిజ్ఞాసచేఁజాలఁబరగుఁగాని। కర్మచయ
ములచేతఁదాఁగట్టుపడఁడు॥ గీ॥ యత్నమునయోగసంగ్రహమమ
రఁజేసి। దోషములఁబాసిసంసిద్ధిదొడరువాఁడు। పెక్కుజన్మంబు
లందైనఁబెనఁగిపెనఁగి। వెనుక నిర్వాణపదమున వెలయుకున్నె॥
గీ॥ తపసికన్ననుయోగిదాధన్యతముఁడు। జ్ఞానికన్నను యోగిస
న్మానయుతుఁడు। కర్మికంటెను యోగిసగౌరవుండు। కానసీవును
యోగివిగమ్ముపార్థ ॥ గీ ॥ సర్వముఖ్యమైనయోగీశచయమునందు।

నంతరాత్మను నాయందునలరఁగలిపి। శ్రద్ధచేతను నా సేవ సలుపున
తఁడు। సతతయోగోత్తముఁడునాకు సమ్మతుండు॥

ఇది సన్న్యాసయోగంబను షష్ఠాధ్యాయము.

సప్తమాధ్యాయము.

వ॥ శ్రీభగవంతుండిట్లనియె.॥ గీ॥ నన్ను నెఱిఁగెడి జ్ఞానంబు నాదుయోగ। మనఘ నాయందు నేచిత్తమమరియుంట। నన్ను నఱియాశ్రయించుట నమఁడ సేకుఁ। జెప్పెదను సంశయంబింత చెందకుండు॥ గీ॥ జ్ఞానమను దానివిజ్ఞానసహితముగను। విమలమతి నీకుఁ జెప్పెదవిస్తరించి। యెద్ది యెఱిఁగిన బ్రహ్మలు నెఱుఁగఁదగిన। యర్థమేమియులేకుండునట్టిదాని॥ గీ॥ వేలసంఖ్యలలోపల వెదకి చూడఁ। జిత్తనియతికియత్నంబు సేయునొకఁడు। వారిపెక్కండ్రలోపల వెదకి చూడ। గట్టిగా నన్ను నెఱిఁగెడి ఘనుఁడొకండు॥ గీ॥ అవని జలమును వాయువు నాకసంబు। నగ్నియును బుద్ధిచిత్తమహంకరణము। లనఁగ నెనిమిది భేదంబులయ్యెవంద్రము। ప్రకృతి యిరువదినాలుగై పరగునవియు॥ వ॥ ఈ చతుర్వింశతితత్త్వాత్మకంబగు వాయువు నాకసంబగ్నియను ప్రకృతికంటెఁబరంబగు జీవప్రకృతిగలదు. దానిచే జగంబు చేతనంబై ప్రవర్తిల్లు॥ గీ॥ ఇట్టి ప్రకృతులు రెండును హేతువులుగ। బ్రభవమొందును భూతసర్గంబు తెలియ। నెలమిఁబుట్టించుటకు దాని నేర్చుటకును। గారణము నేనె సందేహకలనవలదు॥ గీ॥ నేనెకర్తను నాకంటె నెసఁగనొకఁడు। పార్థ యీవిశ్వసృష్టికిఁబరగలేఁడు। కూర్చి విశ్వంబు నాయందుఁగూడియుండు। మణులు సూత్రంబునందున మలసినట్లు॥ వ॥ మఱియు జలంబులఁదలిరసంబును సూర్యచంద్రులయందలి ప్రభయును వేదంబులయంద

లి ప్రణవంబును నాకసంబునందలి శబ్దంబును బురుషులయందలిపౌ
రుషంబును గ్రమంబున నేనె కానెఱుంగుము॥ గీ॥ భూమియందలి
సౌగంధభూతియేన। యగ్నియందలి కాంతియనలర నేన। దేహ
ధారులజననసంస్థితులు నేన। తపసులందలియుత్కృష్టతపము నేన॥
గీ॥ బుద్ధిమంతులయందలిబుద్ధి నేన । తీవ్ర తేజులయందలి తేజమేన।
నిఖిలభూతంబులకు నెల్ల నిత్యమైన । బీజమును నేన తెలియుము పృ
థులశౌర్య॥ గీ॥ కామరాగాదివర్జనకలితమైన । సత్యసంపన్నులం
దలి సత్యమేన। ధర్మహానికిఁదలఁకెడుధర్మమేన । కామమనఘాత్మ
నేన కాఁగనుము మదిని॥ వ॥ మఱియు సాత్త్వికంబును దామసంబు
ను రాజసంబును నావలన నుత్పన్నంబులయ్యె నట్టిసత్త్వరజస్త
మోగుణంబులు నాయధీనంబులై ప్రవర్తించుఁగాన నేను జీవునిం
బోలి వానికధీనుఁడను గాను॥ గీ॥ మూఁడు గుణముల చేతను మొన
సి విశ్వ। మఖిలమును మోహితంబునై యలరుచుండు । నవ్యయుం
డును గుణములకన్యతముఁడు।నైన ననుఁగాన లేరు మోహమునఁ
జేసి।గీ॥ దైవకృతమై జగంబులోఁదనరుచున్న। మాయ త్రిగుణాత్మ
కంబది మామకంబు। దాటుటకు దుస్తరము దాని దాటువారు । నా
దుభక్తులు జలధిని నావఁబోలి॥గీ॥ దోషకారులు మూఢులు దుష్ట
జనులు । దైన్యభావసమాశ్రితుల్ దర్పయుతులు । నాప్రవృత్తికి
లోనుగానడువరనఘ । మాయ నపహృతవిజ్ఞానమతులు గాన॥
గీ॥ కొందఱార్తతతోనన్నుఁగొలుచువారు । కొందఱధ్యాత్మవిద్య
కై కొలుచువారు। కొందఱర్థార్థులైనన్నుఁ గొలుచువారు। కొంద
ఱిలజ్ఞానులైనన్నుఁగొలుచువారు॥ గీ॥ వీరిలోపలసుజ్ఞాని వెలయ
ఘనుఁడు। భక్తియోగంబుగలిగిన భద్రమూర్తి। వానికేను బ్రియుం
డను వాఁడు నాకుఁ।బ్రియుఁడు మిక్కిలి భక్తిచేఁ బెద్దగాన॥ వ॥మ

ఱియు నార్తుండై నన్నుభజియించువాఁడును నర్థార్థియై భజియించువాఁడును జిజ్ఞాసులై భజియించువారును మోక్షేతులైయుందురు విశేషించియు ననపేక్షుండైనజ్ఞానిమదీయశరీరంబుమాడ్కి నుప్రియుండైయుత్తమగతినైన నన్నుఁబొందు॥ గీ॥ పెక్కుజన్మంబులందును జేర్చి పేర్చి । భక్తియోగంబు మదిలోనఁబడయఁజేసి । యఖిలజగములు హరికళయనుచుఁగాంచు। నామహాత్ముఁడు దుర్లభుఁడనఘచరిత॥ గీ ॥ కామములచేతఁజాలభంగంబునొంది । యన్యదేవతారక్తులై యలరుచుందు। రాదిజన్మంబునందు వారట్టివార। కానఁద ద్దేవభక్తులుగలిగియుండు॥గీ॥ ఎవ్వరెవ్వరేయేవారినెలమిఁగొల్తు । రధికతరమైన శ్రద్ధచేనట్టివారి। శ్రద్ధత ద్దేవతలయందు జరగఁజేయుఁ। దలఁతుదేవతలెల్ల నాకళలుగాన॥ గీ॥ శ్రద్ధచేతను దెల్లగా జరపినట్టి। దేవతారాధనముచేతఁదృప్తిఁబొంది। వారలకుఁజాలఫలమిచ్చువాఁడనేన। దైవతావళినాదగుతనువుగాన॥ గీ॥ అంతఁదత్ఫలజాలంబు నధిగమించు। నల్పమేధసులగు వారలనఘచరిత। దేవతలఁ బొందుదురు సుర్వైదేవయాజు। లనఘమద్భక్తిపరుఁడునన్నధిగమించు॥ వ॥ మఱియు బుద్ధివిహీనుండగు దురాత్ముండు తనభావంబున నన్నుఁబరబ్రహ్మంబనియును నవ్యయుండనియు నత్యంతోత్తముండనియును నెఱుంగంజాలక రామకృష్ణాద్యవతారంబుల దేహధారి మాత్రంబులుగ దేవతాంతరంబులుగఁ దలంచు ॥ గీ॥ అజుఁడనవ్యయమూర్తినై యలరునేను। యోగమాయావృతుండనై యొరులచేతఁ। జూడఁబడకుందు మూఢుండు శూన్యహృదయుఁ। డనఘ మిక్కిలి నన్నులోనరయలేఁడు॥గీ॥ తొల్లిమృతిఁబొందినట్టి జంతువులనెల్ల। వర్తమానంబులగువాని వచ్చువాని। నేనెఱుఁగుదుఁగాని నన్నెట్టిజంతు। వైననెఱుఁగంగలేదు మ యాబ

లమున॥ గీ॥ కాంక్షచే ద్వేషబుద్ధిచేఁగలుగునట్టి। ద్వంద్వమోహం బుచేఁగాదె తెలుచుగాఁగ । జన్మమరణాదిసుఖదుఃఖసంకులంపు సర్గమునుబొందఁజొచ్చును జంతుచయము॥ గీ॥ పుణ్యకర్మతఁబాపంబుఁబొలియఁజేసి । ద్వంద్వమోహంబుఁదమలోనఁదగులనీక । దృఢతమవ్రతయుక్తులైదినదినంబు। భజనమొనరింపుదురునన్ను భక్తిపరులు॥ వ॥ మఱియు జరామరణంబులు పోవుకొఱకు నన్నాశ్రయించి నియతచిత్తులైన జ్ఞానయోగులను గర్మయోగులను నెఱుంగుము॥ గీ॥ సాధిభూతాధిదైవంబు సాధియజ్ఞ । మనుచునన్నునెఱుంగునయ్యార్యతముఁడు । మరణకాలమ్మునను నన్నుమఱవకుండు। యోగయుక్తుండుభక్తియోగోత్తముండు॥

ఇది పరమహంస విజ్ఞానయోగంబను సప్తమాధ్యాయము.

అష్టమాధ్యాయము.

వ॥ అనినవిని యర్జునుండిట్లనియె ॥ గీ ॥ బ్రహ్మమెయ్యది యధ్యాత్మభావమెద్ది । కర్మమెయ్యదిపలుకుము కమలనయన । కృష్ణ యధిభూతమెయ్యది కేవలముగ । వానిఁదెలియంగఁజెప్పుమా వరుసనీవు॥ వ॥ మఱియునీశరీరంబునందు నధియజ్ఞంబననెయ్యదిప్రవర్తిల్లుఁబ్రయాణకాలంబున నియతచిత్తులైన మహాత్ములచేత నెట్లుతెలియఁబడుదువు తెలుపవేయని యడిగిన శ్రీభగవంతుడిట్లనియె ॥ గీ ॥ అక్షరంబుపరబ్రహ్మ మనఁగనొప్పు । జీవుఁడధ్యాత్ముఁడను పేరఁజెప్పఁబడును । భూతములుచేయు యజ్ఞముల్ పుణ్యచరిత । కర్మనామంబుచేఁబలుకంగఁబడును ॥ గీ ॥ అనఘయంత్యంబు నందునన్ననుసరించి । దేహమునుబాసి పోయెడి దేహియపుడు । బ్రహ్మపదమగుభావంబు పరగఁజెందు । సందియములేదు దీ

నికిసవ్యసాచి ॥ గీ ॥ వెలయుదేహంబువిడుచు నవ్వేళ ననఘ। బాధితంబైనతలఁపునఁబాయునెద్ది । యాశరీరంబుసంప్రాప్తముగును గానఁ । దొలుత మద్భావకుండైనఁద్రోచిచనఁడు॥ వ॥ మఱియు సర్వకాలంబునందును యుద్ధంబునందును నన్నుఁదలపోయుచుండుము. నాయందు మనోబుద్ధులు దగులంజేసి యోగయుక్తినుండితేని నన్నుంజెందెదవు. సంశయంబులేదు ॥ గీ ॥ అనఘయభ్యాసయోగంబు నధిగమించి । చిత్తమన్యంబు మీఁదను జెందనీక । పరమపురుషుఁదలపోయుపావనుండు । బ్రహ్మమును జెంది యెన్నఁడుఁబాయకుండు ॥ వ ॥ మఱియుసర్వజ్ఞుండును బురాణపురుషుండును శాసించువాఁడును నణువుకంటెనణువును సర్వంబునకుఁ బోషకుండును నచింత్యరూపుండును నాదిత్యవర్ణుండును దమోదూరుండునునై నన్ను స్మరించువాఁడు ॥ గీ ॥ మరణదశయందు నామీఁదమనసునిలిపి । విమలతరభక్తియుక్తుఁడై బొమలనడుమఁ । బ్రాణముల్ చేర్చి మృత్యువుఁబాయఁదోలి । బ్రహ్మమగు దివ్యపురుషునిఁబడయుననఘ ॥ గీ ॥ వేదవిదులక్షరంబన వెలయునెద్ది । యతిజనంబులు వసియింపనలరునెద్ది । యద్దికాంక్షింతురధ్యాత్మమెఱుఁగువారు । తత్పదంబును జెప్పెదఁదనరవినుము॥ గీ॥ సర్వదేహస్థరంధ్రముల్ సంయమించి । మనముహృదయంబునందును మరుగఁజేసి । ప్రాణమును బ్రహ్మరంధ్రంబుఁబరగఁజేర్చి । యోగధారణమొందును యోధుఁడగుచు ॥ గీ ॥ బ్రహ్మమైనట్టియోంకారపరమమంత్ర । ముచ్చరింపుచు నామూర్తినొనరఁజూచు। నరుఁడు దేహంబువిడిచి యనంతరంబ । పరమసద్గతిఁజెందును బాండవేయ ॥ గీ ॥ చిత్తమన్యంబునందును జెందకుండ । నిత్యమునునన్నుఁదలపోయునిర్మలులకు । యోగభావనఁబాయనియుత్తమున

కు । నేనుమిక్కిలి సులభుండనిజముపార్థ ॥ వ ॥ మఱియుమత్స్వం బంధంబయినపరమగతిఁబొందిన మహాత్ములు దుఃఖాశ్రయంబును శాశ్వతంబునునగు పునర్జన్మంబునొందరు ॥ గీ ॥ బ్రహ్మలోకాది లోకసంప్రాప్తులయ్యు । మరలుదురుకాదెపుణ్యముల్ మానినపుడె । విష్ణులోకనివాసులై వెలయువారు । మగుడిజన్మంబునకురారు నూన్యచరిత॥ వ॥ మఱియుఁగృతత్రేతాద్వాపరకలియుగంబులు గూడియొక మహాయుగంబయ్యె నట్టిమహాయుగంబులు వేయిచనఁబ్రహ్మదేవునకు నొక్కదినంబయ్యెనంతియాకాలంబు రాత్రియై వర్తిల్లు. ఇట్లుతని దివారాత్రంబుల కాలంబులుమహాత్ములెఱుంగుదురు ॥ గీ ॥ జంతువులు బ్రహ్మదివమునజననమొంది। రాత్రివచ్చిన యప్పుడు ప్రళయమొందుఁ । బరగనవ్యక్తమనియెడి పదమునందుఁ । బుట్టుటయుఁగ్రమ్మఱనువాని పొలియుటయును ॥ గీ ॥ జంతువులు బ్రహ్మదివమున సంభవించి । పురుషవర! రాత్రియందును బొలిసిపొలిసి । కర్మపరతంత్రవృత్తిచేఁ గ్రమ్మఱంగ। బుట్టుచుండు నిరంతరంబుగజగములు ॥ వ ॥ మఱియుఁబరమపురుషుండగు వాసుదేవుండు ప్రకృతికంటెఁబరుండును దద్వ్యతిరిక్తుండును జక్షురాద్యగోచరుండును సనాతనుండును జరాచరప్రళయంబునందుఁ దాను లయంబునొందనివాఁడునై ప్రవర్తిల్లు॥ గీ ॥ అక్షరంబును నవ్యక్తమనఁగనొప్పు । పరమగతిసంజ్ఞతోడను బరగువాఁడు । పొందిమరలంగరాని యాపుణ్యపదము । ననఘువాయదిగాఁజూడుమాదరమున ॥ గీ ॥ ఏమహాత్మునితోనుండునీప్రపంచ । మేమహాత్మునిచే వ్యాప్తమీప్రపంచ । మట్టిపురుషునిఁబొందుటకనఘచరిత । పరమమగుసాధనము లేదుభక్తిదక్క ॥ క ॥ ఏకాలంబున యోగులు । ప్రాకటముగమరణమొంది రారెవ్వేళన్ । వ్యాకుల

తఁజచ్చివత్తురు । నీకా కాలములు తెలియనే నెఱింగింతుఁ ॥ వ ॥ మఱియుమకరసంక్రాంతిమొదలుకొని మిథునాంతంబుగానుత్తరా యణమనంబడును; అయ్యయనంబుదైవతంబు; తదయనంబున శుక్లపక్షంబున దివంబువమృతుండయిన బ్రహ్మవిదుండగు యోగీశ్వ రుండు పరబ్రహ్మస్థానంబునకుంజనియెడి మార్గంబుననగ్నియుఁగిర ణంబులుగల సూర్యుండును దివాభిమానిదేవతయు శుక్లపక్షాభి మానదేవతయుఁబ్రకాశ మానంబులై యుండనిట్లుచని బ్రహ్మ స్థానంబునొంది పునరావృత్తిరహిత శాశ్వతుండైయుండు ॥ గీ ॥ చంద్రదైవతంబు సమధికధూమంబు । నసితపక్షనిశియుననఁగ మించు । దక్షిణాయనమునధర్మాత్ముఁడగుయోగి । చచ్చిమగిడి వచ్చు జన్మమునకు ॥ వ ॥ వినుమీశుక్లకృష్ణమార్గంబులు జగంబు లకు శాశ్వతంబులు వీనియందు శుక్లమార్గంబుచేతననావృత్తి యుఁ గృష్ణమార్గంబుచేతఁ బునరావృత్తియుఁగలిగి వర్తిల్లు ॥ గీ ॥ ఇట్టిరెండుజగములెఱిఁగిన యోగీంద్రుఁ । డాశపడఁడు స్వర్గ మధిగమింప ।. నట్లుగాననీవు నఖిలకాలములందు । యోగవృత్తి చేతనుండుపార్థ ॥ ఉ ॥ వేదములన్ మఖంబులనువిశ్రుతదానత పంబులన్ సమ । త్పాదితమైనపుణ్యము నధఃకరణం బొనరిం చుయోగియ । య్యాదిమపూరుషోత్తము నిజార్థము నెమ్మదిసం గ్రహించినిర్భేదనలేక యార్యమగువిష్ణు పదంబును జెందునర్జునా॥

ఇది యక్షరపరబ్రహ్మయోగంబను నష్టమాధ్యాయము.

నవమాధ్యాయము.

వ ॥ శ్రీభగవంతుండిట్లనియె॥ గీ॥ గుహ్యతమమిది మిక్కిలి కోరితెలియ । జ్ఞాన విజ్ఞాన కలితమైజరగునీకుఁ । దెలియఁజెప్పె

దనేదానిఁదెలిసితేని । యశుభములఁబాయఁగలవసూయావిదూర॥ వ ॥ మఱియు విద్యలకురాజును గుహ్యంబులకురాజును బవిత్రంబును నుత్తమంబును బ్రత్యక్షఫలంబును ధర్మపరంబును సుకరంబుగాఁజేయవచ్చునదియునై ప్రవర్తిల్లు ॥ గీ ॥ ఇమ్మహాధర్మగతియందునెవ్వరేని । శ్రద్ధతోడుతఁబాసినజాడ్యపరులు । వారునన్నుఁబొందఁజాలక వనటచేత । మృత్యుసంసారపథమున మెలఁగుచుండ్రు॥ గీ ॥బ్రహ్మమైనట్టినాచేత బ్రహ్మసృష్టి। రక్షితంబయివ్యాప్తమై రహినిబొందు । భూతముల కెల్లఁగారణభూతమైన । కార్యముల భూతములయందుఁగలుగనెపుడు ॥ వ ॥ మఱియు నాయందు భూతంబులును, నేనయది గావునమదీయంబగు భూతవ్యాపకత్వంబును, భూతంబులరక్షించు వాఁడనయ్యు నహంకారయుక్తుండగు జీవునింబోలి నిరహంకారుండగు నేను భూతంబుల యందునుండు వాఁడఁగాను ॥ గీ ॥ నింగియందును నాధైన నియతితోడ । విపులవాయువుపూర్ణమై వెలయునట్లు । సకలభూతచయంబును సంతతంబు । న్నాదుదుర్దమ తేజంబు ననువసించు॥గీ॥ ప్రాణిజాలంబునాదగు ప్రకృతియందు । సంగతంబగుఁ గల్పాంత సమయముననను । దిరుగఁగల్పాదియందు నుద్దీపితముగఁ । జేయుచుండుదు నీభూతసృష్టిఁబార్థ ॥ వ ॥ వినుము నేనుమదీయంబగు ప్రకృతి నధిష్ఠించికల్పాంతంబులందు లీనంబులైన చతుర్విధసృష్టిఁదదీయపూర్వ కర్మానుసారంబుగఁజేయుచుండుదు ॥ గీ ॥ విశ్వసృష్ట్యాదికర్మముల్ వెలయు నన్ను।బద్ధుఁగాఁజేయఁజాలవు పాండవేయ । దానియందును నేనుదాసీనుఁబోలి । యుండుదును జువ్వెయాసక్తినుజ్జగించి ॥ గీ ॥ ప్రకృతినాదగు నధ్యక్షభావమునను । విశ్వసృష్టమొనర్చుచు వెలసెఁగాడె । యనఘ యదికార

ణంబుగానఖిలజగము । నుఱుతరంబుగ వర్తింపుచుండు నెపుడు॥
గీ॥ మూఢులైన మనుష్యులు మోహమంది । నన్నెఱుంగరు పరుఁడైన నాథుఁడనుచు । భక్తజనరక్షణమునకై పొందఁ దేయ । మానుషాకారమును బొంది మలయుకతన ॥ వ॥ వినుము నా కంటె నన్యదేవతలు శీఘ్రఫలదులని మోఘాశులును మద్విముఖత్వంబున మోఘకర్ములునుగుతర్కంబులచేత మోఘజ్ఞానులును, చపలాత్ములునైన మూఢాత్ములు రాక్షసియును నాసురియునయిన మోహకర్మప్రకృతినాశ్రయించిన వారైన నన్నెఱుంగరు॥ గీ॥ దైవియైనట్టి ప్రకృతిచేధన్యులగుచు । వెలయుచుండు మహాత్ములు విశ్రుతముగ। నవ్యయుండును భూతాదియైననన్ను। భజనమొనరింతు రెపుడన్య భజనముడిగి॥ ఉ॥ కొందఱు కీర్తన ప్రియతఁగొల్తురు నన్ను దృఢవ్రతార్థులై। కొందఱు సేవసేయుదురు కొందఱువందనకర్మతత్పరుల్। గొందఱు యోగయుక్తులయి కోరిభజింతురు భక్తియుక్తి న। స్పందమనస్కులై సుకృతసత్తములందును బాండవోత్తమా॥ వ॥ మఱియుఁగొందఱు జ్ఞానయజ్ఞంబుచేతనన్నేకత్వంబున సహస్రశీర్షుండగు విరాట్పురుషుండనియును, వ్యక్తత్వంబుచేత లక్ష్మీనారాయణాత్మకంబనియును, బహుధాత్వంబుచేత మత్స్యాది చతుర్విధశక్త్యావతారాత్మకంబనియును, విశ్వతోముఖంబుచేత బ్రహ్మరుద్రాది దేవతా సమూహాత్మకంబనియును, నుపాస్తిచేయుచుండుదురు॥ చ॥ క్రతువును విష్ణుపూజనముఁగాల నియుక్తపుఁడై తృకంబులుల్। వితతమహాధ్వరంబులును విశ్రుతమంత్రము లాజ్యముఖ్యముల్। హుతవహుఁడా హుతంబులును నొప్పగ సాధుబుధుండుబుద్ధిచే। సతతమునన్నె కాఁదలఁచు సజ్జన ధీరులు మెచ్చ ఫల్గునా॥ గీ॥ తల్లిదండ్రియు దాత పితామహుండు। వేద్య

పావనమోంకార విసరములును। ఋగ్యజుస్సామములు జగత్త్రిత యములును। నేనకాఁదలఁపోయు మనీషివరుఁడ॥వ॥ మఱియుఁగర్మ ఫలంబును, పోషకర్తయును, నియామకుండును, శుభాశుభద్రష్ట యు, భోగసాధనంబును, హితకర్తయు, స్రష్టయు, సంహర్త యు, నాధారంబును, ఆయుస్స్థానంబును,నిధానంబును, బీజంబు ను, అవ్యయంబును, నేనెగా మహాత్ములెఱుంగుదురు॥గీ ॥ తపనశీ లుండు వర్షప్రదాతసంగ్ర। హితము నమృతంబు మృతమును నె న్నఁదగిన। సత్స్వరూపంబు మఱియునసత్స్వరూప। మేనెకాఁ జూచి ననుఁగొల్చు నిత్యతముఁడు॥సీ॥ వేదవిద్యలచేత వెలయుమ హాత్ములు సోమపానంబున సొబగుమీఱి। పాపసంఘంబుల భస్మ ముల్ గావించు.యజ్ఞకర్మంబుల నలరఁజేసి। స్వర్గలోకమునకుఁజ య్యనమఱియేగి మన్మహనీయ సామర్థ్యమునను। దివ్యభోగంబుల దేవసమానులై రంభాది సంసర్గరతులఁదగిలి। యెంతకాలంబు తత్పుణ్యమేచియుండు। నంతకాలంబు స్వర్గంబు నధిగమించి। క్రీ డసల్పుదురే ప్రొద్దుఁగేవలముగ। నమరలోకంబుఁబొందియునతఘ వర్య॥ గీ॥ ఆమహాత్ములు స్వర్గంబు ననుభవించి। పుణ్యమెల్లను క్షీ ణమైపోయెనేని। మగుడమే తెంతురిమ్మాడిఁ మహినిస్వర్గ। కాము కులు పొందుదురుగతాగతములనఘ॥ గీ॥ అన్యచింతలు మనమున నడరనీక। యోగయుక్తిని ననుఁగొల్చునుత్తమునికి। విమలయోగం బు క్షేమంబు వెలయఁదాల్చి। పోషణము సేయుచుండుదుఁబుణ్య చరిత॥ గీ॥ అన్యదేవతాపూజలననఘచరిత। భక్తియుక్తినిగావిం చు భవ్యమతుల। పూజలన్నియు ననువచ్చిపొందుఁగాని। మోక్ష మియ్యను బరభోగములనుదకఁ॥ గీ ॥ యజ్ఞములకెల్ల భోక్తనై యలరువాఁడ। యజ్ఞములకెల్లఁబ్రభుఁడనై యమరువాఁడ। నేనె

కావుననన్నుగా నెఱుఁగనట్టి। మూఢచిత్తులు పొందరు మోక్షముల
ను॥ వ॥ వినుము దేవతాయాజులు దేవతలను పితృయాజులు పి
తృదేవతలను భూతయాజులు గణాధిపమాతృకా ప్రభృతిభూ
తంబులను బొందుదురు. నన్నుయజించువారు పరమానంద స్వ
రూపంబున నన్నె పొందుదురు॥ క॥ ఫలమైనఁ బుష్పమైనను। జలమై
నను బత్రమైనఁ జంచద్భక్తిన్। వెలయుచునర్పించిననవి। చెలఁగి
గ్రహించెదను బ్రీతచేతస్కుఁడనై॥ వ॥ కావున నీవు సేయు
కర్మంబులును, నీవు భక్షించు భక్షణీయంబులును, నీవు సేయుహు
తద్రవ్యంబులును, నీవు సత్పాత్రులకిచ్చు దాతవ్యవస్తువులును, నీ
వొనరించు తపంబులును, మత్సమర్పితంబుగాఁ జేయుము॥ గీ॥కర్మ
చయ నిర్మితంబులై కడఁగివచ్చు। నురుశుభాశుభముల నెల్లను
జ్జగించి। మహితసన్న్యాసయోగంబు మహిమఁదాల్చి। నన్నుఁ
బొందంగఁగలవు ధన్యత్వమునను॥గీ॥ సర్వభూతంబులందును స
ముఁడనైన। నాకుఁ బ్రియుఁడును విద్వేషినరుఁడు లేఁడు। భక్తితో
డుత ననుఁగొల్చి పరగునట్టి। వారు నావారు నేనునువారివాఁడ॥
గీ॥ అతిదురాచారపరుఁడైన ననన్యదేవ। భజనమొల్లకననుఁగొల్చి
పరగెనేని। సాధుచారిత్రుఁడని వానిఁజర్చసేయు। మధికతరభక్తి
నిశ్చలుండని తలఁచి॥ వ॥ వినుముదురాచారుండైన నరుండు మ
ద్భక్తుఁడయిన శీఘ్రకాలంబున ధర్మాత్ముండై పరమశాంతిఁబొందు.
దీనసంశయంబులేదు. దీనికిఁ గుతర్కవాదులు సందేహింతురని త
లంచితేని నీవు నిశ్శంకుండవై భేరీమృదంగ. కాహళాదివాద్య
ఘోషపూర్వకంబుగాఁ దద్వేదవాదపరులసభకుంజని యూర్ధ్వ
బాహుండవై యత్యంతదురాచారుండయిన నేమి విష్ణుభక్తుఁడుత్త
ముండని ప్రతిజ్ఞసేయుము తత్ప్రతిజ్ఞవలనఁ గుతర్కవాదులును

తరహఁబుమాని నన్నుగురునిగా నాశ్రయింతురు॥ గీ॥ పాపయో
నులు మద్గతిపరులుగాని। స్త్రీలు వైశ్యులు శూద్రులుఁ దేజమెసఁ
గ।దీపితావ్యభిచారభక్తి నిగ్రహించి। పరమగతిఁబొందుదురుచు
న్వపాండవేయ॥వ॥ కావున బ్రాహ్మణులును రాజర్షులునయిన పు
ణ్యాత్ములగు భక్తులు మోక్షంబుఁబొందుటకేమి యాశ్చర్యంబు? నీ
వనిత్యంబును నసుఖంబునునగు మర్త్యలోకంబునొంది తుచ్ఛసు
ఖంబుల నాసింపక యాలస్యరహితుండవయి నన్ను సేవింపుము॥
సీ॥ అఖిల లోకేశ్వరుండైనట్టి నాయందు హృదయంబు నిలుపు
మాయింద్రతనయ। భక్తపరాధీనభావంబుగలనాదు భక్తుఁడవ
గుము భీభత్స యిపుడు। బహిరంతరంబులఁబాయకుండ వేడి నన్నుఁ
బూజసేయుము పాండుభూపతనయ।బ్రహ్మాదివందితపదపద్ముఁడ
గునాకుఁబ్రణుతిగావింపుమీ పాపరహిత।మత్పరాయణభావంబు
మఱవకుండ। చిత్తమునయోగమెప్పుడుఁజెదరనీక। యివ్విధంబున
వర్తించితేని వేగఁ। జిరతరానందమయు నన్నుఁజెందఁగలవు॥

ఇది రాజవిద్యారాజగుహ్యయోగంబను నవమాధ్యాయము.

దశమాధ్యాయము.

వ॥ శ్రీభగవంతుండిట్లనియె॥గీ॥ నీకుఁబ్రియమును హితమును
నెరయఁగోరి। మరలి గోప్యములగునట్టి మాటలెల్లఁ। జెప్పెదను
విను నిశ్చలస్నేహమొదవ। నీకుఁదెలియఁగ నఖిలంబు నిర్మలాత్మ॥
గీ॥ దేవతావళి ఋషులును దేటపడఁగ। నాదుజన్మంబు లెఱుఁగ
రు నయవిధిజ్ఞ। దేవతలకును ఋషులకుఁ దెలిసిచూడఁ।గారణము
నేనగావునఁగలుషదూర॥గీ॥ ఆదిరహితుఁడుఁ గేవలయజుఁడటం
చు। సకలలోకంబులకు నెల్లస్వామిననుచు।నెవ్వఁడేనియు మఱివ

న్నె నెఱుఁగువాఁడు। మోహమందక పాపనిర్ముక్తిఁ గాంచు॥ వ॥ మఱియు బుద్ధియు జ్ఞానంబును మోహరాహిత్యంబును క్షమయు సత్యంబును బాహ్యేంద్రియనిగ్రహంబును శాంతియును సుఖంబును దుఃఖంబును జన్మభావంబును భయంబును భయరాహిత్యంబును నావలననయినవిగా నెఱుంగుము॥ క॥ తపమును దానముఁ యశమును। నపయశమును హింసతృష్ణయలసతయుఁ బరం। తపభూతకోటికెల్లను। విపులంబయి నావలనను వెలసెం జుమ్మీ॥ వ॥ మఱియు భృగ్వాదిమహర్షి సప్తకంబును సనకసనందనాది చతుష్టయంబును స్వాయంభువాది మనువులును బ్రహ్మాత్మకంబగు నావలన సంజాతులై పుట్టిరి. వారివలన నీచరాచర సృష్టియుత్పన్నంబయ్యె॥ గీ॥ అధికతరనిశ్చయంబు నాయదియటంచు। నీవిభూతియు యోగంబు నెవ్వఁడెఱుఁగు। నతఁడు నిశ్చలయోగంబునధివసించు। యోగియగు సందియములేదు రాగదూర॥ గీ॥ సర్వసృష్టికినుద్భవస్థానమేను। సర్వమును నాదుమహిమచే జరగుననుచుఁ। దెలిసి జపియించుచుందురు నన్నె తెల్లముగను। బుధులు భావంబులోఁ బారపౌచ్చెముడిగి॥ వ॥ మఱియు నాయందుఁజిత్తంబుగలవారును, మద్గతజీవనులును, మదీయధర్మంబులు తామెఱింగ పరులకు బోధించువారును, మత్కథామృతంబువలన సంతుష్టిఁబొంది రోమోద్గమానంద బాష్పగద్గదస్వరంబులచేత రమించువారును నై మహాత్ములు ప్రవర్తింపుచుందురు॥ గీ॥ ఇట్లుయుక్తమనస్కులై యేచిన న్నుఁ। బ్రీతితోఁబూజసేయు మత్ప్రియులకేను। ననుఁబ్రవేశింపహేతువై యొనరునట్టి। బుద్ధియోగంబునిత్తును బురుషవర్య॥ గీ॥ వారియందలి సత్కృపావైభవమునఁ। బ్రబలినజ్ఞానతిమిరంబు వరుసతోఁడఁ। బాయఁజేయుదుజ్ఞానదీపంబుచేత। వారి హృదయంబుల

కు వశవర్తినగుచు॥ వ॥ అనినవిని యర్జునుండిట్లనియె. దేవోత్తమా! పరబ్రహ్మంబును బరంధామంబును బవిత్రంబును బరమంబును నీవ. నిన్ను సహస్రశీర్షుండనియును, శాశ్వతుండనియును, దివ్యమూర్తి యనియును, నాదిదేవుండనియును, విభుండనియును॥ గీ॥ పలుకు దురుచువ్వే ఋషులెల్లఁబద్మనయన। యసితుఁడును దేవలుండును వ్యాసమౌని। దేవఋషినారదుఁడు నట్లతెలిసితాము। పలుకుదు రునీవు నెలమితోఁబలుకుదట్లు॥ గీ॥ ఎద్ది నాతోడఁబలికితివి సిద్ధచరిత। యదియశేషంబు సత్యంబ యరసిచూడ। నీమహాదివ్యమూర్తిని నిర్ణయించి। దేవదానవులైనను దెలియలేరు॥ గీ॥ భూతభావన భూతేశ పుణ్యపురుష। దేవదేవ జగత్పతి దివ్యమూర్తి। నీమహత్త్వంబుఁ దెలియఁగ నీవె కాని। యన్యజనులకు శక్యమె యరసిచూడ॥ గీ॥ ఏవిభూతులచేత నీవీప్రపంచ। మనఘ వ్యాపించి యున్నాఁడవా విభూతు। లెన్నిగలవన్నియును నాకు నేర్పరించి। చెప్పఁగా శక్తుఁడవు నీవె చెప్పవయ్య॥ గీ॥ ఇవ్విధంబున నిన్ను నేనెల్లయపుడు। చింతసేయుచుఁ దెలివితోఁ జెలఁగువాఁడ। నిందునందును నీమూర్తి నెసఁగఁ జూచి। సన్నుతింపుదు చెప్పవే సాధుపోష॥ వ॥ అనిన శ్రీభగవంతుండిట్లనియె॥ గీ॥ ఈవిభూతియు యోగంబు నేను దెలియ। విస్తరించుట కంతంబు వెలయలేదు। గాన ప్రాధాన్యమునఁ గొన్ని గణనచేసి। నీకు నెఱిఁగింతు వినవయ్య నిశ్చలతను॥ గీ॥ సకల భూతాంతరంగసుస్థాయినగుచు। దేజరిల్లెడువాఁడ నేఁ దెలియుమయ్య। వినుగుడాకేశ తద్భూతవితతికెల్ల। నాదిమధ్యాంతరములు నే నరసిచూడ॥ వ॥ వినుమదితిపుత్రులగు దేవతలలోపల విష్ణుండును, ప్రకాశమానంబులలోపల సూర్యుండును, మరుత్తులలోపల మరీచియు, నక్షత్రంబులలోపలఁ జంద్రుండును, నేనే కా నెఱుంగుము॥

సీ॥ వేదములలోపలను సామవేదమేన। దేవగణములలోనింద్ర దేవుఁ డేన। ఇంద్రియంబులలోఁజిత్తమేనసుమ్ము। భూతకోటుల చేతన స్ఫూర్తినేన॥ గీ॥ రుద్రతతిలోపలను శంకరుండునేన। యక్షరాక్షససమితిలో నర్థపతిని। నష్టవసువుల లోపలనగ్నినేన। మిగులఁబొడవైన గిరులలో మేరువేను॥ వ॥ మఱియుఁబురోహితులలోపల దేవపురోహితుండును ముఖ్యుండునైన బృహస్పతియును, సేనాధిపతులలోపల దేవసేనాధిపతియగు కుమారస్వామియును, జలాశయంబులలోపల సముద్రుండును నేనసుమ్ము॥ గీ॥ మఱిమహర్షులలో భృగుమౌని నేను। వాక్సమూహంబులోఁ బ్రణవంబునేను। యజ్ఞములలోన జపమును యజ్ఞమేను। స్థావరంబులలో హిమాచలము నేన॥ గీ॥ సకలవృక్షములందు నశ్వత్థమేను। నీరవరదేవఋషులలో నారదుండఁ। జెలఁగి గంధర్వ సమితిలోఁజిత్రరథుఁడఁ। గపిలుఁడనువాఁడనే సిద్ధగణములోన॥ వ॥ మఱియు నశ్వంబులలోనుచ్చైశ్శ్రవంబును, గజంబులలోన నమృతోద్భవంబగు నైరావతంబును, మనుష్యులలోపల మనుష్యాధిపతియగు రాజును, నేనేనసుమ్ము॥ గీ॥ ఆయుధంబులలో వజ్రమనఘ యేను। ధేనువులలోపలను గామధేనువేను। ప్రజకుఁగారణుండైన దర్పకుఁడ నేను। వాసుకియు నేను సర్పాహి వరులలోన॥ గీ॥ నాగములలోననంతుండనంగ నేను। వరుణుఁడను నేను జలచరోత్కరములోన। నర్యముఁడ నేను బితృసమూహములలోన। నియమకర్తలలోపల నే నెయముఁడ॥ గీ॥ అనఘ దైత్యులలోనఁ బ్రహ్లాదుఁడేన। గణనగావించువారిలోఁగాలమేన। సింహమేఁజుమ్ము వరమృగశ్రేణిలోన। గరుడుఁడనువాఁడ నేఁబక్షిగణములోన॥ గీ॥ పవనుఁడను నేన ఘనవేగపతులలోన। రాఘవుఁడ నేను శస్త్రభృద్రాజిలోన। మత్స్యసం

తతిలోపల మకరమేన। జాహ్నవియునేఁజుమీ సరిచ్చయములోన॥ వ॥ మఱియునాకాదిస్వర్గంబుల యాదిమధ్యావసానంబులును, విద్యలలోపలనధ్యాత్మవిద్యయును, శాస్త్రవాదజల్పవిదులలోవాదంబును నేనసుమ్ము॥ గీ॥ వర్ణములలోనకారంబు వరుసనేను। విమలగుణ ద్వంద్వమేసమాసములలోన। నక్షయంబగుకాలంబు ననఘ యేను। విశ్వతోముఖుఁడగు ధాత వెలయనేను॥ గీ॥ ఎల్లజగములు సమయించుమృత్యువేను। భాగ్యమందంగఁగలవారి భవనమేను। స్త్రీలలోపలఁగీర్తిలక్ష్మియనువాక్కు। స్మృతియు మేధయుక్షమయును ధృతియునేన॥ వ॥ మఱియు సామంబులలో బృహత్సామంబును, వేదమంత్రంబులలోపల గాయత్రీమంత్రంబును, మాసంబులలోపల మార్గశీర్షంబును, ఋతువులలోపలవసంత ఋతువును, నేనసుమ్ము॥ గీ॥ ఒనరనన్యోన్యవంచకద్యూతమేను। దీప్తతేజులయున్నత తేజమేను। జనులయుద్యోగజయములు ననఘయేను। సాత్వికావలియందలి సత్వమేన॥ గీ॥ వాసుదేవుఁడనే వృష్ణివరులలోన। నిపుణవర! పాండవులలోన నీవునేన। మునుల లోపలనావ్యాసమునియునేన। కవులలోపల నెల్లభార్గవుఁడనేన॥ గీ॥ దమనకరులైనరాజులదండమేన। నెఱిజయాపేక్ష జనములనీతినేన। గోప్య గోపనకరులలో గుణమునేన। జ్ఞానజనముల నిర్మలజ్ఞానమేన॥ వ॥ మఱియు సకలభూతంబులకు బీజంబునేన యీప్రపంచంబుమద్వ్యతిరిక్తంబుగాదుగావున॥ గీ॥ నాదుదివ్య విభూతికంతంబులేదు। గానసంతయుఁజెప్పశక్యంబుగాదు। చెప్పితినినీకుఁగొంతసంక్షేపముగను। వింటివాయర్జునవిభూతివిస్తరంబు॥ గీ॥ ఊర్జితము శ్రీకరంబునై యొప్పునెద్ది। విశ్రుతైశ్వర్య మహిమచే వెలయునెద్ది। యట్టివస్తువులనుమది నరయుమయ్య। పరగమామక

తేజాంశబలములనుచు ॥ గీ ॥ వేలువేలువిభూతులువిస్తరింప । నే
లవేర్వేర తెలియంగ నేలనీకు । నఖిలమైన ప్రపంచమేనావరిం
చి । యనఘనిల్చినవాఁడ నేకాంశముగను ॥

ఇది విభూతియోగంబను దశమాధ్యాయము.

ఏకాదశాధ్యాయము.

వ॥ అనినవిని యర్జునుండిట్లనియె ॥ గీ ॥ స్వామినన్ను న
నుగ్రహింపంగఁగోరి । యతులమైనట్టి కరుణఁబల్కితివిగాదె ।
యధికతరగుహ్యమైన యధ్యాత్మవిద్య । దానిచేనాదు మోహం
బుఁదలఁగిపోయె॥ వ॥ శ్రీకృష్ణా! కమలపత్రాక్షా! భూతజాలంబు
ల సృష్టిప్రళయంబులు నీచేతనైనయవిగా వింటి నాదికారణం
బై యవ్యయంబగు నీమహత్త్వంబును వింటి మఱియును॥ గీ ॥
నీవుపల్కినదంతయు నిజముగాను । విశ్వసించినవాఁడనో విమల
చరిత । భూరివైభవ యుతమైనపుణ్యమూర్తిఁ । జూడవాం
ఛింపుచున్నాఁడఁ జూపవయ్య ॥ గీ ॥ ఆమహామూర్తిఁ జూడంగ
నప్రమేయ । నేనుబాత్రుఁడ నగుదేని నీవుకరుణఁ । జూపవయ్య
మహాశుభరూపమైన । యవ్యయైశ్వర్య తేజో బలాత్మకంబు ॥ వ॥
అనినవిని శ్రీభగవంతుండిట్లనియె ॥ గీ ॥ చూడునారూపములుపా
ర్థ శోభితముగ । శతసహస్రంబులైనట్టి సంఖ్యఁదనరు । నఖిల
విధములు గలిగి దివ్యంబులగుచుఁ । బెక్కువర్ణాకృతులతోడ బె
రయువాని ॥ గీ ॥ రుద్రులను వసువులనుమరుద్గణంబు । నశ్వినుల
నాది తేయులనలరఁజూడు । పెక్కులాశ్చర్యములు చూడువే
రువేర । మునుపుచూడనియవి నాదుతనువునందు ॥ వ ॥ మఱి
యు నాదివ్యదేహంబునఁ జరాచరంబగు సమస్తప్రపంచంబును

నవ్యంబగు జగత్కారణ స్వరూపంబును జగదవస్థాది విశేషంబును జయాపజయంబులును జూడుము ॥ గీ ॥ ప్రాకృతాక్షులచేత నోపాండవేయ । చూడఁగాలేవు నామూర్తి శుద్ధముగను । దివ్యనేత్రంబులిచ్చెదఁ దెలివిమీఱఁ । జూడు నాదేహసంపద శోభితముగ ॥ వ ॥ అని యిట్లు శ్రీకృష్ణుం డర్జునునితో డంబలికెనని చెప్పి సంజయుండు ధృతరాష్ట్రునకిట్లనియె ॥ గీ ॥ ఇట్లు కారుణ్యాభిస్ఫూర్తి నెసఁగఁబలికి । యోగవల్లభుఁడగు పురుషోత్తముండు । పార్థునకుఁ జూపెఁ బరమవైభవసుమూర్తి । రాజితైశ్వర్య ధృతరాష్ట్రరాజవర్య ॥ గీ ॥ పెక్కు ముఖలోచనంబులఁ బెక్కులైన । దివ్యభూషణచయములఁ దేజరిల్లఁ । బెక్కు దివ్యాయుధంబులు బెరయునట్టి । యద్భుతాకారు నర్జునుం డంతఁ గాంచె ॥ గీ ॥ దివ్యమాల్యాంబరంబులఁ దేజరిల్లి । దివ్యగంధానులేపనదీప్తమూర్తి । నద్భుతానేకమయుఁడైన యవ్యయానంతు । విశ్వతోముఖుఁ జూచె నావీరవరుఁడు ॥ గీ ॥ దివిని సూర్యసహస్రంబు తేజరిల్ల । నొక్కచాలఁ బ్రభవమై యొప్పెనేని । యతని కాంతికి సమమని యనఁగవచ్చుఁ । బ్రవిమలానందకరమైన భావమునకు ॥ గీ ॥ అప్పుడేకస్థమైనట్టి యఖిలసృష్టి । నఖిలవిధములను విభక్తమైన దాని । ననఘుఁ డీక్షించె నర్జునుం డద్భుతముగ । దేవదేవుని నిర్మలదేహమునను ॥ గీ ॥ అప్పుడా విశ్వమూర్తి సినలరఁ జూచి । విస్మయంబంది పార్థుఁడు వెఱచి మేనఁ । గంపమును రోమహర్షంబుఁ గలుగ మ్రొక్కి । కేలు ముకుళించి పలికె నాకృష్ణుతోడ ॥ సీ ॥ చూచుచున్నాఁడ నీశోభనతనువు నీ సర్వలోకంబుల సర్వమైన । భూతజాలంబులఁ బుంఖానుపుంఖమై దీపింపుచుండెడి దేవతలను । కమలాసనస్థుఁడై కమనీయ కాంతులఁ బ్రకటింపుచుం

డెషిపద్మభవుని। నీలకంఠుని నిత్యు నిర్మలచరితుని బార్వతీవల్లభుఁ బర
మపురుషు। మఱియు దివ్యులైన మహనీయ పురుషుల। నురగ
గణముఁ జూచుచున్నవాఁడ। దేవదేవ సకలదేవతావందిత। జ
గదధీశ దేవసార్వభౌమ॥ సీ॥ విశ్వేశ నీదగు విమలస్వరూపంబు
కడపట నెక్కడఁ గానఁబడదు। బాహుసంఘంబులు పరగ లెక్క
కుమీఱి సర్వాత్మ దృశ్యమై చదలు నిండె। నుదరంబు లెన్నియో యాయోప
లెక్కింపను వక్త్రంబు లెన్నియో వరుస నెఱుఁగ। నేత్రంబు లెన్ని
యో నీలకంఠునకైన వసముగాకున్నది వెసగణింప। నంత మెయ్యా
దియో చూడనలవి పడదు। మధ్య మేదియో నిర్ణయింపంగ రాదు।
తెలియ రాకున్న యది యాది దేవదేవ। యెట్లు వర్ణింతు నీమూర్తి నె
ట్లు చూతు॥ తరల॥ గదకిరీటము శంఖచక్రము కాంతులం బ్రకటిం
పఁగా। విదిత తేజము చాల చూడ్కికి విస్మయంబొనరించు మీ।
సదమలాంగము వహ్నిసూర్యుల చాడ్పునన్ విలసిల్లెనో। సదయ
నీదగు దివ్యరూపము చాల నే వినుతింపఁగాన్॥ వ॥ దేవా నీవక్ష
రంబగు పరబ్రహ్మంబవు ముముక్షు దేవుండవు సకలవిశ్వంబునకుఁ
బరమనిధానంబ వవ్యయుండవు శాశ్వతధర్మరక్షకుండవు సనాత
నుండగు సహస్రశీర్షుండ వనుట నాకు సన్మతంబు॥ మత్తకోకిల॥
ఆదిమధ్యమహాంతశూన్యు ననంత వీర్య సముజ్జ్వలున్। మోదకృ
చ్ఛశి సూర్య నేత్రు సముద్ధుతాశన వక్త్రునిన్। వేదవేద్యు ననంత
బాహుని విశ్రుతామిత తేజుని। న్నాదిపూరుష సర్వతోముఖు న
ప్రమేయునిఁ జూచితిన్॥ గీ॥ అన్నిదిక్కులు నీమూర్తి యాక్రమిం
చి। నిండె రోదోంతరాళంబు నిర్మలాత్మ। యద్భుతంబగు నీరూ
పము లరఁ జూచి। సకలలోకంబు సంతాపసాంద్రమయ్యె॥ గీ॥
సురలు కొందఱు శరణంబుఁ జొచ్చువారు। భీతులై కొందఱంజలిఁ బె

నంచువారు । సర్వమునులును సిద్ధులుస్వస్తియనుచు । సన్నుతిం
పంగఁజొచ్చిరి సంభ్రమమున ॥ సీ ॥ రుద్రసంఘాతంబురూఢిగా
నినుఁజూచివిస్మయంబందెనోవిష్ణువర్య । యాదిత్యగణమునీయద్భు
తాకృతిఁజూచి విస్మయంబందెనోవిమలతేజ । వసుసమూహంబు
నీవరవైభవముఁజూచివిస్మయంబందె నోవేదవేద్య । సాధులునీ
మూర్తిసరభసంబునఁజూచి విస్మయంబందిరోవిశ్వరక్ష । విశ్వదే
వతలునుమఱియశ్వినులును । చిత్రమరుద్యక్షగంధర్వపతులునసు
ర । సిద్ధసంఘంబునిన్నువీక్షించిమిగుల । విస్మయఁబంది రేమనివి
న్నవింతు ॥ సీ ॥ అనఘాత్మనీరూపమత్యంతమైయున్నదఖిల ప్ర
పంచంబునాక్రమించి । పెక్కు వక్త్రములతోఁబెంపువహించి
యుఁబెక్కునేత్రములతోఁబృథులమగుచు । బాహుసంఘంబుచేఁ
బరగశ్రేష్ఠతనొందియూరుసంచయముచే నొప్పుమీఱి । యురు
పాదపంక్తిచేనుజ్జ్వలస్ఫూర్తిమైయుగ్రదంష్ట్రలచేతనుల్లసిల్లె ।
నిట్టిభవదీయరూపంబు నెసఁగజూచి । లోకమెల్లను నతిభీతిలోల
మయ్యె । నాదుహృదయంబుభయమందెనలిననేత్ర । పుణ్యచారి
త్ర దేవకీపుత్రకృష్ణ॥ వ॥ మఱియుఁబరమపురుషా! నభోవ్యాపకం
బునునత్యంతతీవ్రంబునుననేకవర్ణంబును వివృతాననంబును దీప్త
విశాలనేత్రంబును నగునీదివ్యమూర్తింగాంచి నాదుచిత్తంబు
భయంబునొందె ధైర్యంబువికలంబయ్యె శాంతింబొందుము॥ క ॥
కాలానలనిభదంష్ట్రా । జాలకరాళంబులైనస్వామిముఖములం ।
జాలఁగనిదిగ్భ్రమంబునఁ । దూలితిసుఖమాత్మలోనఁదొడరదుకృ
ష్ణా ॥ గీ ॥ పోరిలోపలధృతరాష్ట్రపుత్రశతము । సూతసూతి
యుద్రోణభీష్ములును రెండు। పక్షములయందుఁగలభూమి పతుల
తోడ । నీముఖంబుననిప్పుడునిలిచినారు ॥ గీ ॥ పరువులెత్తుచు మీ

ముఖపటలిలోనఁ । జొచ్చుచున్నారువీరలు చోద్యముగను । నన ఘకొందఱుమీదదర్శనాంతరములఁ । గానఁబడెరిభగ్నోత్తమాంగములతోడ ॥ గీ ॥ నదులయంబుప్రవాహంబులుదధిలోనఁ । జోద్యమందంగనురువడిఁజొచ్చునట్లు । చొచ్చుచున్నారు నరలోకశూరులెల్లఁ । దావకీయప్రదీప్తవక్త్రములలోన ॥ గీ ॥ అగ్నియందుఁబతంగంబులధివసించి । హానిఁబొందెడు చాడ్పుననఖిలజనులు । నీదుమహోజ్జ్వలముఖములనెఱివసించి । నాశమొందుచునున్నారు నలిననేత్ర ॥ వ ॥ దేవావిశ్వవ్యాపకాత్యంత ప్రకాశమానంబులైనవదనంబులచేత వీరలనిశ్శేషంబుగా భక్షింపుచున్న వాఁడవు నీప్రవర్తననేమియునెఱుంగననినవినిభగవంతుండిట్లనియె ॥ మత్తకోకిల ॥ లోకసంహృతిఁ జేయుకాలుఁడు లోకసంఘముఁద్రుంపఁగాఁ । బ్రాకటంబుగ నీధరిత్రిఁబ్రవర్తనంబొనరించితిన్ । బాకభిత్సుత! యోధవీరులభండనంబునఁజంపఁగా । నేకవీరుఁడవీవునుంబరుపేలచంపఁగవీరలన్ ॥ సీ॥ అధికారణంబున నర్జునలేలెమ్మయుద్ధంబుసేయంగనుత్సహింపు । విశ్రుతకీర్తులు వెలయంగఁగైకొమ్ము శత్రులగెల్చి వాసవతనూజ।నీవు చంపకమున్నెనిర్జరదుర్జయులైన వీరలనేనెయ్యడఁచినాఁడ । నిదినిశ్చయముగాఁగ నెఱిఁగి నెమ్మది దీనికొనరనిమిత్తమైయుండుమీవు। పటుపరాక్రమమున సముత్కటబలంబు। నడరి మేతెంచునట్టి మత్తారినృపుల । మర్మభిద్దివ్యశర పరంపరలచేత। నెడమఁగుడినేయ నేర్తువహీనశౌర్య॥సీ॥ ద్రోణుండు సంగరదోర్బలో దగ్రుండు భీష్ముండు శాత్రవభీష్మకరుఁడు । ఘనుఁడగు జయద్రథుండనువాఁడు మిక్కిలి వీరులలోపల వీరుఁడనఘ। కర్ణుండుకురు రాజకర్ణభూషణవృత్తివిలసిల్లుచుండును విజయశాలి । యితరయోధాధ్యక్షులెందఱందఱును సమిద్రంగశక్తులై

మెలఁగునారు। వీరలెల్లను నాచేతవిహతులైరి। జయముచేకొ
మ్ములేలెన్ను సంగరమున। కించుకయు భీతిమదిలోన నేసఁగనేల।
జలజహితసన్నిభ తేజ వాసవతనూజ ॥ వ ॥ అనిన శ్రీకృష్ణునితో నర్జు
నుండు పల్కినవిధంబు వినుమని సంజయుండు ధృతరాష్ట్రునితో
మఱియునిట్లనియె॥ సీ॥ దేవేశవైకుంఠ దివ్యప్రభాపూర్ణనీదుకీర్తి
స్ఫూర్తినిఖిలజగము। హర్షింపుచున్నది యనురాగమహిమచే వి
లసిల్లుచున్నది విపులముగను। భీతులై రాక్షసుల్ పెక్కుదిక్కుల
కును బరువెత్తుచున్నారు బలముతఱిగి। సద్భక్తితో సిద్ధసంఘంబు
లెల్లను మ్రొక్కుచునున్నారు మోదమలర। నగునుభావచేయుమగు
సమర్థ్యానము। చోద్యమెంతనియరయఁ బ్రస్తుతచరిత్ర। దేవదే
వేశలక్ష్మీశ దివ్యపురుష। భక్తవత్సలమురహారభవవిదూర॥ వ॥ దే
వా! నీవుమహాత్ముండవు బ్రహ్మదేవునికంటె శ్రేష్ఠుండవాది కర్తవ
నంతుండవు జగన్నివాసుండవు సదసత్తులగు జీవశరీరంబులకం
టెఁబరుండవాది దేవుండవక్షరుండవుపరబ్రహ్మవు నీకుబ్రహ్మేంద్రు
లు మొదలుగా నమస్కరింతురు ॥ సీ ॥ అఖిలదేవతలకు నాది
దేవుఁడవీవు రమణీయమూర్తివి రాజమాన్య। జన్మసంస్థితిలయ
స్థానంబులును నీవ విశ్వవేత్తవునీవ విమలతేజ। దివ్యమునులకును
దెలియంగఁదగునట్టి సర్వేశ్వరుండవుస్వామివీవ। నీచేతవ్యాప్తం
బునిఖిలప్రపంచంబు నత్యంతఫలద యనంతరూప। సర్వదేవనమ
స్కృతచరణపద్మ। భక్తలోక గృహాంగణ పారిజాత। మౌని
మానస నీరజమత్తభృంగ। దేవకీపుత్రరిపుజైత్ర దీప్తగాత్ర ॥వ॥
మఱియు వాయుయమ వరుణాగ్ని శశాంకప్రజాపతులునీవ. భృ
గ్వాదులు సృష్టికర్తలగుటంజేసి ప్రపంచంబునకుజనకులైరి. తజ్జన
కుండగుటంజేసి చతుర్ముఖుండు లోకంబునకుఁ బితామహుండ

న్వేదవీయాజనకుండవగుటంజేసి నీవీసమస్తలోకంబులకుం బ్రపి
తామహుండవదిగావున నీకుననుసారంబులొనర్చెదనని వేఁడి
యు ॥ ఉ ॥ మ్రొక్కెదనీకునోయనఘముంగలవెన్క సమస్తది
క్కులఁ । మిక్కిలిభక్తితోడుతనమేయపరాక్రమవీర్యయుజ్జగం ।
బొక్కటలోనవెల్పలసముజ్జ్వలదీప్తులనిండెనట్టినీ । వ్యక్తమనీయ
మూర్తిమరితార్తివిమోచనపద్మలోచనా ॥ సీ ॥ ప్రాకృతసఖుఁడ
వని పామరబుద్ధిచేఁగమలాక్షునిన్నెఱుంగంగలేక । యోకృష్ణయోధీర
యోయాదవయటంచుఁబలికితి ధిక్కారభాషణముల । నఖిలప్రపం
చంబునావరించి వెలుంగునీవిశ్వరూపంబునీసమగ్ర । మహిమయుఁ
దెలియక మందబుద్ధుఁడనైతిఁజపలచిత్తుఁడనైతిజనులలోనఁ । బ్రణ
యవశమునమిక్కిలి పలికినాఁడఁ । గడుఁబ్రమాదంబుచేసెమొనో
డివినాఁడ । నిట్టియపరాధజాలంబులెల్లనోర్చి । కరుణతోడుత
మనుపవేకంసదమన ॥ వ ॥ మఱియునచ్యుతా ! నిన్నునప్రమేయుం
డని తెలియక బావయనుతలంపున నేకాంతంబున సకలజన సమ
క్షమంబునఁబరిహాసార్థంబువిహారశయ్యాసన భోజనంబులయందు
నువిరసించిన యపరాధంబులు క్షమియింపుము ॥ సీ ॥ జన
కుఁడవీవయీసచరాచరంబైన త్రైలోక్యమునకును దైత్యదమన ।
గురుఁడవునీవెకాగురుతరంబైనట్టి విశ్వసృష్టికినెల్ల వేదవేద్య । త్రి
భువనపూజ్యతఁజేజరిల్లుగరిష్ఠ పాత్రుఁడవునీవె జలజనయన ।
లోకత్రయమునందు నీకుసమానులుగలుగరు చర్చింపఁగం సదమ
న । యధికుఁడెవ్వఁడునీకంటె నరసిచూడ । మంజులాలాపయప్ర
తిమప్రభావ । భక్తవత్సలదేవేశపరమపురుష । వాసుదేవజనా
ర్దనవనజనాభ ॥ వ ॥ కావునలోకత్రయకర్తవగునీకుదండ ప్రణా
మంబులాచరించెద. నాయందుఁబ్రసన్నచిత్తుఁడవై పుత్రునియప

రాధంబులు తండ్రి క్షమియించునట్టుల నాయపరాధంబులం క్షమి
యింపుము ॥ మత్తకోకిల ॥ తొల్లి చూడనిమూర్తి గావునఁ దొంగ
లించెను మేనునా । యుల్లముం గడుభీతినొందెడి నుజ్జగించఁగద
య్యాయొ । బల్విదంబగు విశ్వరూపము పద్మలోచన నీదు సం । ఫుల్ల
పంకజలోచనంబగు పూర్వరూపముఁ జూచెదన్ ॥ తరల ॥ గదకి
రీటముం జక్రముం ఘనకాంతిచే విలసిల్లఁగా । విదితమైన చతుర్భు
జంబులు విస్ఫురద్ద్యుతిమీఱనీ । సదమలాకృతిఁ జూపుమిప్పుడు సర్వ
తోముఖ యాత్మలో । మొదము వాంఛయు నంతకంతకు నుమ్మర
న్మయి యొప్పెడిన్ ॥ వ ॥ అనిన శ్రీభగవంతుండిట్లనియె నర్జునా!
మదీయయోగసామర్థ్యంబున నీకుఁ జూపంబడిన తేజోమయంబును
ననంతంబును ననాద్యంబును నైన యీరూపంబు భవాదృశులగు భ
క్తులకుం దక్కఁ దక్కిన వారలకుఁ జూపఁబడదు ॥ సీ ॥ వేదపాఠము
లచే విలసిల్లు పుణ్యులు శ్రౌతవిద్యాపరిజ్ఞానపరులుఁ । దపముచేత
నుజాలఁ దపియించు మనుజులు దానతత్పరులై నధన్యమతులు । దే
వపూజలచేతఁ దేజరిల్లెడు ధీరులౌపాసనంబులనలరు వారు । రా
జసూయాధ్వరరాజ యాజకులశ్వమేధాదులు యజించి మెలఁగు
వారు । నాదు మహనీయరూపంబు నయనములను । జూడశక్తులుగా
రు విశ్రుతచరిత్ర । మనుజలోకంబునందును మత్ప్రసాద । నిర్మ
లాత్ముఁడవైనట్టి నీవు దక్క ॥ గీ ॥ అతులమగు విశ్వరూపంబు నలరఁ
జూచి । మదిని మౌఢ్యంబు వేధయు మాను పార్థ । భీతిఁ బోఁద్రోచి
మిక్కిలి ప్రీతిఁ బొంది । కృష్ణరూపంబుఁ జూడుము కేవలముగ ॥
వ॥ అని శ్రీకృష్ణుండర్జునుతోడఁ బల్కెనని దృతరాష్ట్రునితో సంజ
యుండు మఱియు నిట్లనియె ॥ గీ ॥ పరమపురుషుండు నరునట్లు పలికి
పలికి । తనను శ్రీకృష్ణరూపంబుఁ దనరనపుడు । సౌమ్యతరమూ

ర్తిఁ దాల్చియాసర్వగతుఁడు । ధారుణీశ్వరయర్జుననూరడించె ॥
వ॥ అప్పుడమ్మహాత్మునితో నర్జునుండిట్లనియె ॥ గీ ॥ నీదుమానుష
రూపంబునిర్మలాత్మ । సౌమ్యమగు దానిఁజూచిన సంభ్రమము
నఁ । బరవశంబైనచిత్తంబు పాదుకొనియెఁ । బ్రకృతిభావంబు
నొందితిఁబ్రస్తుతముగ ॥ వ ॥ అనినవిని భగవంతుండిట్లనియె ॥గీ॥
అధికతరముగ దుర్దర్శమైనయట్టి । నీవుచూచినరూపంబునిర్మలా
త్మ । చూడవాంఛింతురెప్పుడు సువ్విశుద్ధ । హృదయులైనట్టిదే
వత లెల్లఁబార్థ ॥ గీ ॥ వేదములనైన యజ్ఞాదివిధులనైన । దా
నములనైన ఘనవస్తుతతులనైనఁ । జూడశక్యంబుగాకుండుఁజువ్వె
పార్థ । నీవుచూచినరూపంబునిక్కముగను ॥ గీ ॥ ఇట్టిరూపంబు
తోడుతనెసఁగునట్టి । నన్నునెఱుఁగంగననుఁజూడనన్నుఁబొంద ।
భక్తియోగంబెతలపోయఁబరమమైన । సాధనముగాని మఱిలేదు
సాధనంబు ॥ క ॥ మదధీనకర్మకర్తయు । మదుపాశ్రయతత్పరుం
డుమనుజేశ్వరభూ । తదయాళుఁడునిస్సంగతఁ । బదిలుండగు
వాఁడునన్నుఁబ్రాపించుఁదగన్ ॥

ఇది విశ్వరూపసందర్శన యోగంబను నేకాదశాధ్యాయము.

ద్వాదశాధ్యాయము.

వ॥ అనిభగవంతుండానతిచ్చిన నర్జునుండిట్లనియె॥ గీ॥ యో
గశక్తినిభక్తిచేనొప్పుగాను । బూజలొనరించునాతఁడు పుణ్యాత
ముఁడు । అక్షరంబగునవ్యక్తమాచరించు । వారిలోపల నెవ్వఁడు
వరతముండు ॥ వ ॥ అనినశ్రీభగవంతుండిట్లనియె ॥ గీ.॥ మనము
నామూర్తియందునుమరుగఁజేసి । యోగసుశ్రద్ధతోఁబూజలొన

నంజేయు । వాఁడెయుత్తమతముఁడునై వాసికెక్కు । సర్వవిధ
ములవాఁడుమత్సమ్మతుండు ॥ వ ॥ వినుమర్జునా! యవ్యక్తంబనిర్దే
శ్యంబక్షరంబచింత్యంబును గూటస్థంబును ధ్రువంబునునగు పరబ్ర
హ్మంబునుపాస్తిసేయుచు ॥ గీ ॥ చిత్తమునసింద్రియంబులఁజిక్కఁ
బట్టి । సర్వగతముగ బ్రహ్మంబు సమతఁజూచి । భూతహితప
ర్తనంబునఁ బొదలువారు । నన్నుఁజెందెదువారుసూ నయవి
ధిజ్ఞ ॥ గీ ॥ నిర్గుణమునందునిష్ఠచే నిలుచువారి । కధికతరమైనక్లే
శంబునావహిల్లుఁ । పార్థవినవయ్యనిర్గుణబ్రహ్మనిష్ఠ । భూరిదుః
ఖంబుచేఁగాని పొందఁబడదు ॥ వ ॥ కావున సర్వకర్మంబులునా
యందుసమర్పించి మత్పరులై యనన్యదేవతాసక్తంబుగానిచిత్తం
బుచేనన్నుఁ గరచరణాద్యవయవ సంయుక్తమూర్తిఁగాఁదలపో
యుచు షడక్షరీ, అష్టాక్షరీ, ద్వాదశాక్షరీ, ప్రభృతివైష్ణవమం
త్రోపాస్తిసేయుచు నేమహాత్ములుందురు ॥ గీ ॥ అట్టిమదధీనచిత్తు
లనపారహంబు । నుద్ధరింపుదు వేగంబ యురుబలాఢ్య! ఘోరతర
మైనమృత్యుసంసారవార్ధి । యందుమగ్నులుగాకుండనరసిసేను ॥
గీ ॥ మనము నాయందు నిలుపుచుమట్టుపఱుపు । బుద్ధియునుమద
ర్పితముగాఁబొందుపఱుపు । మట్టులైనను సందియంబింతవలువ ।
దనఘపొందెదునన్ను దేహాంతరమున ॥ గీ ॥ చిత్తమనఘాత్మ నా
యందుస్థిరముగాఁగఁ । జేర్పవేనేమిమదిలోనఁజింతవలవ । దు
రువడింపక యభ్యాసయోగమునను । నన్నునొందంగఁదలఁతువ
త్యున్నతముగ ॥ వ ॥ మఱియుయోగాభ్యాసంబునకసమర్థుండవే
నిమదర్పితకర్మంబులగు నేకాదశీ ప్రభృత్యుపవాసవ్రతంబులును,
మన్మూర్తియైనసాలగ్రామపూజాపరిచయంబులును, మన్నామ
కీర్తనంబులును జేయుముదానివలన మోక్షంబునొందఁగలవు ॥

గీ॥ దానికిని శక్తుఁడవుగాక మానితేని। యనఘ నన్ను శర ణ్యుఁగా నాశ్రయించి। నియతచిత్తతఁగర్మముల్ నీవొనర్చి। ఫ లముఁగోరక నాయందు భారమిడుము॥ వ॥ వినుము యోగా భ్యాసంబునకంటె జ్ఞానంబు శ్రేష్ఠంబు. జ్ఞానంబునకంటె ధ్యానం బువిశేషంబు. ధ్యానంబువలనఁ గర్మఫలత్యాగంబగు. ఫలత్యా గంబున మోక్షంబుసిద్ధించు॥ గీ॥ సత్త్వములయందు నోరులందు సములయందు। నలుగమియు మైత్రికృపయును నమరనిలిపి। నిర్మ మత్వమహంకారనిరసనంబు। క్షమయు సుఖదుఃఖ సమతయు జ రపవలయు॥ గీ॥ ఎంతగలిగిన నంతతో సంతసిల్లి। యప్రమత్తతని యతాత్ముఁడై కడంగి। బుద్ధి మనమును నాయందుఁబొందుపఱుచు। దృఢ సునిశ్చయుఁడతఁడు మత్ప్రియుఁడుసువ్వె॥ వ॥ మఱియు నె వ్వనివలన లోకంబు భయంబుచేత సంక్షోభంబునొందకుండు నె వ్వఁడు భయాది నిమిత్తంబులకుఁజిత్తంబున సంక్షోభంబు నొంద కుండు నట్టిభక్తుండు నాకుఁబ్రియుండు॥ క॥ అనపేక్షుఁడు దాసీ నుండనఘత రావ్యధుఁడు దక్షుఁడఖిలోద్యతనో। జ్ఝనపరుఁడు శు చియైనగుమ। ధ్ఘనతరభక్తుండు నాకుఁగడుఁబ్రియుఁడుసుమీ॥ వ॥మ ఱియుఁ బ్రియావాప్తియందు హర్షంబును నప్రియావాప్తియందు దుఃఖంబును నిష్టార్థనాశనంబునందుశోకంబును నప్రాప్తార్థనంబందుఁ గాంక్షయుఁబుణ్య పాపంబులందు నాసక్తియులేనిభక్తుండు నా కుఁబ్రియుండు॥ గీ॥ శత్రుమిత్రులు శీతోష్ణసౌఖ్యదుఃఖ। ములు నుమానావమానములలరఁదనకు। సమముగాభావించి సంగవర్జనము నర్చి। తనరుమద్భక్తిపరుఁడు నాకునుప్రియుండు॥వ॥ మఱియునిం దాస్తుతులయందు సముండును మౌనవ్రతపరాయణుండును నెం తమాత్రంబుదైవనియుక్తిని బ్రాప్తంబగు నంతన సంతుష్టుండగు

నతండును నాయందు స్థిరబుద్ధియును నగుభక్తుండు నాకుఁబ్రి యుండు॥గీ॥ అనఘులెవ్వారలిట్టి ధర్మామృతంబు। నుదినుపానించు శ్రద్ధాసమగ్రచిత్తు। లట్టివారలు మత్పరులనఘవినుము । నాకు భక్తులు మిక్కిలి నాకుఁబ్రియులు॥

ఇది భక్తియోగంబను ద్వాదశాధ్యాయము.

త్రయోదశాధ్యాయము.

వ॥ అని మఱియు భగవంతుండిట్లనియె॥ క ॥ ఈదేహము కుంతీసుత। యాదరమతితోడ క్షేత్రమనుచు నెఱుఁగుమీ । యీదేహస్థితుజీవుని । నాదట క్షేత్రజ్ఞుఁడనుచు నరయుము మదిలోఁ॥ క॥ క్షేత్రంబులందు నర్జున। క్షేత్రజ్ఞునిఁగాఁగ నన్భజింపుము క్షేత్ర। క్షేత్రజ్ఞ పరిజ్ఞానము । వృత్రహసుత నన్నెఱుంగు విధమగుఁ జుమ్మీ॥వ॥ మఱియు నాచేతఁజెప్పంబడిన క్షేత్రంబు జడస్వభావం బుగల యది; యిచ్ఛాధిధర్మంబైనయింద్రియాది వికారంబులతోఁ డఁగూడినయది; ప్రకృతి పురుషులవలన స్థావరజంగ మాదులచేత భిన్నంబయినది; మఱియోక్తంబయిన క్షేత్రజ్ఞుఁడెవ్వఁడతండును నే ప్రభావంబున ప్రసన్నుండగు నదియంతయు సంక్షేపరూపంబు న నీకుఁ జెప్పెదవినుము ॥ గీ ॥ బ్రహ్మసూత్రపదాగమపటలిచేత । ఋషులచే హేతుమద్వచశ్శ్రేణిచేత । నిశ్చయంబులచేతను నిర్ణయింపఁ। బడిన యర్థంబుఁజెప్పెదఁబార్థవినుము॥ వ ॥ మఱియుఁ బృథివ్యాదిపంచభూతంబులును నహంకారంబును బుద్ధియు నవ్యక్తంబును నింద్రియ దశకంబును మనంబును నింద్రియ గోచరంబగు శబ్దాదివిషయపంచకంబునుం జేరి చతుర్వింశతితత్వంబులవ్వె॥

గీ॥ సుఖము దుఃఖంబు ద్వేషంబు సారిదినిచ్ఛ । దేహమును జేతనంబును ధృతియుఁగూడి । తనరునా చతుర్వింశతితత్త్వములును। ననఁగ నవికారమగు క్షేత్రమనఁగఁబరగు॥ వ॥ వినుము జ్ఞానసంపన్నునకుఁదాఁ బొగడుకొనమియు దంభవర్జనంబును నహింసయు క్షమయు నవక్రత్వంబును మాతృపిత్రాచార్యాతిథి. పూజనంబును బాహ్యాభ్యంతర శౌచంబును నారాయణారాధనంబునందు స్థైర్యంబును నింద్రియ మనోబుధ్య హంకారాత్మకంబగు దేహంబునందగులకుండ నిరోధించుటయుఁగలుగవలయు॥ ఉ॥ ఇంద్రియ సౌఖ్యసంపదల నేమియుఁగోరక వీతరాగుఁడై । సాంద్రయశుండహంక్రియల చక్కటిఁబోవక దూరవర్తియై।యింద్రజ మేనికిం జరయు మృత్యువు జన్మముర్వ్యాధులుఁ గని । స్తంద్రత దుఃఖదోషములఁజాలఁగఁగల్గుటెఱుంగఁగాఁదగుఁ॥ గీ॥ పుత్రదారగృహంబులపొందువిడిచి। వారిసుఖదుఃఖములకును వశుఁడుగాక । యిష్టసంప్రాప్తియందు ననిష్టలబ్ధ । మందు నేర్పొద్దుసమతచేనలరవలయు॥ ఉ॥ పూనియనన్యయోగమును బొందెడువాఁడు మదీయభక్తితో। ధ్యానపరాయణుండగుచుఁ దత్పరతన్నుఁబూజ సేయుచుఁ । మానవవర్గమందరతి మచ్చికమాని వివిక్తదేశసే । వానిరతింబ్రవర్తిలుటవాసవనందనజ్ఞానికొప్పగుఁ॥ వ॥ మఱియు నధ్యాత్మజ్ఞాననిత్యత్వంబును దత్త్వజ్ఞానంబునకుఁబ్రయోజనంబయిన మోక్షంబు సర్వోత్కృష్టంబని యాలోచించుటయుఁగలిగిన యతండు జ్ఞాని. యీగుణంబులులేని వాఁడజ్ఞానియనంబడును॥ గీ॥ ఎద్ది తెలిసినచో మోక్షమెసఁగఁగల్గు। నట్టి బ్రహ్మంబుఁదెలిపెదనలరనీకు। నదియు నారాయణీయమై యతిశయిల్లుఁ। బ్రకృతిపురుషులకంటెను బరతరంబు॥ దండకము॥ పార్థా! మహావైరి సంహర్త!

గోత్రారిపుత్రా! జగజ్జైత్ర! సుజ్ఞానపాత్రా! సుధాధామసద్గోత్ర! విశ్వంభరాభర్తకీవిశ్వ మెంతేనియుంబాణిపాదంబులై నేత్రపద్మంబులై యుత్తమాంగంబులై మానస శ్రోత్రజాలంబులై యొప్పు నాయున్న తన్మూర్తిచే లోకమావృత్తమయ్యుం బ్రవర్తిల్లునా విశ్వ సృష్ట్యాదిమధ్యావసానంబులఁ దోఁచి యాద్యంతశూన్య ప్రభావంబు సంధిల్ల వర్తిల్లునాపూర్ణరూపంబు సౌమ్యంబు బ్రహ్మాదులు నేర రెన్నంగఁ దద్దేవతా ధీశుఁ జూడంగ నేత్రంబులున్ లేవు తన్నామధేయంబులున్ బ్రహ్మరుద్రామరశ్రేణికిన్ లేవు తన్మూర్తిసత్యంబ జాడ్యంబనంతంబు నానొప్పు నాదేవదేవేశుఁడే సృష్టికాంక్షాపరత్వంబునన్ వేయు మూర్ధంబులున్ వేయు నేత్రంబులున్ వేయుపాదంబులుం దాల్చి భవ్యద్విరాడ్రూపమై యుద్భవంబంది విశ్వత్ర మాచ్ఛాదనంబై ప్రవర్తిల్లి శశ్వత్తరంబైన యాత్మాభిధానంబునుం బొంది డాశాంగుళాకారతం బొల్చి భూతంబు భవ్యంబుఁ గావించి తానంతకున్ హేతు భావంబు చేతం బ్రవర్తిల్లు నా దేవు చే సృష్టి శోభిల్లు నా పుండరీకాక్షుఁ డానంద సంపూర్ణుఁడై యొప్పి యుద్యన్మహామూర్తియైనట్టి శ్రీలక్ష్మిఁ గావించి మాహాత్మ్యసంపత్తి విశ్వంబు పాదంబు మోక్షంబు పాదత్రయంబై ప్రవర్తిల్లఁ గాఁ జేసి విశ్వంబుఁ గావించి సంరంభినై కొంత శీఘ్రంబునం గొంత శాంతంబునం జేసి యాపుణ్యచారిత్రుఁడే విశ్వ సంధాయియైనట్టి జీవాభిమానంబుతో నొప్పు రాజద్విరాణ్మూర్తిఁ గల్పించి యామూర్తి విశ్వంబుతోఁ గూర్చి భూమిన్ బురశ్రేణిఁ గల్పించి తోడ్తోఁ హవిన్ సృష్టి గావించి యాయజ్ఞకర్మంబులే దేహమైయున్న గీర్వాణులం జేసి పార్థా వసంతంబుఁ గల్పించి యిధ్మంబు గావించి పార్థా శరత్సృష్టిఁ గావించి తోడ్తో హవిర్జాల

ము౯ జేసి యాసప్తసంఖ్యాతభాస్వత్పరిధ్యాళిఁగావించి త్రిస్సప్త
దీప్యత్సమిత్కల్పనల్చేసి యాదేవదేవుండనేకామరశ్రేణిఁ గల్పించి
పుంస్త్వంబుతో నొప్పు నుద్యత్పశువ్రాతము౯ జేసి యాయగ్నిబర్హి
స్సులం బ్రోక్షణశ్రేణియజ్వ౯ సృజించె౯ మహాదేవుఁడాకర్తచే
దేవతాసాధ్యజాలంబులం దృప్తిపొందించియాజ్యంబుఁగల్పించియ
వ్వాయు సర్గంబుఁగావించి పార్థాపశువ్రాతము౯ సర్వసంతుష్టిఁ
గావించి ఋగ్వేదముల్ సామముల్చేసిరద్దేవుదివ్యాననం బెద్దిబా
హుద్వయంబెద్ది యూరుద్వయంబెద్ది పాదద్వయంబెద్ది యాదేవు
నాస్యంబున౯ బ్రాహ్మణుల్బాహుల౯ క్షత్రియుల్ వైశ్యులూరు
ప్రదేశంబుల౯ శూద్రులు౯ మేటి పాదంబులంబుట్టి రాదేవుచిత్తం
బులో లోకజాలంబనేకంబుగాఁబుట్టె నాదేవు సామర్థ్యమిట్లైప్ర
వర్తిల్లె నీలోకనిర్మాయియైనట్టి దేవుండుసూర్యప్రభాభాసియైయం
ధకారంబుసంధిల్లకుండం బ్రవర్తిల్లె నీసృష్టికిన్నామకర్మాదులంజే
సి ధాత౯ బురస్కృత్యుఁగాఁజేసి యీసృష్టిగావించు నద్దేవుసమ్య
క్స్వరూపు౯ మహాధీరు సాధింపనీకర్మమేకాని యన్యంబులున్లేవు
తద్దేవతాధీశునింగూర్చి యజ్ఞంబుఁగావించి దివ్యాళిస్వర్గస్థులైనట్టు
భూదేవతల్ యజ్ఞకర్మంబుఁగావించి యద్దేవలోకంబునుం జెందిసౌ
ఖ్యంబులంబొంది రాదేవుఁడా భూమి విశ్వంభరాకారముం జేసికూ
ర్మాకృతిం ధారముందాల్చె నాదేవుగర్భంబునన్బ్రహ్మవర్తిల్లె నేస్వా
మికాజన్మముల్లేక జన్మంబులోఁగర్మజాలంబు లధ్యాత్మవేత్తల్పరి
క్షింతురే దేవుఁడీలోకసంతృప్తికై జన్మముల్దాల్చి సౌఖ్యంబుదుః
ఖంబునుం జెందు నేస్వామికీ లక్ష్మియు౯ భూమిధర్మార్థకామాళి
కి౯ లోనుగానుండునద్దేవుసు శ్లోకముల్ బ్రహ్మరుద్రాది దేవాళికీ
ర్తింపభక్తాళి తేజోమయంబైనలోకంబు నందుండు నాదేవునిన్

నిత్యునిఁ సత్య సంకల్పునిఁ సర్వకల్యాణునిందుఃఖ సంహారకుఁ సన్నుతింతుఁ మదిఁ *॥గీ॥ విషయగుణములనన్నిటి వెలయఁజేయు। విషయగుణవర్జన క్రియావిలసితుండు। సక్తిలేక ప్రపంచ సంసక్తుఁ డగుచు। గుణియునిర్గుణియునుగాక ప్రణుతికెక్కు॥ వ॥ మఱియు భూతంబులయంతరంగ బహిరంగంబులును జరాచర సృష్టియు ననంతుండత్యంత సూక్ష్ముండుగావున విజ్ఞేయుండును నజ్ఞానులకు దూరస్థుండును విజ్ఞానులకు సమీపస్థుండునునతండ ॥ గీ ॥ ప్రాణులకుఁదానభిన్నమైపరగుచుండుఁ । ప్రాణులందును భిన్నమై పరగనుండు । జనన మొనరించుఁబోషించు సంహరించుఁ । గణకుఁ దన్మూర్తి మదినెఱుఁగంగవలయు ॥వ ॥ మఱియు సూర్యాగ్ని చంద్ర తేజంబులఁ బ్రకాశింపఁజేయువాఁడును శాస్త్రజన్యంబగు జ్ఞానంబు తానయైనవాఁడును సత్త్వగుణంబున జ్ఞేయుండైన నారాయణుండును నమానిత్వాదంభత్వ ప్రభృతి లక్షణ జ్ఞానంబుచేతఁ బొందఁదగినవాఁడును సర్వ భూతహృదయస్థుండును నగువాఁడతండు ॥ గీ ॥ ప్రకృతి పురుషులలోనుండుచార్థనాదు। శక్తియును నాదియైనయంశంబుఁగాన। గుణములనువికారంబులఁగురుకులీన । ప్రకృతిచేనైనవానిఁగాఁబరగనెఱుఁగు॥ వ ॥ వినుము కార్యంబగు దేహంబునకును గారణంబగు సుఖదుఃఖ సాధనేంద్రియంబులకుం బ్రకృతి కర్తృత్వంబునందు హేతువని చెప్పంబడు జీవుండు ప్రకృతిజన్యంబగు సుఖదుఃఖంబులకు భోక్తయై యుండియుఁ బ్రకృతి సంధానంబు గలుగుటం జేసి భోక్తృత్వంబునకు హేతువని చెప్పంబడును॥ సీ॥ పురుషుండు ప్రకృతితోఁ బొందుఁజేయుటఁజేసి ప్రకృతి వశంబునఁ బ్రభవ మొంది । సుఖమును దుఃఖంబుఁబోలయక మేప్రొద్దననుభవింపుచునుండు ననఘచరిత।

---

* ఈ దండకములోని విశేషభాగము పురుషసూక్తమునుండి గ్రహింపఁబడినది.

యుత్తమయోనులనుద్భవించుటకును నీచయోనులఁబుట్టి నెగడుట
కును। సుకృతదుష్కృతములసొరిదిఁగావించుటకింద్రియసంఘంబు
హేతువరయఁ। గానజీవుండు ప్రకృతితోఁగలిసియుండుఁ । జిత్ర
మగుదండ ధరుబాధఁజెందునప్పు। డినుముతోడఁగూడినయనలు
మాడ్కిఁ। దనుజు దుఃఖంబునొందెడు జననిపోల్కి॥ వ॥ వినుము స
మీపంబున సాక్షిమాత్రుండునై ప్రవర్తించువాఁడును సన్నిధిమా
త్రంబుచేతను గ్రాహకుండును గర్తయు భోక్తయు మహేశ్వరుం
డును బరమాత్ముండునని చెప్పంబడు పురుషుండు దేహస్థుఁడై
యుండియుఁ బ్రకృతిగుణంబులతో యుక్తుండుగాఁడు॥ గీ॥ ఇవ్విధం
బునఁబురుషుని నెవ్వఁడెఱుఁగుఁ । బ్రకృతినెవ్వఁడు సుఖదుఃఖ భరి
తుఁగాఁగ। నెఱుఁగునతఁడెట్లువర్తించు నెపుడుఁబార్థ। మగుడఁబు
ట్టువులేక సమ్మదమునొందు॥ వ॥ కొందఱు విశిష్టమతులుపురుషుం
డగువాసుదేవుని ధ్యానంబువలనఁ దమదేహంబునందు శుద్ధంబగు
మనంబుచేతంజూతురు కొందఱు సాంఖ్యంబున నఖండదర్శనపరు
లై బాలోన్మత్తపిశాచ చిహ్నంబులవర్తింతురు కొందఱష్టాంగ
యోగంబులచేత నారాధింతురు కొందఱు హృదయస్థుండయిన
పరమపురుషుని నిరంతరావలోకనంబు సేయుచు వేదోక్తకర్మం
బులాచరించి యాతనికి సమర్పణంబు సేయుదురుమఱియును॥ గీ॥
ధరణిసామాన్య భక్తులుగురుముఖోక్తిఁ । దనరిహరిపూజఁగావిం
తురనఘచరిత। దానసంసారనీరధిఁదాటివారు। మెల్లమెల్లనె మో
క్షంబుకొల్లగొంద్రు॥గీ॥ స్థావరముజంగమమునను సంజ్ఞలొదవఁ।
బ్రభవమొందెడు వేళలఁబాండవేయ । జ్ఞానసంయుక్తచిత్తుఁడు
నాశమొందఁ। డనుచుఁదెలివితోఁజూచినయదియచూపు॥ వ॥ మఱి
యు సమస్తభూతంబులందును వాసుదేవుండు సమత్వంబుననుం

డునని యెవ్వఁడు చూచునతండు యోగంబుచేత జీవునిన విద్యా సంకలితునిం జేయక విముక్తునిం జేయు॥ గీ॥ కర్మములకెల్లఁబ్రకృత యే కర్తయనుచు। శోభితంబుగ నెవ్వఁడు చూచుచుండుఁ। గర్మ గాఁడని జీవునిఘనతఁజూచు। నమ్మహాత్ముఁడుచూచిన యదియెచూ పు॥ వ॥ మఱియుఁబ్రకృతి ప్రళయంబునందుఁ జరాచరసృష్టి తన యందుఁజెందిన దానిఁగాఁజేయునని యెవ్వఁడుచూచుఁ బ్రకృతివ లన సృష్టికాలంబులందుల భూతంబులు విస్తరిల్లునని యెవ్వఁడు చూచునతండు బ్రహ్మంబునొందు ॥ గీ ॥ సర్వగతమైన గగనంబు సౌమ్యవృత్తి। వానిలోపల లిప్తంబుగానియట్లు । నిఖిలదేహంబు లందును నెఱివసించు।జీవుఁడందులలిప్తతఁజెందకుండు॥ గీ॥ఒకఁ డగు సూర్యుఁడాకాశముపగమించి। సకలలోకమువెలిఁగించు సా మ్యమునను। దేహి దేహంబు సర్వంబుఁదేజరిల్లఁ। జేయు దేహగతుం డునై సిద్ధమనఘ॥గీ॥ ఆదిశూన్యుండు పరమేశుఁడజుఁడుఘనుఁడ। నవ్యయుఁడు నిర్గుణుఁడునైన యట్టిజీవుఁ। డనఘ దేహంబులోనఁ దా నధివసించి। చేయకుండును లిప్తతఁజెందకుండు॥ గీ॥ అరయఁ గను దేహజీవుల యంతరంబు । ప్రకృతిచే ముక్తిజీవుఁడుపడయు తెఱఁగు। జ్ఞానదృష్టిని జూచునమ్మానవుండు। భూరికైవల్యసౌఖ్యం బుఁబొందుఁబార్థ॥

ఇది ప్రకృతి పురుష విభాగయోగంబను త్రయోదశాధ్యాయము.

చతుర్దశాధ్యాయము.

వ॥ అని మఱియు శ్రీభగవంతుండర్జునునకిట్లనియె॥ గీ॥ చె ప్పెదను జ్ఞానమార్గంబు శ్రేష్ఠతరము। పరమసుజ్ఞానమిష్టశోభా ర్థనీకు। దేనినెఱిఁగినమునులెల్లఁదేజరిల్లి। ముక్తిఁబొందిరి సంసార

మోహమెడలి॥ గీ॥ ఇట్టిసుజ్ఞానసాధనం బెఱుఁగుజనులు। నాదుస
ద్గతిఁ జెందిరినయచరిత్ర। జననమందరువిను బ్రహ్మసర్గమునను। బ్ర
ళయదుఃఖంబునొందరు ప్రాభవమున॥ గీ॥ ప్రకృతిపత్ని స్వరూ
పమై పరగునాకు। దానియందు మదంశంబుదగులుపఱుప। బ్రహ్మ
రుద్రాది దేవతాప్రముఖమైన। సకలభూత ప్రపంచంబు సంభవి
ల్లు॥ గీ॥ సకలయోనుల వివిధమై సంభవించు। భూతజాలంబునకు
నెల్లఁబురుషవర్య। ప్రకృతిజనని స్వరూపమైపరగుచుండుఁ।దలఁప
బీజప్రదుండైన తండ్రినేన॥ వ॥ మఱియుఁ బ్రకృతిసంభవంబులగు
సత్వరజస్తమోగుణంబులు దేహంబునందునున్న యవ్యయుండగు
జీవుని స్వకార్యంబులకు సుఖదుఃఖమోహంబులచేత బద్ధునింజే
యు॥ గీ॥ రజము రాగాత్మకంబది ప్రబలతృష్ణ। వలనసంగంబువ
ల్లభవంబునొందుఁ। గర్మసంగంబుచేతనుత్కటముగాఁగ। బద్ధుఁ
జేయును జీవునిఁబాండుతనయ॥ వ॥ మఱియుసత్వగుణంబు శోకా
దికారణంబులు గలిగినను దాని వెంబడింబడఁజననీక జీవునిసుఖయు
క్తునింజేయుఁదమోగుణంబు జ్ఞానాది కారణంబులుగలిగినను బ్ర
మాదంబునంజీవునిం బ్రవర్తింపంజేయు మఱియుఁదమోగుణంబా
లస్యంబునంబ్రవర్తింపఁ జేయునదియునుంగాక ॥ గీ ॥ తమముర
జమునుద్రోచిసత్త్వంబు పొడము। సత్త్వతమములఁద్రోచిరజంబు
పొడము। సత్వరజములఁద్రోచి వాసవతనూజ। తమముపొడ
మును వినుమదృష్టమునఁజేసి॥ క॥ జ్ఞానంబింద్రియపదమున। మా
నుగదీపించునేని మహితయశోర్థి। వానింబ్రవృద్ధసత్వా। నూనగు
ణాధారుఁగాఁగనూహింపుమదిక్॥ వ॥ మఱియు రజోగుణప్రవృ
ద్ధతముండగువానికి లోభవృత్తియు గృహారామక్షేత్రనిర్మాణో
ద్యోగంబును సంకల్పవికల్పాసక్తియు దృష్టమాత్రంబులగు సకల

వస్తువులందును సంగ్రహణేచ్ఛయుంగలిగి వర్తిల్లు॥ సీ॥ అవివేకయు
క్తుఁడైయుడఁగియొక్కొక వేళ సదసద్వివేకతసలుపకుండు। నుద్యో
గహీనుఁడైయుండియొక్కొక వేళఁగర్తవ్యమేమియుఁ గానకుండు।
వివిధవిధాజ్ఞానవికలుఁడై యొకవేళ మోహవిభ్రాంతిచే మునుఁ
గుచుండు। దుష్టసాంగత్యంబుతోడరి యొక్కొకవేళ సజ్జన సం
ఘంబుజతనురోయు। నిట్లువరుఁడు తమోగుణంబెంతయేని। వృద్ధిఁ
బొందిన నాగమవిధినియుక్త। కర్మదూర తమఃకర్మకలితుఁడగు
చు। సంచరించును గురువంశ జలధిచంద్ర॥ క॥ రాజసుఁడు మర
ణమునకును। భాజనమైపిదప మనుజభావమునొందన్। భూజగ
తిఁదామసుఁడువి। భ్రాజితభుజశౌర్యపొందుఁబశుభావంబున్॥ గీ॥
సత్వగుణవృద్ధిగలిగిన సజ్జనుండు। మరణకాలంబునను దానిమహి
మవెలయ। విమలమైనట్టి బుధయుక్తవిమలలోక। మునవసించును
గల్మషములనుద్రోచి॥ గీ॥ ఘనతరసుఖంబుసాత్వికకర్మమునను।
గలినదుఃఖంబురాజస కర్మమునను। గౌరవోత్తమ తామసకర్మ
మునను। నరయ నజ్ఞానమునుఫలంబయ్యెఁజుమ్ము॥ గీ॥ సత్త్వగుణ
మున జ్ఞానంబు సంభవించు। లోభమొదవురజోగుణలాభమునను।
మోహమజ్ఞానముఁబ్రమాదమును జనించుఁ।బొండవేయతమోగు
ణప్రాప్తివలన॥ గీ॥ ఊర్ధ్వలోకంబున వసించునురుతరంపు।సత్త్వ
గుణమున వర్తిల్లుసజ్జనుండు। రాజసుఁడు మర్త్యలోక సంప్రా
ప్తినొందుఁ। దామసుఁడుపొందు నరకంబుతథ్యమిదియు॥ వ॥ మ
ఱియు వివేకుండైన భక్తుండు సత్వరజస్తమోగుణంబులు కర్మా
ధీనంబులుగాని కర్తయొకండు లేఁడని తలంచు నెప్పుడెప్పుడు గు
ణంబులకంటె జీవునినన్యుఁగా నెఱుఁగునప్పుడె మద్భావంబునొం
దు॥ గీ॥ ప్రాకృతములగుగుణములు పాయఁద్రోచి। విజ్ఞానవ్యయు

నాత్మలో వెలయఁజూచు। నతఁడు మోక్షంబునొందు నోయనఘచ
రిత। జన్మమృత్యుజరాదుఃఖజలధిఁగడచి॥ వ॥ అనినవిని యర్జునుం
డిట్లనియె॥ క॥ ఏచిహ్నంబుల గుణములఁ। బాచి ప్రవర్తించు దే
హి పరఁగఁగవాఁడే। యాచారంబుననడుచును। నాచరణగుణంబు
లెట్టులలవడఁబాయుక॥ వ॥ అనియడిగిన శ్రీభగవంతుండిట్లనియె
గుణాతీతుండగు యోగీశ్వరుండు సత్త్వాదిగుణ కార్యంబులగుణ
ప్రకాశవృత్తి మోహంబులఁబొందినప్పుడు ద్వేషంబునొందఁడు
తద్గుణకార్యంబులు నివృత్తంబులైన యప్పుడు సంతసింపఁడు॥ క॥
గుణకృత సుఖదుఃఖంబుల। నణుమాత్రముఁజలన మొందకవిమెల్ల
నుద। ద్గుణకార్యంబులెయనుచును। బ్రణతుండగు దేహిసాక్షిభా
వముచేతక॥ గీ॥ సౌఖ్యదుఃఖంబులందును సదృశబుద్ధి। గలిగిసమ
లోష్ట పాషాణకాంచనంబు। నభినుతియునింద ప్రియమును నప్రి
యంబు। సమముగాఁజూచునట్టి వాఁడమరయోగి॥ వ॥ మఱియు
మానావమానంబులయందును మిత్రామిత్ర పక్షంబులయందును
సముండై సకలోద్యోగపరిత్యాగియగువాఁడు గుణాతీతుండని చె
ప్పంబడును॥ గీ॥ అన్యదేవతా గణముపైనాసవిడిచి। నన్నుఁబూ
జించుచుండు మానవుఁడుపార్థ। ప్రకృతిగుణసంగవర్జనపరతనొం
ది। బ్రహ్మభావంబునకుఁజాలఁబాత్రుఁడగును॥ గీ॥ ముఖ్యముగనవ్య
యంబైన మోక్షమునకు। ధన్యపరశాశ్వతంబైన ధర్మమునకు।
సంతతై కాంతికంబైన సౌఖ్యమునకు। దీప్తమగు బ్రహ్మమునకుఁ
బ్రతిష్ఠనేనె॥

ఇది గుణత్రయ నిరూపణ యోగంబను చతుర్దశాధ్యాయము.

పంచదశాధ్యాయము.

వ॥ శ్రీభగవంతుండిట్లనియె॥ గీ॥ ఊర్ధ్వమూలమధశ్శాఖమొనరనవ్య। యంబు నామ్నాయచయపర్ణ మనఁగఁ బ్రౌఢి। నెసఁగు నశ్వత్థవృక్షంబు నెవ్వఁడెఱుఁగు। నతఁడు వేదార్థసంవేదియనఁగఁబడును॥ వ॥ మఱియు నాసంసారవృక్షంబునకు సత్త్వాదిగుణప్రవృద్ధంబులును విషయప్రవాళంబులునునగు బ్రహ్మాది పిపీలికాంతసుకృతదుష్కృతజీవ శాఖలూర్ధ్వలోకంబునను నధోలోకంబునను వ్యాపించు దానికి నధఃప్రవృత్తులగు రాగద్వేషాదిమూలంబులుకర్మానుబద్ధంబులై మనుజలోకంబునఁ గ్రిందనుమీఁదను బ్రవర్తించు॥ ఉ॥ దీనికి నాదియంతముఁ బ్రతిష్ఠయురూపము మర్త్యులెవ్వరుం। గానరు గూఢమూలమిది కౌరవవంశజవిస్ఫురత్కుఠారం। బైనయసంగశస్త్రమున నార్యవరేణ్యుఁడు నిశ్చలాత్ముఁడై। దీని దృఢంబుగాఁ దునిమి దీపితమోదమునొందునిశ్చలుల్॥ సీ॥ ఆమీఁద దానికి నాశ్రయభూతమై వర్తించుచుండెడి వనజనాభుఁ। దనుఁజెందుభక్తసంతతికిఁబునర్జన్మ పరిహారమొనరించు పరమపురుషు। వెదకంగవలయు నేవిశ్వ రక్షకుచేత నరయఁబురాతనమైనయట్టి। సంసారవృక్షంబు సంభవంబై చాలవిస్తారమును బొందెవిశ్రుతముగ। నట్టి వేదాంత వేద్యునినాదిపురుషు। సర్వలోకైకవంద్యుని సర్వసాక్షిఁ। బద్మలోచను దేవేశుఁబరమపుణ్యు। శరణుబొందెదననుచును సజ్జనుండు॥ సీ॥ మానంబుచేతను మసలక యేప్రొద్దు మోహంబుచేతను మొక్కపోక। పుత్త్రాదిసంసర్గభూరిదోషమడంచి యధ్యాత్మవిద్యచేనతిశయిల్లి। కామంబులన్నియుఁగడపలఁగావించి సుఖదుఃఖనామ విస్ఫూర్తిగఁబుగు। ద్వంద్వంబులేమియుఁ దనదరిం జేరనీక విజ్ఞానసంపత్తి వెలయనొంది। సంచరించు మహా

ష్ఠుఁబచ్చి చచ్చి। పుట్టిపుట్టి విపన్నతఁ బొందకుండు। రట్టిసుస్థాన
మైన యవ్యయపదంబుఁ । జేరిభూలోకమునకును రారు పార్థ ॥
గీ॥ ఎచట సూర్యప్రకాశంబులేసఁగకుండు। నెందునన లేందుకాం
తులుఁ జెందకుండు। నందువర్తించి తిరిగిరా రనఘభువికి। నదిమె
మామకనిర్వాణమని యెఱుంగు ॥ వ ॥ మఱియు నాయంశంబును
సనాతనుండునునగు జీవుండు ప్రళయంబులయందు నాయందులీ
నుండగుచుఁ, దన్నుఁబరివేష్టించిసమనంబునుదశేంద్రియంబులను బ్రా
ణంబులందీసికొనివచ్చి జీవలోకంబునందు సృష్టికాలంబున సంసా
రియై వర్తించు॥ గీ॥ దేహముననుండు జీవుండు దేహమునకు। నే
గుతఱినింద్రియాదుల నెల్లఁ గొనుచుఁ । బోవువాయువు పుష్పంపు
తావిఁ గొనుచుఁ। బోవుచాడ్పుననో పాండు భూపతనయ ॥ ఉ ॥
శ్రోత్రము జిహ్వ నాసికము శోభనగాత్రము దీప్తవిస్ఫుర। న్నేత్ర
ముమానసంబుఁగడు నేర్పునజీవుఁడు పొందిశబ్దముల్। ఘ్రాతరసం
బుఁదావియును స్పర్శము రూపమునాశ్రయించిత। చ్చిత్రవిచిత్ర
సౌఖ్యములఁ జెందుచునుండును పాండవోత్తమా॥ వ ॥ మఱియు
గుణాన్వితుండగు జీవుండు దేహంబునందుండి వేఱొక్క దేహం
బున కభిగమించునప్పుడైనను దేహగతుండైన తఱి నయ్యె విష
యంబు లనుభవించు వేళనైనను మూఢాత్ములు గానలేరు జ్ఞానచ
క్షుషులైన మహాత్ములు చూచుచుందురు ॥ గీ ॥ యత్నపరులైన
యోగీంద్రులాత్మయందు । సుస్థిరుండగు జీవునిఁ జూతురనఘ। య
త్నపరులయ్యు నవిశుద్ధమైనమనము। గలుగువారలు జీవునిఁ గాన
లేరు॥ గీ॥ ఏదియాదిత్యగతమైన యిద్ధతేజ । మెద్ది చంద్రునిలోపల
నెసఁగుదీప్తి। యెద్దివైశ్వానరుందు వహించుకాంతి । యనఘయ
దియెల్లనాయదియనుచు నెఱుఁగు॥ గీ॥ భూతధాత్రినధిష్ఠించి భూ

తసమితిఁ। బరగధరియింపుచుండుదు బలముచేత। రసమయుండై
నయట్టి చంద్రముఁడనగుచు। నోషధులకేనొనర్చుదుఁబోషణంబు॥
గీ॥ నేనవైశ్వానరుండనై నిఖిలమైన । భూతసంఘంబుమేనులఁబొ
సఁగఁజొచ్చి । శౌర్యనిరతిఁబ్రాణాపానసహితవృత్తి । భక్ష్యభో
జ్యాదిపచనమేర్పడనొనర్తు॥ వ॥ మఱియు సకలప్రాణిహృదయం
బులయందు నంతర్యామిత్వంబున వర్తించువాఁడనేను నావలనఁ
బ్రాణులకు స్మృతియును జ్ఞానంబును సంభవిల్లు సర్వవేదంబుల
చేత వేద్యుండనైన సర్వవేదాత్మకుండు నేన సర్వసంప్రదాయ
కంబులకు జ్ఞానంబు నుపదేశించుగురుండు నేన వేదాంతవేద్యుం
డును నేనయని తెలియుము ॥ గీ ॥ క్షరుఁడునక్షరుఁడనునట్టిసం
జ్ఞబోధ। పురుషులిరువురు జగమున భూరితేజ। క్షరుఁడు దేహం
బుగా మదిఁజర్చసేయు । మక్షరుఁడు జీవుఁడని చూడుమాత్మలో
న॥ గీ॥ వీరలిరువురకంటెను వేఱయగుచుఁ । బరగుపరమాత్మ
యనుపేరి పురుషుఁడొకఁడు । మూడులోకంబులందుండి ముఖ్య
వృత్తి। నింతయును బాలనముసేయు నీశుఁడతఁడు॥ గీ॥ క్షరుసతి
క్రమమేనరింపఁజాలువాఁడు । నక్షరునికంటె నుత్తముఁడైనవాఁ
డు । గాన లోకంబులందు నాగమములందు । నలరుచుండుదుఁ
బురుషోత్తమాహ్వయమున॥ గీ॥ ఎవ్వఁడేనియు సిద్ధమౌ నెఱుక
చేత। మత్తమైనట్టి మూఢతమంబుమాని । నన్నుఁబురుషోత్తముని
గా మనంబులోన। నెఱుఁగునాతఁడు సర్వజ్ఞుఁడిద్ధచరిత॥ గీ ॥ శ్రీక
రంబుగనాచేతఁజెప్పఁబడిన । యిమ్మహాగోప్య మగుశాస్త్రమె
వ్వఁడేని। యెఱుఁగునాతఁడు కృతకృత్యుఁడెన్నఁదగిన । బుద్ధిమం
తుఁడుసుమీ పాండుభూపతనయ॥

ఇది పురుషోత్తమప్రాప్తియోగంబను పంచదశాధ్యాయము.

షోడశాధ్యాయము.

వ॥ శ్రీభగవంతుండిట్లనియె॥ సీ॥ దేవసంపదచేతఁ దేజరిల్లెడు యోగి భయమించుకయు లేకపరగుచుండుఁ। జిత్తంబుమత్సరాయత్తతవిలసిల్లు జ్ఞానయోగంబున ధ్యానుతుండు। దానధర్మములందు తాత్పర్యశీలుండు నిశ్శంకుడింద్రియనిగ్రహమున। యజనక్రియలయందునతుల ప్రమోదుండు స్వాధ్యాయపఠనభాస్వతతనుండు। తపములందును మిక్కిలి ధన్యపరుఁడు। వక్రభావంబునొందకవన్నెకెక్కు। సకలజనములుఁదనుఁజూచి సన్నుతింపఁ। బౌరుష శ్రీసమాశ్రయాపాండవేయ॥ వ॥ మఱియునమ్మహానుభావునకుఁబరపీడా వర్జనంబును సత్యంబును క్రోధరాహిత్యంబును నుదారత్వంబును శాంతియుఁబారుష్యరాహిత్యంబును బరులపైదోషంబుల నాపాదించ కుండుటయు నలోలత్వంబును మార్దవంబును సిగ్గును వ్యర్థక్రియారాహిత్యంబును గలిగియుండు॥ క॥ తేజముక్షమధృతిశౌచం। బాజిమహాద్ర హింసయడఁగుటగర్వ। త్యాజత్వముసత్సంపద। తేజంబును మనుజునందుఁదిరమగుఁజుమ్మీ॥ క॥ అతిమానదర్పభీతులు। నతులితకోపముఁబరుషభయంకరవాచా। లతయునునజ్ఞానంబును। జతురతఁబ్రాపించు నసురసంపత్తియెడక్॥ గి॥ దేవసంపద మోక్షంబుతెరువుఁజూపు। నసుర సంపదనరకంబునందఁజేయు। దేవసంపదఁగలవాఁడ వీవుపార్థ। సంశయింపఁగవలదు విషాదమునను॥ క॥ దేవాసురగుణయుక్తుల। శ్రీవల్లభుఁడాదిసృష్టిఁజేసెనుజుమ్మీ। దేవగుణమంతచెప్పితి। భావజ్ఞాదైత్యగుణము పరగఁగవినుమా॥ వ॥ మఱియునాసుర సంపదగలవానికి ధర్మంబునందునివృత్తియు నధర్మంబునందుఁబ్రవృత్తియు శౌచంబును నాచారంబును సత్యంబు

నుంగలుగకుండు ॥ సీ ॥ సకలప్రపంచంబు సత్యంబుగాఁజూచు
వేదశాస్త్రంబుల విశ్వసింపఁ । డఖిలజగంబు ధర్మాధర్మసుప్రతి
ష్ఠా శూన్యమనిచాలఁజర్చ సేయు । నీలోకమునకెల్లనీశ్వరుండ
నఁగలేఁడిదినిశ్చయంబని మదిఁదలంచు । స్త్రీపుంసయుగళంబుసృ
ష్టికెల్లను గారణంబని మిగులవాదంబుసలుపుఁ । గాంతలకుఁబురు
షులకెల్లఁగలుగునట్టి । కామవిభవంబు దీనికిఁగారణంబు । గాని
మఱికారణంబేమిగలుగదనును । దనుజ సంపదగలిగిన మనుజుఁ
డనఘ ॥ గీ ॥ ఇట్టియజ్ఞానదర్శనమెసఁగనొందు । నల్ప మతియై
నయట్టి దుష్టాత్ముఁడుగ్ర । కర్మహారియునైజగ త్క్షయముఁకోఱకు ।
నఘుపుజన్మంబునొందువాఁడహితుఁడగుచు ॥ వ ॥ మఱియునద్దు
రాత్ముండుశక్యంబుగాని కోరికలనాశ్రయించి దంభమాన మదా
న్వితుండై మోహనక్షుద్రదేవతల నారాధించి నిక్షేపాదులఁగో
రుచుమద్యమాంస విషయంబులగునపవిత్ర వ్రతంబులనడుపుచుం
బ్రవర్తిల్లు ॥ గీ ॥ అపరిమితమైనచింతను నాశ్రయించి । మరణ
మొందెడునందాఁకమసలుచుండుఁ । గామభోగంబు పరమార్థ
గతి యటంచు । నిశ్చయంబుగవర్తించునీచనరుఁడు ॥ క ॥ మిక్కి
లియాశారజ్జులఁ । జిక్కిమిళితాక్రమరోషచేతస్కుండై । యె
క్కుడుగాభోగార్థము । దక్కకయన్యాయమనను ధనతతిఁగో
రున్ ॥ క ॥ ఇదినాకులబ్ధమైనది । యిదినాకుఁబ్రియంబుచాలని
దిగలుగుచు ను। న్నది యిదికాఁగలయదియని। కొదుకుచు నేప్రొ
ద్దుసొమ్ముఁగూర్చఁగడంకన్ ॥ వ ॥ మఱియునిప్పుడొక్కశత్రుని
వధియించితినింకకొందఱ శత్రువులవధియింపవలయును బ్రభుండ
నేనభోగియు నేనకృతకృత్యుఁడనేనయనితలంచు ॥ గీ ॥ ఆఢ్యుఁడ
ను నేన కులవంతుఁడైనవాఁడఁ । నేనమఱినాకు వేరుసమానులె

చట । యజ్ఞ మొనరింతు నర్థుల కర్థమిత్తు । సంతసముఁగాంతు
ననుచునజ్ఞానుఁడగుచు ॥ గీ ॥ బహుళవిషయానుసక్తివిభ్రాంతుఁ
డెవఁడు । మోహజాలసమావృతమూఢుఁడెవఁడు । కామభో
గసమాసక్తి కలితుఁడెవ్వఁ । డట్టివాఁడుగ్రనరకంబునందుఁజెం
దు ॥ వ ॥ మఱియుదుష్టాత్మునకుఁదన్నుఁదాఁబొగడు కొనుట
యు దాంభికత్వంబున నవిధిపూర్వకంబుగ యజ్ఞంబు సేయుట
యుఁగలిగియుండు ॥ గీ ॥ బలముఁగ్రోధంబుదర్పంబుఁబ్రబలకా
మ । మునునహంకారమునుగల్గియనుదినంబుఁ । దనకునొరులకు
నాత్మమైతనరునాకు । ద్వేషియగుననసూయాసముద్వృత్తినతఁ
డు ॥ గీ ॥ నాకుద్వేషులునైనట్టినరులఁ బార్థ । వ్యాఘ్రసింహాది
యోనులయందుఁబుట్టఁ । జేయుదును సతతంబు నామ్నాయమం
దు । నశుభకర్ములుఁగ్రూరులునగుటఁజేసి ॥ గీ ॥ ఆసురములైన
యోనుల నరయఁబుట్టు । జనులు మూఢాత్ములై జన్మజన్మముల
ను । నన్నుఁబొందంగ లేక యాపన్నులగుచు । నధమ గతిఁబొం
దుచుందురనఘచరిత ॥ గీ ॥ కామమును లోభమోహము లట్టి
గాను । నారకద్వారములు నాత్మనాశకములు । గాననీమూఁడు
గుణములఁగట్టువడక । సంచరింపంగవలయును సజ్జనుండు ॥వ॥
నరకద్వారంబులగు కామక్రోధ లోభంబులు విడిచి నరుండు
మోక్షకరంబులైన తపోయోగాది కర్మంబులాచరించి పరమగ
తింబొందును ॥ గీ ॥ ఎవ్వఁడేనియు శాస్త్రంబులెడలఁద్రోచి ।
కామరతిని వర్తించిన కష్టజనుఁడు । జ్ఞానసుఖమును మోక్షంబుఁ
గానలేక । మహిత సంసారజలరాశిమగ్నుఁడగును ॥ గీ ॥ కాన
శాస్త్రంబు ప్రామాణికముగ నెఱిఁగి । చేయవచ్చిన యవియు

నుజేయరాని । యవియుఁదెలియుచు శాస్త్రోక్తమైనయట్టి । క
ర్మములుసేయుచుండుము నిర్మలాత్మ॥

ఇది దైవాసురసంపద్విభాగయోగంబను షోడశాధ్యాయము.

సప్తదశాధ్యాయము.

వ॥ అనినవిని యర్జునుండిట్లనియె॥ గీ॥ శాస్త్రవిధిలంపటుఁ
డుగాక శ్రద్ధతోడ । నెవ్వఁడేనియు యజనంబులెసఁగఁజేయు ।
నతనికెవ్యోదిగతితదీయంపుశ్రద్ధ । సాత్వికియొరాజసియొతమ
స్సంశ్రితయునో॥ వ॥ అనినశ్రీభగవంతుండిట్లనియె ॥గీ॥ శ్రద్ధయున
ఘాత్మత్రివిధమైజరగుచుండుఁ। బూర్వకర్మంబు సంస్కారభూతమ
గుచుఁ । బ్రథితమైనట్టి సాత్వికిరాజసియును । దామసియునగువి
వరింతుదానినీకు॥ వ॥ వినుముశ్రద్ధసత్త్వానుసారిణియైన వివేకం
బునుగలిగియుండుఁ; బురుషుండుశ్రద్ధామయుండైశ్రద్ధగలిగవర్తి
ల్లువాఁడుత్తరజన్మంబునను శ్రద్ధగలవాఁడై ప్రవర్తిల్లును॥ఉ॥ దేవ
చయంబు సాత్వికుఁడుదీపితభక్తినుపాస్తిసేయునో । ధీపరయ
క్షరాక్షసతతిందగఁగొల్చును రాజసుండుతాఁ । గావరమొంది
తామసుఁడుకష్టతరంబగు ప్రేతభూతసం । సేవలు సర్వకా
లమును జేయుచునుండును గోరికతోడుతన్॥ ఉ॥ కామమురా
గముంబలముఁగల్గియహంకృతి దంభయుక్తుఁడై । యేమనుజుండు
శాస్త్రవిధినెంతయుఁదుచ్ఛముగాఁదలంపుచున్ । భూమికిభీకరం
బయిన భూరితపంబొనరింపుచుండునా । పామరునాసురక్రియ
లఁబర్వినవానిఁగనిశ్చయింపుమా ॥ గీ॥ తానుదుర్బలుఁడైదేహ
ధారిమిగులఁ । గనుబృథివ్యాదిభూతంబులను గృశంబు । గాఁగ
లంపటమొనరింపఁగన్నవాని । ననఘయాసురనిశ్చయుండనియె

ఱుంగు ॥క॥ ఆహారయజ్ఞతపములు । మోహాగుణవిగూర! దా
నములువివిధములై । దేహాతతియందువర్తిలు । నూహింపఁగగు
ణవిభేదమొందినకతనన్ ॥వ॥వినుమాయుస్సత్త్వబలారోగ్యసుఖప్ర
వర్ధనంబులునురసవంతంబులునుస్నిగ్ధంబులును హృద్యంబులునగు
చతుర్విధాహారంబులు సాత్త్వికప్రియంబులు॥సీ॥ మిగులఁజేఁదునకు
ను మెచ్చునీచుండును ఘారితోషమునొందుఁబులుసునకును । లవ
ణంబుహెచ్చినఁదవిలివేడుకపడు నత్యుష్ణభోజనంబాహరించు।మి
రియంబుమించిన మిక్కిలి ప్రియమందుఁగొ్రవాడు దగఁగోరు
చుండుఁ । బోరినాసికాపుటంబులఁబొగల్ వెడలించు నావపచ్చ
ళ్లకునలరునెపుడు। మఱియునుఃఖంబుశోకంబు మహితమైన। యా
మమందునఁగల్పించునట్టిభక్ష్య । భోజ్యచోష్యంబులెల్లనింపుగ
భుజించుఁ । బాండవేయ రజోగుణభాజనుండు ॥ ఉ॥ వండినవె
నక్కజామునకు వర్ధితశైత్యకమైనయన్నముల్ । ఖండితసారమైన
యతిగర్హితగంధములైనభక్ష్యముల్ । మెండుగఁ జల్దియెంగిలియు
మిక్కిలి దూష్యములైనవస్తువుల్ । పాండుజ తామసావళికిఁబా
త్రములై చనుచుండుభుక్తికిన్ ॥ గీ ॥ యజ్ఞకర్మంబుతనకుఁగా
ర్యంబటంచు । ఫలములేమియుఁగోరని ప్రాజ్ఞతముఁడు । విధి
యుతంబుగఁజేయునావిమలయజ్ఞ । మనఘసాత్త్వికమనుపేరనల
రుచుండు ॥గీ॥ ఫలముఁగాంక్షించి మిక్కిలిపరులచేత । నధికుఁ
డనిపించుకొనఁజాలనాశపొడమి । పురుషుఁడొనరించు యజ్ఞంబు
కురుకులేశ । రాజసంబనుపేరిటఁదేజరిల్లు ॥ గీ॥ మంత్రములు ద
క్షిణలు లేక మహితులైన । విప్రులకునన్నమిడుటకు వైరవులేని ।
జన్ముఁడుశ్రద్ధావిహీనుఁడై సలుపునట్టి । యజ్ఞమనఘాత్మ తామసం
బనఁగఁబరగు ॥ వ॥ వినుముదేవద్విజగురు ప్రాజ్ఞపూజనంబునుశౌచం

మును బ్రహ్మచర్యంబును నహింసయు శారీరంబగుతపంబని చెప్పం
బడును॥ గీ॥ అభయదంబును సత్యంబునభిహితంబుఁ। బ్రియము
నగు వాక్యమును వేదచయపఠనము। వాచికంపుఁదపంబన వ
సుధ వెలయుఁ। బాండవోత్తమ తెలియుము ప్రజ్ఞమెఱయ॥ గీ॥
భావశుద్ధియు నక్రూర భావమునుమ। నఃప్రసాదమువిమలమౌ
నవ్రతంబు। విషయములవల్ల నింద్రియవితతి మగుడఁ। బట్టుట
యు మానసంబనఁబరగుతపము॥ గీ॥ ఫలమొకింతయుఁ గోరక ప
రమమైన। శ్రద్ధతోడుత యోగులుసలుపునట్టి। త్రివిధమైనతపం
బును దివిజరాజ। తనయ సాత్త్వికమను పేరఁదనరుచుండు॥ గీ॥
అన్యులొనరించు పూజలకాసపడుచు। దంభమునఁజేయు తప
ముపృథాతనూజ। రాజసంబను పేరిటఁదేజరిల్లు। నధ్రువంబు
ను జలనంబు నగుచుమిగుల॥ వ॥ మఱియుదుర్జనుండు దురాగ్ర
హంబునం దనకుదుఃఖసంపాదకంబును నొరులకు హింసాకరం
బును గాఁజేయు నభిచారరూపంబగు తపంబు తామసంబనంబర
గుచుండు॥ క॥ కాలము దేశముఁ బాత్రముఁ। జాలఁగఁబరికిం
చి వీత సంశయుఁడగుచున్। మేలిమిఁగను నుపకారికిఁ। దాలిమి
నిడ సాత్త్వికాఖ్యదానంబయ్యెన్॥ గీ॥ అమరలోక సుఖంబుపై
నాసనైనఁ। గోఱిప్రత్యుపకారంబు కోఱకునైనఁ। గ్లేశము
ననిచ్చు దానంబుకీర్తిధుర్య। రాజసంబనుపేర విభ్రాజితంబు॥ గీ॥
దుష్టకాలంబునందును దుష్టదేశ। మున నపాత్రులకిచ్చుట వినుత
దేశ। కాలపాత్రంబు లాదవినఁగడునవజ్ఞ। యడర నీకుంట తామ
సమనఁగఁబడును॥ వ॥ వినుము మఱియు మంత్రంబునందుఁబ్రణ
వాదిలో నొకభాగంబు పరిత్యజించి మంత్రాత్మకంబయిన చతు
ర్వింశత్యక్షరంబులయందుఁబ్రణవాది వర్ణత్రయంబుపరబ్రహ్మనా

మ నిర్దేశంబవ్యయనది యు బ్రాహ్మణులకు యజ్ఞంబులకు వేదంబులకుఁ బూర్వంబునందుఁ జేయంబడియుండు॥ క ॥ ప్రణవోచ్చారణపరులై। గణుతింపఁగ యజ్ఞదానఘనతపములయం। దణుమాత్రంబును వికలత। గుణభరితా పొందనీరు క్షోణీదివిజుల్ ॥వ॥ మఱియు నాప్రణవంబు తరువాతి రెండవవర్ణంబునుచ్చరించి మోక్షకాంక్షులు ఫలత్యాగులునునైన మహాత్ములు వివిధంబులైనయజ్ఞదానాది క్రియలు సేయుచుండుదురు ॥ గీ ॥ దానిఁబాసిన వర్ణంబుధన్యచరిత। సాధుభావంబునందునొ సత్వమునను। మాంగళీకర్మములయందు మహితముగను। సంప్రయోగింపఁబడు సూరిజనముచేత॥ వ॥ మఱియు యజ్ఞతపోదానంబులయందావర్ణంబు చెప్పంబడునే తద్వర్ణ త్రయనామకుండగు వాసుదేవుండు ఫలంబుగాఁ గలిగిన పూజోపహార గృహాంగణ పరిమార్జనోపలేపనరంగవల్లికాదులును దక్షిణ్ణకోఱకైనయుద్యానశాలి క్షేత్రధనార్జనాది విషయకర్మంబును నాతృతీయవర్ణంబెయుని చెప్పంబడు వేతద్వర్ణత్రయాత్మకంబయిన పరబ్రహ్మంబు కీర్తింపబ్రాహ్మణుండు చేయుకర్మంబులకు సాద్గుణ్యంబు సంపాదిల్లును॥ గీ॥ శ్రద్ధసేయని హోమంబు జపముఁదపము। దానమును మఱియన్యసత్కర్మచయము। నిహపరంబుల సౌఖ్యంబులియ్యలేవు। శ్రద్ధకర్తవ్య మనఘాత్మ సర్వమునకు॥

ఇది శ్రద్ధాత్రయవిభాగంబను సప్తదశాధ్యాయము.

అష్టాదశాధ్యాయము.

వ ॥ అనినవిని యర్జునుండిట్లనియె ॥ క ॥ సన్న్యాసత్యాగంబుల । ధన్యప్రదత్వంబునాత్మఁదగనెఱుఁగఁగఁద। ద్వ

న్యస్త చిత్తుఁడైతిని । మాన్యస్థితి నాకుఁ జెప్పుమా వేశ్వరన్ ॥
వ ॥ అనిన విని శ్రీభగవంతుం డిట్లనియెఁ బుత్రధనాదివస్తువులు
ను బ్రహ్మచర్య గృహస్థ వానప్రస్థాశ్రమంబులకు నియమించి
న వేదోక్తకర్మంబులును శిఖాయజ్ఞోపవీతంబులును బరిత్యజిం
చిన పరివ్రాజకకర్మంబు సన్న్యాసంబని విజ్ఞాను లెఱుంగుదురు.
ఆశ్రమత్రయంబుల వసియించి వేదోక్త కర్మంబులు గావించి ఫలం
బులు గోరక వాసుదేవార్పణంబు సేయుట త్యాగంబని విజ్ఞాన
చక్షుస్సు లెఱుంగుదురు ॥ క ॥ హింసాదికరములనుచుఁ బ్ర । శం
సించరు కర్మములను సాంఖ్యులు భువిలో । హింసాకరమ్ములయినఁ బ్ర ।
శంసింతురు బుధులు దానసవనతపంబుల్ ॥ గీ ॥ త్యాగవిషయము
నయథార్థమ్ముగా మద్వి । చేఁ బ్రసక్తి వినుమసంశయతను । మూఁడువి
ధములగుచు మొనసి వర్తిల్లుఁద । త్యాగమహిమ వీతరాగహృదయ ॥
వ ॥ మఱియు విజ్ఞానులు యజ్ఞదానతపః కర్మంబులు నవశ్యకర్త
వ్యంబులుగా నాచరింతురు ॥ క ॥ కావున వేదోక్తంబులు । గావింపుచు
ఫలములందు గతసంగుండై । పావనుఁడై వర్తిల్లుట । ధీవరనామత
మ్ముగాఁగఁ దెలియుము మదిలోన్ ॥ గీ ॥ అరయ గృహమేధి మో
హంబునధిగమించి । నిత్యకర్మంబు చేయక నిలిచెనేని । యట్టి త్యా
గంబు తామసాహ్వయము నొందు । భూమిఁ బ్రఖ్యాతమగు సము
ద్దామచరిత ॥ క ॥ కాయక్లేశభరంబున । నాయాసభయంబొన
ర్చ ననికర్మంబుల్ । సేయకవిడిచిన త్యాగం । బాయతముగ రా
జసాఖ్యమది ఫలమిడునే ॥ గీ ॥ నిత్యకర్మంబులెల్లను నిర్వహించి ।
ఫలముసంగంబుఁ గోరని భద్రమైన । త్యాగమనఘాత్మ సాత్త్వికంబ
ని ధరిత్రిఁ । బెంపునింపును శాత్రవభీమశౌర్య ॥ వ ॥ సాత్త్వికత్యా
గసంపన్నుండగువాఁడు సుఖదుఃఖకరంబులయిన నిత్యకర్మంబుల

యందు స్నేహద్వేషంబులువర్జించి స్థిరబుద్ధియు వైష్ణవధర్మప
రుండునునై భ్రష్టత్వంబు నొందక విచ్ఛిన్నసంశయుండై ప్రవర్తి
ల్లు॥ గీ॥ దేహధారులు కర్మసందోహమెల్ల । సన్యసింపసమర్థులై
చనరుపార్థ । కర్మములుచేసి ఫలసంగకాంక్షమాని । హరికి నొ
ప్పించుటయెుంద్యాగమనంగనొప్పు॥ గీ॥ కర్మములుచేసి త్యాగంబు
గానలేక । కడంగుసత్వరజస్తమకర్మపరులు । నాకమును మర్త్య
లోకంబు నారకంబుఁ । జెందుదురుగాని సన్యాసిచెందఁడనఘ॥
గీ॥ కర్మసంసిద్ధులకు నెల్లఁగారణంబు । లైదుప్రాధాన్య సంపద
నతిశయిల్లు । సాంఖ్య వేదాంతముల సవిస్తరముగాఁగఁ। జెప్పఁ
బడినవి చెప్పెదఁజెలఁగవినుము॥ వ ॥ అధిష్ఠానంబనందగు శరీరం
బును గర్తయనందగు నహంకారంబును గరణంబులనందగుచక్షు
శ్శ్రోత్రాదికంబును వివిధచేష్టలనందగు ప్రాణాపానాదివ్యాపా
రంబును సూర్యాద్యధిదైవికంబగు దైవంబును నీయైదును గార
ణంబులు ॥ గీ॥ వాఙ్మనో దేహములచేత వరుసగాను । గర్మము
లు సేయునుద్యోగకలితులకును । న్యాయమైనను విపరీతమైనఁ
జేయుఁ । గలుగఁగాఁదగు నీయైదుకారణములు॥వ॥కర్మకారణము
లైదును నిట్లుండఁదా నేకర్తయని భావించుకొను దుర్మతి యాత్మ
తత్త్వంబుఁజూడన సమర్థుండైనశించు మఱియు నహంకృతభావం
బులేక యెవ్వనిబుద్ధియలిప్తంబయియుండు నతండు హింసలుగా
వించియు హింసాఫలబద్ధుండుగాకయుండు॥గీ॥ తెలియఁదగనది తె
లివిచేఁ దెలియువాఁడు । కర్మసంతతికుపదేశపరుఁడుపార్థ। కరణ
మును గర్మమునుగర్తకర్మసంగ్ర। హంబునకునివి హేతువులగుచు
నుండు॥గీ॥జ్ఞానమునుగర్మమును గర్త సత్వముఖ్య।గుణవిభేదవశం
బునగణుతికెక్కు।సాంఖ్యశాస్త్రంబునందును సమ్మతముగఁ।జెప్పఁ
బడియెను జెప్పెదఁజెలఁగివినుము ॥ వ ॥ మఱియు విభక్తంబులగు

బ్రహ్మాదిపిపీలికాంత జంతువుల యందును సమత్వంబును బ్రహ్మాభా
వంబు నెవనిచేతంజూడంబడునట్టి జ్ఞానంబు సాత్వికంబననొప్పు॥
గీ॥ సౌఖ్యదుఃఖంబులందును సక్తమగుచు। జీవజాలంబుతలపో
యు భావనంబు। రాజసజ్ఞానమనుచును భూజనంబు।గణుతిసేయు
నసుజ్ఞానఘనవివేక॥వ॥పరబ్రహ్మంబదృథంబై దేహంబందును బ్రతి
మాదులయందు సక్తంబయి యతథ్యంబును హేతురహితంబును
నయియల్పఫలకాంక్షిత్వంబు గలుగుట తామసజ్ఞానంబు॥ గీ॥ కా
మకాంక్షులచేనైన గాఢమగుచుఁ। దగునహంకారముననైనఁదను
వుచాల। దుఃఖమందంగఁ జేయునాతుచ్ఛకర్మ। మనఘరాజసమ
ను పేరనమరుచుండు॥ గీ॥ నియతమగుదానిమిక్కిలి నెగడఁజేసి।
రాగమున ద్వేషమునఁ జాలరతుఁడుగాక। ఫలముసంగంబునొల్ల
క పాఱద్రోచి। సరసుఁడగువానికార్యంబు సాత్వికంబు॥ వ॥
మఱియునాగామి శుభాశుభంబులు ద్రవ్యక్షయంబులుఁ బరపీడ
యు స్వసామర్థ్యంబును నహంకారంబుచేత విచారింపకచేయు
నది తామసకర్మంబు॥ గీ॥ ముక్తసంగుఁడహంకారమోచనుఁడు।
ధృతిమహోత్సాహముల యందుఁ దెలివికాఁడు। కర్మసిద్ధినసిద్ధి
నిగలఁకపడఁడు। సత్వసంయుక్తుఁడగు కర్తసజ్జనుండు॥ గీ॥ కర్మ
ఫలకాంక్షియైరాగ కలితుఁడగుచు। నశుచిలుబ్ధతహింసయునడ
రసుండు। హర్షశోకాన్వితుండగునట్టికర్త। రాజసుండను పేరి
టఁదేజరిల్లు॥ వ॥ మఱియు నానావిధుండును వివేకశూన్యుండు
ను నవినీతుండునునత్యంత కుశీలుండును బరావమానియు నలసుం
డును మదకర్ముండును దుఃఖశీలుండునునగు కర్తతామసుండనంబ
రగు॥ గీ॥ బుద్ధియును ధైర్యమును గుణంబులవలనను। మూడుతె
ఱఁగుల వర్తిల్లుమోహదూర। వేరువేర ప్రపంచించి వెలయనీకు।

జెప్పెదను వినుము చిత్తంబుఁ జెదరనీక ॥ వ ॥ ధర్మంబునందుఁ బ్రవృత్తి యు నధర్మంబునందు నివృత్తియు నిది సేయఁదగదనియు నిది చే యఁదగుననియు నిది భయం బభయంబిది బంధంబిది మోక్షంబిది యని యెఱుంగుబుద్ధి సాత్త్వికంబనంబరగు ॥ క ॥ ధర్మాధర్మవిచార ము । నిర్మలకార్యంబుఁ గార్యేతరము నెఱుంగఁ । జేర్చి వహించి నబుద్ధిని । ధర్మసుతానుజ తలంచు ధర రాజసిగాఁ ॥ గీ ॥ దుష్టధ ర్మంబు కేవల శిష్టమనుచు । సర్వకర్మంబు విపరీతసరణిఁ జేయు । నట్టిదుష్టాత్మకుని బుద్ధి యహరహంబు । తామసియనఁగ భువిలో నఁదనరుచుండు ॥ గీ ॥ ఎవ్వఁ డేనియు ధృతిచేత నింద్రియముల । మానసప్రాణములఁ జాల మట్టుపఱచి । యోగమవ్యభిచారతనొ ప్పనెవ్వఁ । డతనిధైర్యంబు సాత్త్వికంబనఁగఁబరగు ॥ గీ ॥ ధర్మ కామార్థములు ఫలతత్పరతను । ధరణిఁ గాంచు నాతనిధైర్యము నఘ । రాజసంబను పేరిటఁ దేజరిల్లు । జగతిలోపలనిది మెట్టిస మ్మతులకు ॥ గీ ॥ ధర్మకామచయంబులు ధన్యవృత్తిఁ । జేయు కాలస్వనిద్రాది చింతఁబాదలు । నట్టిపురుషుని ధైర్యమోయన ఘచరిత । తామసంబను పేరిటఁ దనరుచుండు ॥ వ ॥ మఱియును సుఖంబు త్రివిధంబై ప్రవర్తిల్లునందు సాత్త్వికసుఖంబభ్యాస వశంబున సంతోషకరంబై దుఃఖాపహంబై నెలయు వెండియు ॥ గీ ॥ విష మువలెనుండు నభ్యాసవేళయందు । నభ్యసించిన నమృతసామ్యం బునొందు । నాత్మబుద్ధి ప్రసాదజన్యంబు వినుము । సాత్త్వికాహ్వ యసౌఖ్యంబు సాధువర్య ॥ గీ ॥ మహిత విషయేంద్రియాది సమా గమంబు । నమృత సదృశమై వర్తిల్లు నాదియందు । విషమువలె నుం డుంబరిణామ వేళయందు । నట్టి సౌఖ్యంబు రాజసంబనఁగఁబరగు ॥ వ ॥ మఱియు మొదలబంధకంబయ్యును నాత్మకు మోహకరంబ

య్యును నిద్రాలస్య ప్రమాదజన్యంబయ్యును బరగుసుఖంబు తా
మసంబనఁనొప్పుచుండు॥ గీ॥ ప్రకృతిజములైనగుణములు పార్థవిడువ।
నమరులకు మానవాళికినలవిగాదు। త్రిగుణములఁబాసినట్టి యుద్ధి
ప్తసత్వ। మనఘ మఱిలేదుదివియందునవనియందు॥ గీ॥ విప్రులకు
క్షత్రియులకును విడ్జనులకు । శూద్రులకుఁ గర్మములు వేఱచూ
పఁబడియె। ననఘసద్భావజన్మంబులైనయట్టి। విప్రగణముల చేత
నివిశ్వమునను॥ వ॥ శమంబును బాహ్యేంద్రియ నిగ్రహంబును వై
ష్ణవ వ్రతంబులచేత శరీరంబులఁ గృశింపఁజేయుటయు బాహ్యా
భ్యంతర శౌచంబును క్షమమును నవక్రత్వంబును శాస్త్రజ్ఞానం
బును నారాయణావలోకంబును విష్ణువు లోకనంబునం గలఁడ
ను బుద్ధియు నివి బ్రాహ్మణులకు స్వభావకర్మంబులు॥ గీ॥ శౌర్యతే
జఃకుశలతలు ధైర్యగుణము। యుద్ధమందును నోడకయుండుటయు
ను। దానమిచ్చుట నియమిత ధర్మపరత। క్షత్రియునకు స్వభావ
సత్కర్మచయము॥ గీ॥ కృషియు గోరక్ష సద్ధర్మవిషయమైన। క్ర
యము విక్రయమునునను కర్మవితతి। వైశ్యునకు సహజంబులై
వసుధఁదనరు। శూద్రకర్మంబు త్రైవర్ణ్య శుద్ధసేవ॥ క॥ తమత
మకర్మంబులయెడ। భ్రమయకవర్తించి సిద్ధిఁబడయుదురునరుల్।
విమలతరసిద్ధిఁబొందెడు। క్రమముఁ దెలిపెదనునీకుఁ గౌరవము
ఖ్యా॥ గీ॥ ఏపురుషువల్ల భూతప్రవృత్తిదనరు। నెవ్వఁడంతట
వ్యాపించియెసఁగుచుండు। నతనిఁదమతమ సత్కర్మవితతిచేతఁ।
బూజచేసినరుల్సిద్ధిఁబొందుచుండ్రు॥ వ॥ వినుమర్జునా! భిక్షాన్న
ప్రాశనంబును నహింసాపరంబునునై సుగుణంబగు బ్రాహ్మణ క
ర్మంబుకంటె బంధువధాదికంబగు క్షత్రియకర్మంబు శ్రేయస్క
రంబది యెట్లన్నను వర్ణాశ్రమపరులు వేదోక్తకర్మంబులుచేసి కిల్బి

షంబుల నొందరుగావున ॥ గీ ॥ సహజకర్మంబులనఘాత్మ సజ్జను
లకు। విడువఁగా రాదు దోషంబుతోడఁ దరియున్న। కర్మమెల్లను దో
షసంకలితమెపుడు। నగ్నిధూమావృత స్థితినలరినట్లు॥ గీ ॥ సకల క
ర్మంబులందు నాసక్తిలేక । నిస్పృహుండునహంకారనిర్గతుండు।
నైనపురుషుండు కర్మసన్న్యాసపరత । విష్ణుఁడై కార్యసిద్ధిచే వి
మలుఁడగును ॥ గీ ॥ అనఘసన్న్యాససిద్ధిచే నలరుచుండి । బ్రహ్మ
మొందెడు మార్గంబుఁబరగనీకు। నెఱుఁగఁజెప్పెద సంక్షేపమెసఁ
గఁబార్థ। జ్ఞాననిష్ఠాపరత్వంబు మానుగాను॥ గీ॥ శుద్ధబుద్ధివియోగ
సంసిద్ధినొంది। ధైర్యమున దేహసంచార శౌర్యముడిపి । యింద్రి
యంబుల కాంక్షలనెడలఁద్రోచి । రాగవిద్వేషముల ననురాగిగా
క॥ గీ॥ విమలతరదేశములయందు వెలయనిలిచి। నియతవాక్కా-
య చిత్తతనిర్వహించి । ధ్యానయోగంబులఘ్వాశితయునుగలిగి।
యధికవైరాగ్యమహిమనుపాశ్రయించి ॥ వ ॥ మఱియుఁదావిర
క్తుండై యహంకారంబును దర్పంబును గామంబును గ్రోధంబును
గృహదారాది. పరిగ్రహంబును మమకారంబును దురాగ్రహంబు
ను విసర్జించి బ్రహ్మంబునొందును॥ గీ॥ బ్రహ్మభావంబునొందు ప్ర
సన్నచిత్తుఁ। డనఘశోకంబుఁగాంక్షయునందకుండు। సకలభూతం
బులందును సమతఁదాల్చు। నాదుమహనీయభక్తియు నాటియుం
డు॥ వ ॥ సర్వవ్యాపియు సచ్చిదానంద విగ్రహుండునుగానన్నుఁ
బరమభక్తిచే నెఱింగి తదజ్ఞాన పరిసమాప్తికాలంబున నతండు
నన్నుంబొందు॥ గీ॥ నన్నెయాశ్రయణీయుఁగానమ్మిమదిని। నిత్యనై
మిత్తికంబులు నిర్వహించి। తనరునాతఁడు మత్ప్రసాదంబువలన।
శాశ్వతంబగు పదమును సంగ్రహించు॥ గీ॥ పార్థ కర్మఫలంబులు
పరఁగమదిని। నాకునర్పణఁగావించి యేకనిష్ఠఁ। బరగుతత్పరచిత్త

తద్భావములకు। బుద్ధియోగంబు సతతంబుఁబొందుచుండుచు ॥ గీ ॥ నీదుచిత్తంబునాయందుఁ బాదుకొనినఁ। బొసఁగమత్ప్రసాదసంస్మృతి పొలిసిపోవు। మదినహంకారమునఁజాలమాని కోర్కి। వినక యుండిన భ్రష్టత్వమనుగమించు॥ గీ ॥ మనమహంకారమునఁజాలమగ్నముగను। యుద్ధమొనరింపనను బుద్ధినుండితేని। యస్వతంత్రుఁడవగునిన్నునడరి ప్రకృతి। యుద్ధమొనరింపఁగాఁజేయకుండు టెట్లు॥ గీ॥ క్షత్రకర్మనిబద్ధతచాలఁగలిగి। యుద్ధమొనరించనను దుష్టబుద్ధినుండి। తేని నిజకర్మహతతంత్రుఁడైననిన్నుఁ। గర్మమే తోడుకొనివచ్చుఁ గయ్యమునకు॥ వ ॥ వినుమర్జునా! వాసుదేవ పరబ్రహ్మంబు సకలభూత హృదయస్థానంబుల నిలిచి తనమాయచే నాటకుండు బొమ్మలనాడించు చందంబున జగంబుల నటింపంజేయుచుండు॥ గీ॥ సత్వభావననతనిని శరణమొందుఁ। దత్ప్రసాదంబువలనను ధర్మచరిత। శాశ్వతంబయి పరమగు శాంతిగలుగు। వైష్ణవస్థానమొందు నిర్వక్రముగను॥వ॥ పార్థ! యశేషజ్ఞానసంపన్నంబయ్యును సకలశాస్త్రరాజజన్యంబును గోప్యంబునకు గోప్యంబునునై పరగు గీతాశాస్త్రంబు నేనీకుఁజెప్పితినింతయు విమర్శించియథోచితం బాచరింపుము॥ క॥ ఇదిగాక గోప్యమొకటి-టి। సదయాగ్రణివగుటనీకు సమ్మదమొదవన్। బదిలముగఁజెప్పెదనువినుః। సదమలమతినాకు నిష్టసఖుమణివగుటన్॥ గీ॥ మన్మనస్కుఁడగుము మద్భక్తుఁడవుగమ్ము। నన్నుఁబూజసేయు నాకుమ్రొక్కు। మస్మదీయపదమునందువర్తిల్లెదు। సఖుఁడవనుచుఁ బ్రీతిసలిపినాఁడ॥ వ॥ వినుమర్జునా! భవదీయకులోచిత ధర్మంబులాచరించి నిర్భయుండవై యన్యదేవతాభజనంబు మాని నన్నొకనిని శరణంబు హొంది తేని నిన్ను సర్వపాపంబులవలన ముక్తునింజేసెద నని పతి

యు శోకింపకు విష్ణుభక్తుండై హృదయంబునందునఖండదర్శనం
బున నారాయణావలోకనంబుంజేసిన యోగీశ్వరునకు జ్ఞానంబు
వలనఁ గర్మపరిత్యాగంబుచేసిన దోషంబులేదు॥ గీ ॥ ఇమ్మహాశా
స్త్రముపదేశమియ్యవలదు। భక్తిహీనునకును గర్మవిఘాలునకు
ను। నన్ను దూషించు వానికినాకుగర్వ। మునను శుశ్రూషచేయ
ని మూఢునకును॥ గీ॥ ఇమ్మహాశాస్త్రరాజంబునెవ్వఁడేని। తెలి
య భక్తులకును నుపదేశమిచ్చు। వానికంటెను బ్రియుఁడును వ
ర్తమాన। భావికాలంబులందలి వాఁడు లేఁడు॥ గీ ॥ మనల సంవా
దమైన యీ మహితశాస్త్ర। మనుదినంబును బఠియించు మహిత
యశుఁడు। జ్ఞానయజ్ఞంబునను నన్నుఁబూనికొల్చి। మత్ప్రసాదం
బుఁగాంచు సమ్మదముతోడ॥ గీ ॥ మఱియు శ్రద్ధానసూయల మ
హితుఁడగుచు। దీనివినియెడు సజ్జనమానితుండు। విష్ణుభక్తులు
చెందెడు విమలపదముఁ। బ్రకృతివలన విముక్తుఁడై పరగఁగాం
చు॥ గీ॥ ఈపరమగోప్యమగు శాస్త్రమింతవట్టు। ననఘుయేకాగ్ర
చిత్తుఁడవగుచువింటె। దీననజ్ఞానజన్యమై తేజరిల్లు। మోహమెడలె
నె చెప్పు సందేహపడక॥ వ॥ అనినవిని యర్జునుండిట్లనియె॥ గీ॥ నీ
ప్రసాదంబువలన నోనిర్మలాత్మ। మన్మనోవీధి సందేహమహిమ
తొలఁగె। మోహమెడలెను జ్ఞానసంప్రాప్తినొందె। శిరమునను
దాల్తుమీయాజ్ఞ సిద్ధముగను॥ వ ॥ అని పలికెనని శ్రీకృష్ణార్జునుల
సంవాదంబు సంజయుండు ధృతరాష్ట్రునకెఱింగించి మఱియుని
ట్లనియె॥ గీ॥ అఖిలలోకంబులందుఁ బూజార్హమైన। వాసుదేవా
ర్జునోక్తి సంవాదమేను। వినఁగఁగంటిని ధృతరాష్ట్రవిభువతంస।
యద్భుతమురోమహర్షంబు నావహిల్లె॥ వ ॥ యోగీశ్వరుండగు
శ్రీకృష్ణుండు సాక్షాత్కారంబునఁదాఁ జెప్పిన యిప్పరమయోగ

శాస్త్రంబు శ్రీ వేదవ్యాస వరప్రసాదంబువలనపెంటి॥ గీ॥ వెలయఁ
గృష్ణార్జునులచేత విదితమగుచుఁ। బుణ్యమును నద్భుతంబగు భూ
రిశాస్త్ర। మనసు తలపోసి తలపోసియాత్మలోన। సన్నుతామో
దభరమందుచున్నవాఁడ॥ గీ॥ అర్జునుఁడు చూచినట్టి యాయబ్జనా
భు। విశ్వరూపముఁదలపోసి విస్మయమున। రోమహర్షంబునొందు
దుఁబ్రేమతోడ। రాజితైశ్వర్య ధృతరాష్ట్రరాజవర్య॥ ఉ॥ ఎవ్వ
డుండు యోగివిభుఁడీశ్వరుఁడా కమలామనోహరుం । డెక్కడ
ధన్వియైచెలఁగు సిద్ధచరిత్రుఁడు పార్థుఁడెన్నఁగా । నక్కడ లక్ష్మి
యుంజయము నద్భుతసంపదనీతియుంగడున్ । వెక్కసమై వసిం
చుఁబృథివీవర నిశ్చయమెంతయున్ మహిన్॥

గద్య.

ఇది, శ్రీసకలసుకవిజన సేవాపరాయణ, శ్రీమద్వ్యాసదేవ
ద్వాదశాక్షరీ మంత్రరాజ సిద్ధయోగ విద్యావిశారద, శ్రీనార
దాదిగురుపరంపరావాప్త శ్రీ విష్ణుస్వామి సాంప్రదాయక ప్రతి
ష్ఠాపనాచార్యగురుకులతిలక యోగీంద్రచూడామణి శ్రీనృసింహ
దేవ గురువరేణ్య శ్రీపాదపద్మారాధక, వేముగంటి పురనివాస,
ఆపస్తంబసూత్ర, హరితసగోత్ర, గాయమాంబా గర్భసంజా
త, నాగోజీపండితపుత్ర, దత్తోజీపండిత ప్రణీతంబైన శ్రీ కృష్ణా
ర్జున సంవాదంబను భగవద్గీతా యోగశాస్త్రంబునందు సకలో
పనిషదర్థ ప్రతిపాదక సర్వశాస్త్ర తత్త్వనిరూపణ దర్శనయో
గంబనునది సర్వంబును నష్టాదశాధ్యాయము.

సంపూర్ణము.